అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగాధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్.
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి.
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటింక్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్.
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి.
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885



తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక



B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231



హైదరాబాద్ సంపుటి:05 సంచిక :109 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ బుధవారం- 10 - డిసెంబర్ - 2025


## టీటీడీ మాజీ ఉద్యోగి విదేశీ కరెన్సీ చోరీ చేసిన కేసు



రూ.14 కోట్ల ఆస్తుల విరాళంతో

కేసు రాజీపై ఆరోపణలు

ఫిర్యాదుదారు అనుమానాస్పద

మృతితో పెరిగిన కేసు తీవ్రత

తిరుపతి : తిరుమల శ్రీవారి పరకామణి చోరీ కేసులో లోక్ అదాలత్ ద్వారా కుదిరిన రాజీ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో విచారణ కొనసాగుతోంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న సీఐడీ ఈరోజు హైకోర్టుకు అదనపు నివేదికను సీల్డ్ కవర్‌లో సమర్పించింది. ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని మిగతా..2లో

## పాక్‌లో చెక్‌పోస్ట్‌పై ఉగ్రదాడి.. ఆరుగురు సైనికులు మృతి




పాక్-ఆఫ్ఘన్ సరిహద్దులో ఉద్రిక్తత

కాల్పుల్లో ఆరుగురు సైనికులు మృతి, నలుగురికి గాయాలు

ఇద్దరు ఉగ్రవాదులను హతమార్చిన భద్రతా దళాలు

పాకిస్థాన్‌లోని వాయవ్య ప్రాంతంలో ఉగ్రవాదులు మరోసారి పంజా విసిరారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని కుర్రం జిల్లాలో ఉన్న ఓ సెక్యూరిటీ చెక్‌పోస్ట్‌పై సాయుధుల బృందం దాడి చేసింది. నిన్న రాత్రి జరిగిన ఈ ఘటనలో ఆరుగురు సైనికులు ప్రాణాలు కోల్పోగా, మరో నలుగురు గాయపడ్డారు. భద్రతా దళాలు, ఉగ్రవాదుల మధ్య తీవ్రస్థాయిలో కాల్పులు జరిగాయని స్థానిక అధికారులు తెలిపారు. ఈ ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు కూడా హతమయ్యారని ఏఎఫ్‌పీ వార్తా సంస్థ తన కథనంలో పేర్కొంది. మిగతా..2లో

## భారీగా ఉద్యోగాలు వచ్చేలా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామన్న మంత్రి



2లో

- నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామని హామీ
- త్వరలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభిస్తామన్న మంత్రి
- భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని అన్నారు.

## ప్రభుత్వంతో కార్పొరేట్ సంస్థల భారీ ఒప్పందాలు

# రెండో రోజు రూ.2.96 లక్షల కోట్ల పెట్టుబడులు

- రెండోరోజు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2025
- బిజీబిజీగా గడుపుతున్న సీఎం రేవంత్‌రెడ్డి
- పలు కంపెనీలతో ఎంవోయూలు


వివరాలు 2లో..

హైదరాబాద్: : తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న రైజింగ్ గ్లోబల్ సమిట్ ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు దేశ, విదేశాలకు చెందిన వివిధ కంపెనీలు ఆసక్తి చూపిస్తున్నాయి. వివిధ కంపెనీల ప్రతినిధులతో సీఎం రేవంత్?రెడ్డి వరుస సమావేశాలు నిర్వహిస్తూ బిజీ బిజీగా గడుపుతున్నారు. ఆయన సమక్షంలో పలు కంపెనీలు ఎంవోయూలు కుదుర్చుకుంటున్నాయి. రెండోరోజు ఇప్పటివరకూ రూ. 2,96,495 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. తాజాగా సీఎం రేవంత్‌రెడ్డితో గోద్రెజ్ జెర్సీ సంస్థ ఎగ్జిక్యూటివ్? వైస్ ఛైర్మన్ ఫిరోజ్ షా గోద్రెజ్?, గ్రూప్? ప్రెసిడెంట్? రాకేశ్? స్వామి సమావేశం అయ్యారు. హైదరాబాద్?లో తమ సంస్థ విస్తరణపై ఫిరోజ్?షా గోద్రెజ్? సీఎంతో చర్చించారు. పాలు, ఎఫ్?ఎంసీజీ, రియల్?ఎస్టేట్?, ఆయిల్?పామ్? విభాగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆ సంస్థ ఆసక్తి చూపిస్తుంది. మరోవైపు సుమధుర గ్రూప్?, టీసీసీఐ తైవాన్? గ్రూప్? తెలంగాణ ప్రభుత్వంతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. భారత్ బయోటెక్ రూ. 1000 కోట్ల పెట్టుబడి : రాష్ట్రంలో రూ. 1000 కోట్లు పెట్టుబడి పెట్టేందుకు భారత్ బయోటెక్ ఇంటర్నేషనల్? సంస్థ ముందుకు వచ్చింది.

## ఇందిరమ్మ చీరలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు కొండా సురేఖ



2లో

- ★ ఇందిరమ్మ చీరలో వచ్చి ప్రత్యేక ఆకర్షణంగా నిలిచిన మంత్రి
- ★ మహిళా మంత్రులు ఇందిరమ్మ చీరలు కట్టుకోవాలని సీఎం చెప్పారన్న మంత్రి
- ★ గోబెల్ సమ్మిట్ అంటూ బీఆర్ఎస్ చేసిన విమర్శలపై ఆగ్రహం

## చైనాలో అవినీతికి ఉరి.. రూ.1,300 కోట్ల లంచం తీసుకున్న అధికారికి మరణశిక్ష


2లో

- భారీ అవినీతి కేసులో మాజీ అధికారికి చైనాలో మరణశిక్ష
- అధ్యక్షుడు జిన్‌పింగ్ అవినీతి వ్యతిరేక చర్యల్లో భాగంగా కఠిన శిక్ష
- సుప్రీంకోర్టు తీర్పు తర్వాత మంగళవారం శిక్ష అమలు

## ఈసీ'ని కేంద్రం కబ్జా చేసింది

# ఆధిపత్యం చెలాయిస్తోంది

- లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు
- దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు.



ఢిల్లీ: ఎన్నికల కమిషన్ (ఈసీ)ను కేంద్రం కబ్జా చేసిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని చెప్పారు. ఆరెస్సెస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదన్నారు. దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల సంస్కరణల అంశంపై లోక్‌సభలో ఆయన ప్రసంగిస్తూ పలు వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో వివరించారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రానికి మూడు ప్రశ్నలు వేశారు. ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా? సర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న సమయంలో.. ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? మిగతా..2లో

## అమిత్ షా వర్సెస్ ఖర్గే - వందేమాతరంపై

# రాజ్యసభలో మాటల యుద్ధం

- పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వందే మాతరంపై చర్చ
- రాజ్యసభలో అమిత్ షా, మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ : పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో భాగంగా రాజ్యసభలో జరిగిన ప్రత్యేక చర్చలో వందే మాతరం గీతం ప్రాముఖ్యాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రత్యేకంగా వివరిస్తూ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జాతీయ గీతం 150 ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని జరిగిన చర్చపై కొన్ని పార్టీలు వ్యక్తం చేసిన అనుమానాలకు సమాధానాలిచ్చారు. అప్పట్లో వందేమాతరం పాడిన వారిని ఇందిరా గాంధీ జైలులో పెట్టారని అమిత్ షా ఆరోపించారు.

### వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాదు!

వందే మాతరం భారతీయుల దేశభక్తి భావనకు ప్రతీక, మిగతా..2లో

## ప్రాజెక్టులకు అనుగుణంగా తదుపరి భూసేకరణ


2లో

- రాజధాని ప్రాంతంలో ఏడీసీ చైర్ పర్సన్ లక్ష్మీపార్థసారథి, ఇంజనీర్లతో కలిసి ఆయన పర్యటించారు.
- పనుల నాణ్యత విషయంలో రాజీపడొద్దని అధికారులకు సూచించారు.

# విద్యావిధానంలో సమూల మార్పులు

హైదరాబాద్: ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మిస్తున్నదని.. విద్యార్థుల ఇన్నోవేటివ్‌కి ప్రాధాన్యత కల్పిస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గ్లోబల్ సమ్మిట్‌లో తెలంగాణ రైజింగ్ విజన్-2047లో భాగంగా సంక్షేమ శాఖలపై జరిగిన చర్చలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, అజారుద్దీన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖపై పొన్నం మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ శాఖల విజన్ 2047లో మంచి విద్య, స్కిల్ డెవలప్మెంట్‌పై ప్రత్యేక ప్రణాళికల ద్వారా ముందుకుపోతున్నామని చెప్పారు. విజన్ 2047లో 80 శాతానికి పైగా ఉన్న జనాభా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ సంక్షేమం లేకుండా అభివృద్ధి అనేది అసాధ్యమని భావిస్తున్నదని తెలిపారు.

### స్థానిక పోరులో రియల్, ఇసుక వ్యాపారుల జోరు.. వలస ఓటర్లకు భలే గిరాకీ

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు మంచి విద్య,



నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం, రిజర్వేషన్స్ అమలు, ఉన్నత విద్య, విదేశీ విద్య లకు భవిష్యత్తులో అన్నిరకాల ప్రాధాన్యత ప్రభుత్వం కల్పిస్తున్నదని చెప్పారు. గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొన్న మేధావుల సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. తమ ప్రభుత్వం విద్యలో సమూల సంస్కరణలు చేస్తున్నదని.. డైట్ చార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నదని చెప్పారు. పేదలకు ప్రభుత్వం ఇవ్వగలిగేది నాణ్యమైన విద్య మాత్రమే అని.. అది అందించినప్పుడే ఆ సమాజం మరింత ఉన్నత శిఖరాలకు చేరుతుందని తెలిపారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన కుల సర్వేలో కేవలం ఉన్నత చదువులు చదివిన కుటుంబం మాత్రమే ఉన్నత స్థాయిలో ఉన్నదన్నారు. అందుకే ప్రజాపాలన ప్రభుత్వంలో విద్యకు ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తున్నదని.. భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దాలంటే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే తమ కర్తవ్యమని వెల్లడించారు.

## అమెరికాలో మంత్రి లోకేశ్ పర్యటన

## ప్రముఖ కంపెనీల సీఈవోలతో భేటీ

### ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో భేటీ అయిన మంత్రి

- అమెరికాలో మంత్రి లోకేశ్ పర్యటన
- రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించటమే లక్ష్యంగా వరుస భేటీలు



మిగతాది 2లో

అమరావతి : అమెరికాలో మంత్రి నారా లోకేశ్? పర్యటిస్తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించటమే లక్ష్యంగా వివిధ సంస్థలతో లోకేశ్ వరుస భేటీలు నిర్వహించారు. ఐటీ మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మతో మంత్రి లోకేశ్? భేటీ అయ్యారు. అమరావతిలో డిజైన్, ఇన్నోవేషన్ అకాడమీ ఏర్పాటు చేయాలని ఈ

అక్షర విజేత



మొదటి పేజి తరువాయి

## చైనాలో అవినీతికి ఉరి.. రూ.1,300 కోట్ల

# లంచం తీసుకున్న అధికారికి మరణశిక్ష

ఢిల్లి : అవినీతిపై ఉక్కుపాదం మోపుతున్న చైనా ప్రభుత్వం, మరో ఉన్నతాధికారికి మరణశిక్ష అమలు చేసింది. ప్రభుత్వ ఆధీనంలోని అతిపెద్ద అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థకు చెందిన మాజీ ఎగ్జిక్యూటివ్‌ను ఈరోజు ఉరితీసినట్లు ఆ దేశ అధికారిక మీడియా వెల్లడించింది. సుమారు 156 మిలియన్ డాలర్లకు పైగా (భారత కరెన్సీలో దాదాపు రూ.1,300 కోట్లు) లంచం తీసుకున్నట్లు ఆయనపై ఆరోపణలు రుజువయ్యాయి. వివరాల్లోకి వెళితే, చైనా హువారోంగ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ మాజీ జనరల్ మేనేజర్ బాయ్ తియాన్‌హుయ్‌పై భారీ అవినీతి ఆరోపణలు వచ్చాయి. 2014 నుంచి 2018 మధ్య కాలంలో పలు ప్రాజెక్టుల కొనుగోలు, ఫైనాన్సింగ్ విషయాల్లో అనుకూలంగా వ్యవహరించినందుకు ఆయన భారీ మొత్తంలో లంచాలు స్వీకరించినట్లు తేలింది. ఈ కేసులో తియాన్జిన్‌లోని ఓ కోర్టు ఈ ఏడాది మే నెలలో అతనికి మరణశిక్ష విధించింది. సాధారణంగా చైనాలో అవినీతి కేసుల్లో మరణశిక్ష విధించినా, రెండేళ్ల తర్వాత దానిని యావజ్జీవ కారాగార శిక్షగా మారుస్తుంటారు. కానీ, బాయ్ తియాన్‌హుయ్ విషయంలో శిక్షను నేరుగా అమలు చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును ఆయన పైకోర్టులో అప్పీల్ చేసినప్పటికీ, అక్కడా వ్యతిరేకంగానే తీర్పు వచ్చింది. చివరికి దేశ అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీం పీపుల్స్ కోర్టు కూడా ఈ తీర్పును సమీక్షించి, శిక్షను ఖరారు చేసింది. "బాయ్ చేసిన నేరాలు అత్యంత తీవ్రమైనవి. ఆయన తీసుకున్న లంచం చాలా పెద్ద మొత్తం. దీనివల్ల దేశానికి, ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లింది" అని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించినట్లు ప్రభుత్వ బ్రాడ్‌కాస్టర్ సీసీటీవీ పేర్కొంది. మంగళవారం ఉదయం తియాన్జిన్‌లో కుటుంబ సభ్యులతో చివరిసారిగా భేటీ అయిన అనంతరం బాయ్ కి మరణశిక్షను అమలు చేశారు.

## ప్రాజెక్టులకు అనుగుణంగా తదుపరి భూసేకరణ

అమరావతి : రాజధాని అమరావతిలో చేపట్టబోయే అభివృద్ధి ప్రాజెక్టులకు అనుగుణంగా తదుపరి భూసేకరణ ఉంటుందని రాష్ట్ర పురపాలక పట్టాణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. రాజధాని ప్రాంతంలో ఏడీసీ చైర్ పర్సన్ లక్ష్మీపార్థసారథి, ఇంజనీర్లతో కలిసి ఆయన పర్యటించారు. పర్యటనలో భాగంగా అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన నంతరం గుంటూరు చానల్ పై నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి వద్దకు వెళ్లారు. అక్కడ బ్రిడ్జి నిర్మాణ పనులను చూశారు. అదే విధంగా అమరావతి రాజధాని రైతుల ప్లాట్లలో జరుగుతున్న మౌలిక వసతులపై కల్పన పనులను పరిశీలించి.. పనుల స్థితిగతులను గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల నాణ్యత విషయంలో రాజీపడొద్దని అధికారులకు సూచించారు.

ప్రపంచ స్థాయి రాజధానిగా అమరావతి..! సంస్థతో మంత్రి లోకేశ్ భేటీ

అనంతరం మంత్రి నారాయణ మాట్లాడుతూ త్వరలోనే మంగళగిరి రహదారికి సీడ్ యాక్సెస్ రహదారిని అనుసంధానం చేయనున్నామని తెలిపారు. రాజధాని పరిధిలో పార్కులు, నీటి రిజర్వాయర్లు, రహదారులు వంటి ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టబోతున్నామని వివరించారు. వాటన్నింటికీ భూములు అవసరం పడతాయన్నారు. ఆ అవసరాలకు అనుగుణంగా తదుపరి దశలో రైతుల నుంచి భూములను సేకరిస్తామన్నారు. అందుకు ప్రతి రైతు స్వచ్ఛందంగా సహకరించాలని మంత్రి కోరారు. ఇప్పటికే కొంత మేర లంక, అసైన్డ్ భూముల సమస్యలను పరిష్కరించామన్నారు. వచ్చే మంత్రి వర్గ సమావేశంలో పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని చెప్పారు. అనంతరం ఆ భూములను కూడా సేకరిస్తామన్నారు. 11, 8 జోన్లలో మినహా అమరావతి పరిధిలోని 29 గ్రామాల పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని మంత్రి వివరించారు. 66 వేల ప్లాట్లలో కేవలం 7 వేల ప్లాట్లకు మాత్రమే ఇంకా రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

## నెహ్రూపై మోదీ వ్యాఖ్యలను ఖండించిన షర్మిల

ఢిల్లి: ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూపై మోదీ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమని, ఇది స్వాతంత్ర్య ఉద్యమాన్ని, సమరయోధులను అవమానించడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెహ్రూ ఈ దేశానికి అసలైన విశ్వాసపాత్రుడైతే, మోదీ సిసలైన విశ్వాస ఘాతకుడని ఘాటుగా విమర్శించారు. స్వాతంత్ర్యం కోసం 12 ఏళ్లు జైలు జీవితం గడిపిన నెహ్రూను, అదే స్వాతంత్ర్య ఫలాలతో 12 ఏళ్లుగా అధికారంలో ఉంటూ రాజభోగాలు అనుభవిస్తున్న మోదీ విమర్శించడం సిగ్గుచేటని షర్మిల అన్నారు. ప్రధాని హోదాలో పార్లమెంట్ సాక్షిగా మోదీ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నేతల పాత్రను ఆమె ప్రశ్నించారు. "స్వాతంత్ర్య ఉద్యమంలో బీజేపీ పాత తరం నేతలు ఎక్కడున్నారు? మత ఛాందసవాదులు ఎప్పుడైనా 'వందేమాతరం' అన్నారా? ఆర్ఎస్ఎస్ జాతీయ పతాకానికి సెల్యూట్ చేసిందా? 2002 వరకు ఆర్ఎస్ఎస్ కేంద్ర కార్యాలయంపై జాతీయ జెండా ఎందుకు ఎగరలేదు?" అని షర్మిల నిలదీశారు. వివిధ వ్యవస్థలపై బీజేపీ అజమాయిషీ నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే నెహ్రూను దోషిగా చిత్రీకరించే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. 'విభజించు - పాలించు' సిద్ధాంతంతో మోదీ ఓ అభినవ బ్రిటీషర్‌లా వ్యవహరిస్తున్నారని దుయ్యబట్టారు. జాతీయ గీతాన్ని, వందేమాతరం స్ఫూర్తిని ఈ దేశంలో నిలబెట్టింది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని షర్మిల స్పష్టం చేశారు.

## భారీగా ఉద్యోగాలు వచ్చేలా

# ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామన్న మంత్రి

హైదరాబాద్ : హైదరాబాద్ నగరానికి నాల్గవ న్యూక్లియస్ (కేంద్రకం)గా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తామని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో ఆయన మాట్లాడుతూ, భారీగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దుతామని అన్నారు. దీనిని నెట్ జీరో కార్బన్ సిటీగా అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. సుమారు 13,500 ఎకరాల్లో గ్రీన్ సిటీగా దీనిని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఫ్యూచర్ సిటీకి మెట్రో రైలు అనుసంధానిస్తామని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ పెట్టుబడులకు అనుగుణంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. జోన్ల వారీగా విభజించి, ప్రతి జోన్‌ను ప్రత్యేకంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. ఫ్యూచర్ సిటీలో ఏఐ సిటీ, హెల్త్ సిటీ, ఎంటర్‌టైన్‌మెంట్ డిస్ట్రిక్, స్పోర్ట్స్ హబ్, ఎడ్యుకేషన్ జోన్, ఎకో టూరిజం హబ్ ఉంటాయని మంత్రి వెల్లడించారు. ఫ్యూచర్ సిటీలో విశ్వవిద్యాలయాల ఏర్పాటుకు పలు సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని ఆయన అన్నారు. త్వరలో యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభిస్తామని తెలిపారు. దాదాపు 400 ఎకరాల్లో డేటా సెంటర్ సిటీ నిర్మాణం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## ఇందిరమ్మ చీరలో తెలంగాణ

# రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు కొండా సురేఖ

హైదరాబాద్: 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025'కు తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఇందిరమ్మ చీరలో విచ్చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందించిన ఇందిరమ్మ చీరను ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత ప్రభుత్వం బతుకమ్మ చీరల పేరుతో నాణ్యత లేని చీరలను పంపిణీ చేసిందని ఆరోపించారు. వాటిని మహిళలు ధరించడానికి వీలులేని విధంగా ఉన్నాయని అన్నారు. తమ ప్రభుత్వం నాణ్యతతో కూడిన చీరలను అందించిందని, అందుకే మంత్రులు, మంత్రుల భార్యలు ఇందిరమ్మ చీరలు ధరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారని తెలిపారు. సోనియా గాంధీ పుట్టినరోజును పురస్కరించుకుని తాను గ్లోబల్ సమ్మిట్‌కు ఈ చీరను ధరించి వచ్చానని అన్నారు. తమది ఇందిరమ్మ పాలన అని కొండా సురేఖ స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌ను గోబెల్ సమ్మిట్ అంటూ విమర్శలు చేస్తున్న బీఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేయలేని అభివృద్ధిని తమ ప్రభుత్వం చేస్తుంటే జీర్ణించుకోలేక బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సదస్సు ద్వారా లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయని, ఈ పెట్టుబడులను రేవంత్ రెడ్డి ఇంట్లోనే, మంత్రుల ఇళ్లలోనో దాచుకోబోమని అన్నారు. పరిశ్రమలు వస్తే యువతకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు.

## టీటీడీ మాజీ ఉద్యోగి విదేశీ కరెన్సీ చోరీ చేసిన కేసు

ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. సీఐడీ సమర్పించిన నివేదికకు చెందిన మరో రెండు సెట్లను రిజిస్ట్రార్ (జ్యుడీషియల్) కు సీల్డ్ కవర్‌లో ఇవ్వాలని ఆదేశించింది. ఈ నివేదికలను పరిశీలన నిమిత్తం తమ ముందు ఉంచాలని రిజిస్ట్రీకి సూచించింది. లోక్ అదాలత్ అవార్డు చట్టబద్ధతపైనే ప్రధానంగా దృష్టి సారించిన న్యాయస్థానం, నివేదికను పరిశీలించాక తగిన ఉత్తర్వులు జారీ చేస్తామని స్పష్టం చేసింది. తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. గత ఏడాది ఏప్రిల్‌లో టీటీడీ మాజీ ఉద్యోగి రవికుమార్ సుమారు 900 అమెరికన్ డాలర్ల విదేశీ కరెన్సీని చోరీ చేస్తూ పట్టుబడ్డారు. అయితే, 2023 సెప్టెంబర్‌లో ఈ కేసు అనూహ్యంగా లోక్ అదాలత్‌లో రాజీకి వచ్చింది. ఈ రాజీలో భాగంగా నిందితుడు రవికుమార్ రూ.14 కోట్ల విలువైన ఏడు ఆస్తులను టీటీడీకి విరాళంగా ఇచ్చారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ రాజీని సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలు కావడంతో న్యాయస్థానం సీఐడీ, ఏసీబీ దర్యాప్తునకు ఆదేశించింది. మరోవైపు, ఈ కేసులో తొలుత ఫిర్యాదు చేసిన అప్పటి ఏవీఎస్ఓ సతీశ్ కుమార్ అనుమానాస్పద స్థితిలో మరణించడం కేసు తీవ్రతను మరింత పెంచింది.

## పాక్‌లో చెక్‌పోస్ట్‌పై ఉగ్రదాడి.. ఆరుగురు సైనికులు మృతి

ఈ దాడికి తామే బాధ్యత వహిస్తున్నట్లు పాకిస్థాన్ తాలిబన్ (టీటీపీ) ప్రకటించింది. గత కొన్నేళ్లుగా పాకిస్థాన్ సరిహద్దు ప్రాంతాల్లో టీటీపీ దాడులు పెరిగాయి. వీరికి ఆఫ్ఘనిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం ఆశ్రయం కల్పిస్తోందని పాకిస్థాన్ ఆరోపిస్తోంది. అయితే, ఈ ఆరోపణలను కాబూల్ ఖండిస్తోంది. ఇది పాకిస్థాన్ అంతర్గత భద్రతా సమస్య అని స్పష్టం చేస్తోంది. ఇటీవలే ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలను తగ్గించేందుకు ఖతార్, టర్కీ, సౌదీ అరేబియా మధ్యవర్తిత్వంతో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. అయినప్పటికీ, సరిహద్దుల్లో ఉద్రిక్తతలు చల్లారడం లేదు. తరచూ కాల్పుల ఘటనలు చోటుచేసుకుంటున్నాయి.

# ఫ్రీ హోల్డ్‌లోని అసైన్డ్ భూముల వివరాలు పునఃపరిశీలన



అమరావతి : ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) సహా 22ఏ, ఫ్రీ హోల్డ్‌లో ఉంచిన అసైన్డ్ భూములు, రీ సర్వే, ఆదాయ, కుల ధృవీకరణ పత్రాలు తదితర అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సమీక్షకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ అధికారులు హాజరయ్యారు. వేగవంతమైన ఆటోమ్యూటేషన్ ప్రక్రియ: గత ఏడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీ వరకు వచ్చిన గ్రీవెన్సులు 5,28,217 వచ్చాయని, వీటిలో 4,55,189 గ్రీవెన్సులు పరిష్కరించగా, పరిశీలనలో మరో 73,000 వేల వరకూ ఉన్నాయని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. పాలనా సంస్కరణలతో వేగవంతమైన ఆటోమ్యూటేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు. జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 22ఏ జాబితా నుంచి తప్పించాలని కోరుతూ 6,846 దరఖాస్తులు దాఖలయ్యాయని చంద్రబాబు తెలిపారు. అసైన్డ్ భూముల పున:పరిశీలనకు ఆదేశాలు: ఎక్స్ సర్వీస్‌మెన్, రాజకీయ బాధితులు, స్వాతంత్ర్య సమరయోధులు, 1954 కంటే ముందు అసైన్డ్ భూములు కలిగిన వాళ్ల భూములు 22ఏ నుంచి తొలిగించారని సీఎం తెలిపారు. 6,693 గ్రామాల్లో పూర్తయిన రీసర్వే, వెబ్ ల్యాండ్ 2.0లో వివరాల నమోదు చేశారు. రీసర్వేలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు జరగకుండా భూమి రికార్డుల అప్‌గ్రెడేషన్ చేస్తున్నామని వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ఫ్రీ హోల్డ్‌లో ఉంచిన 5,74,908 ఎకరాల అసైన్డ్ భూముల వివరాల పునః పరిశీలించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా మొత్తం 2.77 కోట్ల కుల ధృవీకరణ పత్రాలు ఆధార్‌తో అనుసంధానం చేస్తున్నామని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం స్టాంప్, రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా 10,169 కోట్ల ఆదాయం ఆర్జించడమే లక్ష్యమని అధికారులకు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 430 రియల్ ఎస్టేట్ వెంచర్లను గుర్తించి, ఆయా ప్లాట్లకు సంబంధించి యూజర్ ఫ్రెండ్లీ రిజిస్ట్రేషన్‌కు కార్యాచరణ చేపట్టాలని పేర్కొన్నారు. దీంతో 15,570 రిజిస్ట్రేషన్లతో రూ.250 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేస్తున్నామని అధికారులకు సీఎం చంద్రబాబు వివరించారు. గతంలో: రెవెన్యూ శాఖలో ఎన్ని సార్లు చెబుతున్నా రెవెన్యూ శాఖ ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించటం లేదని సీఎం చంద్రబాబు ఆక్షేపించారు. కలెక్టర్లు చూసేటటువంటి దస్త్రాల క్వాలిటీ ఎంత ఉందో కూడా తనిఖీ చేస్తానని స్పష్టం చేశారు. అంతేకాకుండా 100 శాతం అన్ని ఫైళ్లు ఆన్?లైన్?లో ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు. మానుప్యులేషన్ లేకుండా ఫోరెన్సిక్ ఆడిటింగ్ లాంటివి సైతం తీసుకువస్తామని చెప్పారు. నెక్స్ట్ జెన్ టెక్నాలజీ వైపు సైతం ముందడుగు వేయాల్సిందిగా పిలుపునిచ్చారు. అవేర్ ద్వారా దాదాపు 42 రకాల సమాచారం కలెక్టర్లకు అందుతోందని గుర్తు చేశారు.

# అమెరికాలో మంత్రి లోకేశ్ పర్యటన - ప్రముఖ కంపెనీల సీఈవోలతో భేటీ

మొదటి పేజి తరువాయి

ఏపీలో యూఎస్ పెట్టుబడులకు సహకారం అందించాలని లోకేశ్ కోరారు. ప్రతినిధులతో వరుసగా 12 భేటీలు: అమెరికా పర్యటన రెండో రోజులో భాగంగా మంత్రి నారా లోకేశ్ వివిధ సంస్థల ప్రతినిధులతో వరుసగా 12 భేటీలు నిర్వహించారు. అంతర్జాతీయస్థాయి వెంచర్ క్యాపిటల్ సంస్థ సెలెస్టా వీసీ మేనేజింగ్ పార్ట్?నర్ అరుణ్ కుమార్?తో శాన్ ఫ్రాన్సిస్కోలో జరిగిన భేటీలో డీప్ టెక్ ఇన్నోవేషన్ హబ్?ను ఏపీలో ఏర్పాటు చేయాలని కోరారు. సెమీ కండక్టర్, ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాల్లో పెట్టుబడులు పెట్టాలని సూచించారు. తాము ప్రధానంగా యూఎస్, ఇండియా, ఇజ్రాయెల్, ఆగ్నేయాసియా దేశాలపై దృష్టి సారిస్తున్నట్లు అరుణ్ కుమార్ తెలిపారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలను పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. క్రియేటివ్ ల్యాండ్ ఆసియా ఫౌండర్ సజన్ రాజ్ కురుప్, సీనియర్ పార్టనర్ ఇయాంగ్ కాపింగ్, ప్రముఖ అమెరికన్ ఫిల్మ్ డైరెక్టర్, స్క్రీన్ రైటర్ చిక్ రసెల్ తోనూ లోకేశ్ భేటీలు కొనసాగాయి. భారతదేశంలో తొలి ట్రాన్స్ మీడియా ఎంటర్ టైన్ మెంట్ సిటీ క్రియేటర్ ల్యాండ్ ను అమరావతిలో ఏర్పాటు చేయడానికి గత ఏడాది మే 4న క్రియేటివ్ ల్యాండ్ ఆసియా సంస్థ ఎంవోయూ కుదుర్చుకుంది. ఆంధ్రప్రదేశ్‌ను క్రియేటివ్ ఎకానమీ, టూరిజం, డిజిటల్ ఇన్నోవేషన్స్ లో గ్లోబల్ హబ్ గా తీర్చిదిద్దాలన్నది తమ లక్ష్యమని మంత్రి వారికి వివరించారు. ఇందులో భాగంగా అమరావతిలో ఏఐ-ఆధారిత వర్చువల్ స్టూడియోలు, లీనమయ్యే ఏఆర్?వీఆర్ థీమ్ పార్కులు, ప్రపంచ సహ ఉత్పత్తి సౌకర్యాలను ఏర్పాటు చేసి అత్యాధునిక ట్రాన్స్‌మీడియా నగరంగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. 1.5 లక్షల ఉద్యోగాలకు అవకాశం: గతంలో చేసుకున్న ఒప్పందం మేరకు క్రియేటర్ ల్యాండ్ ప్రాజెక్ట్ %-%అమరావతిని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించి, లక్ష్యసాధనకు సహకారం అందించాలని కోరారు. ఆ ఎంవోయూ మేరకు 24 నెలల్లో ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని సంస్థ వ్యవస్థాపకుడు సజన్ రాజ్ కురుప్ తెలిపారు. అది పూర్తయితే రూ.10,000 కోట్ల వరకు పెట్టుబడులను ఆకర్షించడమేగాక, యువతకు 1.5 లక్షల ఉద్యోగాలు కల్పించే అవకాశం లభిస్తుందని తెలిపారు. ప్రతిపాదనలను పరిశీలిస్తామన్న వర్మ: ఏపీలో స్మార్ట్ సిటీలు, డిజిటల్ గవర్నెన్స్, ఎలక్ట్రానిక్స్ తయారీ క్లస్టర్ల కోసం ఐటీ మౌలిక సదుపాయాల ఆధునీకరణకు మద్దతు ఇవ్వాలని ఓప్స్ ర్యాంప్ సీఈవో వర్మ కూనపునేనిని లోకేశ్? విజ్ఞప్తి చేశారు. ఏఐ ఓప్స్ శిక్షణ, ఇంటర్న్ షిప్?లు, ఆర్ అండ్ డీ సహకారం కోసం ఏపీ టెక్ అకడమియాతో భాగస్వామ్యం వహించాలని సూచించారు. స్కేలబుల్ సాస్? మోడల్స్ ద్వారా ఐటీ కార్యకలాపాల నిర్వహణతోపాటు ఏపీలో ఎస్?ఎంఈలు, స్టార్టప్‌లను ప్రారంభించాల్సిందిగా కోరారు. దానికి బదులిస్తూ ఏపీ ప్రతిపాదనలను పరిశీలిస్తామని వర్మ తెలిపారు. ఎంటర్ టైన్ మెంట్ సాఫ్ట్ వేర్, 3డి డిజైన్, ఇంజనీరింగ్ రంగాల్లో పేరెన్నికగన్న ఆటో డెస్క్ సంస్థ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్, సీనియర్ డైరెక్టర్ అల్లిసన్ రోస్?తో లోకేశ్? భేటీ అయి అమరావతిలో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ) ఏర్పాటు చేయాలని కోరారు. ప్రపంచంలోనే మొట్టమొదటగా బీఐఎం సాంకేతికతతో రూపుదిద్దుకుంటున్న రాజధాని నగరం అమరావతి అని లోకేశ్ ప్రతినిధులకు వివరించారు. సాంకేతిక సహకారమివ్వాలన్న లోకేశ్: ఆటోడెస్క్ ఇన్‌ఫ్రావర్క్స్, బీఐఎం 360ని ఉపయోగించి అమరావతిలో డిజిటల్ ట్విన్ ఏర్పాటుకు సహకరించాలని, డిజైన్?, ఇన్నోవేషన్ అకాడమీని ఏర్పాటు చేయాలని సూచించారు. తద్వారా డిజిటల్ ఫ్యాబ్రికేషన్, సస్టయినబుల్ డిజైన్?లో సర్టిఫైడ్ శిక్షణ, ఫ్యాకల్టీ అభివృద్ధి, పరిశోధనలకు అవకాశం ఏర్పడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్?లోని తీర ప్రాంతంలో తుపానులను తట్టుకుని నిలబడేలా భవనాల నిర్మాణానికి అవసరమైన మాస్టర్ ప్లాన్ల రూపకల్పన కోసం ఆటోడెస్క్ సీఎఫ్?డీ (కంప్యూటేషనల్ ఫ్లూయిడ్ డైనమిక్స్) సాంకేతిక సహకారాన్ని అందించాల్సిందిగా లోకేశ్ కోరారు. ప్రతిపాదనలపై సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ఆటో డెస్క్ చీఫ్ టెక్నాలజిస్ట్ దేవ్ పటేల్ హామీ ఇచ్చారు. క్లౌడ్ సెక్యూరిటీ సేవల్లో పేరెన్నికగన్న జడ్ స్కాలర్ సీఈవో జే చౌదరితోనూ లోకేశ్ భేటీ కొనసాగింది. డేటా సిటీగా అవతరిస్తున్న విశాఖలో ఏఐ క్లౌడ్ డేటా సెంటర్ మౌలిక సదుపాయాలకు ఉపయోగపడేలా సైబర్ సెక్యూరిటీ కోసం ఆర్ అండ్ డీ సెంటర్, డెవలప్?మెంట్ సెంటర్?ను ఏర్పాటు చేయాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సంస్థ సహచర బృందంతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని జడ్ స్కాలర్ సీఈవో జే చౌదరి తెలిపారు.

# అమిత్ షా వర్సెస్ ఖర్గే - వందేమాతరంపై రాజ్యసభలో మాటల యుద్ధం

మొదటి పేజి తరువాయి

జాతీయ సంస్కృతి, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించే అమర సృజన అని అమిత్ షా తెలిపారు. ప్రత్యేక చర్చను బంగాల్ అసెంబ్లీ ఎన్నికలతో అనుసంధానం చేయడం తప్పని స్పష్టం చేశారు. బంకిం చంద్ర చట్టోపాధ్యాయ బంగాల్‌కు చెందినవారు అయినా, వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాలేదని చెప్పారు. మొత్తం దేశాన్ని, విదేశాల్లోని స్వాతంత్ర్య సమరయోధులను కూడా ప్రేరేపించిందని పేర్కొన్నారు. "ఈ రోజు కూడా సరిహద్దుల్లో దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసే సైనికుల చివరి మాట వందే మాతరమే" అని అమిత్ షా అన్నారు. జాతీయ గీతం పట్ల గౌరవం పెంపొందేలా యువతకు, రాబోయే తరాలకు దీని చరిత్రను, భావజాలాన్ని అవగాహన చేయడం కీలకమని తెలిపారు. వందే మాతరం స్ఫూర్తి 2047 నాటికి వికసిత్ భారత్ నిర్మాణానికి మార్గదర్శకం అవుతుందని అన్నారు.

ప్రతిపక్ష విమర్శలకు సమాధానం

ఈ చర్చను బంగాల్ ఎన్నికలతో అనుసంధానిస్తున్న ప్రతిపక్షాలపై స్పందిస్తూ, "ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు తమ ఆలోచనను మరోసారి పునరాలోచించాలి. దేశభక్తిని రాజకీయ కళ్లజోడుతో చూడకూడదు" అని షా తీవ్రంగా విమర్శించారు. వందే మాతరం గీతం స్ఫూర్తి గతంలో అందించిన శక్తి భవిష్యత్తులో కూడా భారత అభివృద్ధికి దారితీస్తుందని అన్నారు.

బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు: ఖర్గే విమర్శలు

ఆ తర్వాత కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభ ప్రతిపక్ష నేత మల్లికర్జున ఖర్గే ప్రభుత్వం, ముఖ్యంగా బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. "1921లో మహాత్మా గాంధీజీ సహాయ నిరాకరణోద్యమం ప్రారంభించగా, వేలాది మంది కాంగ్రెస్ స్వాతంత్ర్య సమర వీరులు వందే మాతరం నినాదాలు చేస్తూ జైళ్లకు వెళ్లారు. కానీ అప్పటి మీ సిద్ధాంత పూర్వీకులు ఎక్కడ ఉన్నారు? వారు బ్రిటిషర్లతో కలిసి పనిచేశారు. మీ చరిత్ర అదే" అని ఖర్గే విమర్శించారు. ప్రధాని మోదీ తరచూ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూపై అవమానకర వ్యాఖ్యలు చేస్తున్నారని, అమిత్ షా కూడా అదే ధోరణిని అనుసరిస్తున్నారని ఆయన అన్నారు.

లోక్‌సభలో 12 గంటలపాటు సాగిన చర్చ

వందే మాతరం 150 ఏళ్ల ప్రయాణంపై లోక్‌సభలో సోమవారం జరిగిన ప్రత్యేక చర్చ దాదాపు 12 గంటలు కొనసాగింది. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొని గీతం స్వాతంత్ర్య సమరంలో పోషించిన పాత్రను వివరించారు. బీజేపీ, ప్రతిపక్ష సభ్యులు పరస్పరం విమర్శలు చేసుకున్నప్పటికీ, గీతం దేశ చరిత్రలో ఉన్న ప్రాముఖ్యంపై అంగీకారం వ్యక్తమైంది.

వందే మాతరంఏ150 ఏళ్ల ప్రయాణం



1875 నవంబర్ 7న బంకిం చంద్ర చట్టోపాధ్యాయ గారు బంగదర్శన్ పత్రికలో వందే మాతరంను మొదట ప్రచురించారు. అనంతరం 1882లో ఆయన రచించిన ఆనందమఠంలో ఈ గీతాన్ని చేర్చారు. రవీంద్రనాథ్ ఠాగూర్ దీనికి స్వరపరిచారు. స్వాతంత్ర్య సమరంలో వందే మాతరం ఒక నినాదంగా, దేశాన్ని ఏకం చేసిన శక్తిగా నిలిచింది. 2024 నవంబర్ 7న 150వ వార్షికోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా వేడుకలు జరిగాయి. 18వ లోక్‌సభ 6వ సెషన్, రాజ్యసభ 269వ సెషన్‌లు డిసెంబర్ 1న ప్రారంభమయ్యాయి. డిసెంబర్ 19తో ముగియున్నాయి. ఈ నేపథ్యంలో వందే మాతరం వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని లోక్‌సభ, రాజ్యసభల్లో ప్రత్యేక చర్చలు జరిగాయి. దేశభక్తి భావనను పునరుద్ధరించేలా పార్లమెంటు వేదికగా జరిగిన ఈ చర్చ దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షించింది.

# ఈసీ'ని కేంద్రం కబ్జా చేసింది- ఆధిపత్యం చెలాయిస్తోంది

మొదటి పేజి తరువాయి

ఈసీ నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా?

**నరేంద్ర మోదీ షెడ్యూల్‌కు అనుగుణంగానే ఈసీ ఎన్నికలు!**

నిజాలు మాట్లాడుతుంటే బీజేపీ ఎంపీలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. దేశంలోని వ్యవస్థలన్నింటిపైనా ఆధిపత్యం చెలాయిస్తోందని మండిపడ్డారు. మహాత్మాగాంధీ హత్య తర్వాత దేశంలోని సంస్థాగత చట్టాన్ని స్వాధీనం చేసుకునే ప్రాజెక్ట్?ను ఆరెస్సెస్ చేపట్టిందని రాహుల్ అన్నారు. ఆరెస్సెస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదన్న రాహుల్, సమానత్వ భారతం కోసం తపించిన జాతిపితను హత్య చేశారని వ్యాఖ్యానించారు. దేశంలోని వైవిధ్యాన్ని ఆర్ఎస్ఎస్ నాశనం చేస్తోందన్నారు. ఆర్ఎస్ఎస్‌కు నచ్చని నిజాలను క్రమానుగతంగా ప్రజలకు దూరం చేస్తున్నారని రాహుల్



ఆందోళన వ్యక్తంచేశారు. ఆర్ఎస్ఎస్ ఒక్కొక్కటిగా అన్ని వ్యవస్థలను కబ్జా చేస్తోందన్నారు. దేశంలోని వ్యవస్థలన్నిటిపైనా ఆధిపత్యం చూపిస్తోందని విమర్శించారు.

**150 కోట్ల ప్రజలతో కుట్టిన వస్త్రమే భారత్?**

ఈసీ, ఈడీ, సీబీఐ వంటి స్వతంత్ర సంస్థలను కేంద్రం కబ్జా చేసిందని వ్యాఖ్యానించారు. దేశంలో ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్‌కు అనుగుణంగానే ఈసీ ఎన్నికలను నిర్వహిస్తోందని మండిపడ్డారు. భారతీయ జనతా పార్టీ గెలిచిన అన్ని రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలోని అవకతవకలను బయటపెట్టామని రాహుల్ గాంధీ చెప్పారు. వారి స్వార్థం కోసం ఎన్నికల కమిషనర్లకు రక్షణ కల్పించేలా కేంద్రం చట్టాలను తీసుకొచ్చిందని ధ్వజమెత్తారు. పోలింగ్ తర్వాత 45 రోజులకు సీసీ ఫుటేజీ ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఓట్ల చోరీకి సంబంధిచిన ఆధారాలన్నీ ప్రజల ముందుకు తీసుకువచ్చినప్పటికీ ఇప్పటి వరకు వాటిపై ఈసీ తమకు సమాధానం ఇవ్వలేదని పేర్కొన్నారు. హరియాణా ఓటర్ల జాబితాలో బ్రెజిల్‌కు చెందిన మోడల్‌కు 23 ఓట్లు ఉన్న అంశాన్ని ఆయన మళ్లీ గుర్తు చేశారు. మన దేశం 150 కోట్ల ప్రజలతో కుట్టిన వస్త్రమన్న రాహుల్, దాన్ని ఓట్లతో కలిపి అల్లారని చెప్పుకొచ్చారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య నాశనం కోసం ఈసీని బీజేపీ వాడుకుంటోందని, పథకం ప్రకారమే ఈసీ ఎంపిక ప్యానల్ నుంచి సీజేఐను తొలగించారని వివరించారు.

# ప్రభుత్వంతో కార్పొరేట్ సంస్థల భారీ ఒప్పందాలు - రెండో రోజు రూ.2.96 లక్షల కోట్ల పెట్టుబడులు

మొదటి పేజి తరువాయి

కాంట్రాక్ట్? రీసెర్చ్?, డెవలప్?మెంట్? అండ్? మ్యానుఫ్యాక్చరింగ్? ఆర్గనైజేషన్?(సీఆర్?డీఎంవో) నిర్మాణానికి రూ.1000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది. వచ్చే నాలుగేళ్లలో దీని ద్వారా 200 మందికిపైగా ఉద్యోగాలు కల్పించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. ఇప్పటివరకూ రూ.2.96 లక్షల కోట్ల ఒప్పందాలు : తెలంగాణ రైజింగ్? గ్లోబల్? సమిట్?లో రెండోరోజు ఇప్పటివరకు రూ.2.96 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. సీఎం రేవంత్?రెడ్డి సమక్షంలో ఇలా పలు ఒప్పందాలు జరుగుతున్నాయి. తెలంగాణలో డెయిరీ విస్తరణ కోసం గోద్రెజ్? ఇండస్ట్రీస్? గ్రూప్? ఒప్పందం కుదుర్చుకుంది. ఫుడ్? అండ్? అగ్రికల్చర్? ఆర్?డీ సెంటర్? కోసం ఫెర్టిస్? ఇండియాతో ఒక ఒప్పందం జరిగింది. రెండు దశల్లో రూ.2 వేల కోట్ల పెట్టుబడులను ఫెర్టిస్? ఇండియా పెట్టనుంది. ఫుడ్? అండ్? బేవరేజెస్? యూనిట్?-2 విస్తరణకు కేజేఎస్? ఇండియా ఒప్పందం కుదుర్చుకుంది. ఫ్రీజ్?-డ్రైడ్? కాఫీ ప్లాంట్? నిర్మాణానికి వింటేజ్? కాఫీ అండ్? బేవరేజెస్? ఒప్పందం చేసుకుంది. సీఎం రేవంత్?రెడ్డిని అరబిందో, భారత్? బయోటెక్? ప్రతినిధులు కలిశారు. అలాగే హెటెరో, ఎంఎస్?ఎన్? ఫార్మా ప్రతినిధులు కలిశారు. ఈ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులపై ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకున్నాయి.



**పలు ఒప్పందాల వివరాలు ఇవే :**

ఫుడ్ అండ్ ఎఫ్ఎంసీజీ తయారీ యూనిట్‌కు ఆర్‌సీపీఎల్ ఒప్పందం ఎలక్ట్రానిక్స్ కాంట్రాక్ట్ మ్యానుఫాక్చరింగ్ సేవల విస్తరణకు కైన్స్ టెక్నాలజీ ఒప్పందం రూ.9 వేల కోట్ల పెట్టుబడి పెట్టేందుకు ప్రభుత్వంతో జేసీకే ఇన్‌ఫ్రా ఒప్పందం మూడు దశల్లో ఆర్‌సీటీ ఎనర్జీ ఇండియా రూ.2,500 కోట్ల పెట్టుబడులు 50 మెగావాట్ల క్లీన్ ఎనర్జీ డేటా సెంటర్‌కు అక్వైలోన్ నెక్సస్ ఒప్పందం హైపర్‌స్కేల్ డేటా సెంటర్ క్యాంపస్‌కు ఏజీపీ గ్రూప్ ఒప్పందం రూ.70 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న ఏఐ-రెడీ డేటా పార్క్ ఫార్మాస్యూటికల్ ఫార్ములేషన్స్ యూనిట్లు ఏర్పాటు చేయనున్న హెటెరో గ్రూప్ రాష్ట్రంలో రూ.2 వేల కోట్ల పెట్టుబడులు పెట్టనున్న అరబిందో ఫార్మా పెప్టైడ్స్ తయారీ అండ్ ఆంకాలజీ సీడీఎంవో యూనిట్ పెట్టనున్న గ్రాన్యూల్స్ ఇండియా వ్యాక్సిన్, ఆర్అండ్‌డీ, సీడీఎంవో విస్తరణకు బయోలాజికల్-ఈ ఒప్పందం రెండోరోజు పర్యాటకరంగంలో రూ.11,395 కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

# కెసిఆర్ దీక్షా ఫలితమే

## డిసెంబర్ 9 తెలంగాణ రాష్ట్ర ప్రకటన.!



**అక్షర విజేత, సిద్దిపేట ప్రతినిధి :** స్వరాష్ట్ర సాధన కోసం ప్రజల ఆకాంక్ష లకు ప్రాణాలు పనంగా పెట్టిన మహానాయకుడు కెసిఆర్. కెసిఆర్ దీక్షా ఫలితం గా నాటి కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి ప్రకటించిన రోజు. కెసిఆర్ దీక్షా కు విజయం సాధించిన రోజు రాజ్యాంగ స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కెసిఆర్ రాష్ట్రాన్ని తెచ్చారు. దీక్షా విజయం..పదేళ్ల కెసిఆర్ పాలన లో ప్రజా విజయం వైపు అడుగులు వేసింది. అబద్దాల మీద ప్రజలను మోసం చేస్తూ నాటి కెసిఆర్ పాలన, ప్రజల ఆకాంక్ష లను కాల రాస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం. సిద్దిపేట లో దీక్షా విజయ్ దివస్ లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు. తెలంగాణ వచ్చుడో. కెసిఆర్ సచ్చుడో అనే నినాదం తో తెలంగాణ రాష్ట్రం కోసం కెసిఆర%శా

## హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల ప్రత్యేక డ్రైవ్





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** హైదరాబాద్ నార్త్‌జోన్ ట్రాఫిక్ సిబ్బంది ఆధ్వర్యంలో రాణిగంజ్ సిగ్నల్ వద్ద మంగళవారం ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కిమ్స్ సన్‌షైన్ హాస్పిటల్స్ వారి సిఎస్ఆర్ కార్యక్రమం భాగంగా, డా. గురవ రెడ్డి పర్యవేక్షణలో సర్వేజనా ఫౌండేషన్ తో కలిసి డెల్టా-I, మహంకాళి ట్రాఫిక్ పోలీసులు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాహనదారులకు ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత, హెల్మెట్ ధరించడం, సీట్‌బెల్ట్ వాడకం, లేన్ డిసిప్లిన్, వేగ నియంత్రణ వంటి కీలక అంశాలపై అవగాహన కల్పించారు. నియమాలు పాటిస్తూ ప్రయాణిస్తున్న పౌరులకు ప్రోత్సాహకరంగా 5-స్టార్ చాక్లెట్లు, రోజా పూలు అందజేయడం విశేషం. అదేవిధంగా, ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించినవారిపై కఠిన చర్యలు తీసుకోబడాయి. రాంగ్ పార్కింగ్, సిగ్నల్ జంపింగ్, ట్రిపుల్ రైడింగ్, హెల్మెట్/సీట్‌బెల్ట్ లేకుండా ప్రయాణించటం వంటి ఉల్లంఘనలపై జరిమానాలు విధించారు. ఈ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో మరింత చైతన్యం పెరిగిందని నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపి శంకర్ రాజు తెలిపారు.

## తెలంగాణకు తల్లి వంటిది సోనియమ్మ

జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి

జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు.





**అక్షర విజేత ఖమ్మం:-** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించనిదగిందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ అన్నారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,శాసనమండలి మాజి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, నగర కాంగ్రెస్ కమిటి మాజీ అధ్యక్షులు మహ్మద్ జావేద్, రాష్ట్ర ఓబీసీ సెల్ నాయకులు వడ్డేబోయిన నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, పుచ్చకాయల వీరభద్రం, మొక్క శేఖర్ గౌడ్, సయ్యద్ గౌస్, కార్పొరేటర్ లకావత్ సైదులు, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,భానోత్ రాజు,బిక్షపతి రాథోడ్, రాష్ట్ర యస్ సి సెల్ కన్వీనర్ దర్జీ చిన్నారావు,నగర ఐ యన్ టి యు సి అధ్యక్షులు నరాల నరేష్ నాయుడు, షేక్ అబ్బాస్ బేగ్,మరియు శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ... 1946 డిసెంబర్ 9న ఇటలీలో జన్మించిన సోనియా, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని వివాహం చేసుకున్నారని, రాజీవ్ మరణానంతరం ఆమె భారత రాజకీయాల్లోకి అడుగుపెట్టారనీ గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా ఆమె రికార్డు సృష్టించారని, 1998లో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ఆమె, తన నాయకత్వ పటిమతో పార్టీకి కొత్త ఊపిరి పోశారన్నారు.ఆమె సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండుసార్లు (2004, 2009) కేంద్రంలో అధికారాన్ని కైవసం చేసుకుందని ఒకానొక దశలో దేశంలోని 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడటంలో ఆమె కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.ఆమె విదేశీ మూలాల అంశంపై శరద్ పవార్, పి.ఎ. సంగ్మా వంటి నేతల నుంచి వ్యతిరేకత ఎదురైనప్పటికీ, పార్టీ శ్రేణుల మద్దతుతో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు అని అన్నారు .రాజకీయాల్లోకి వచ్చిన తొలినాళ్లలో ఇటాలియన్ యాసతో హిందీ మాట్లాడిన సోనియా, అనతికాలంలోనే భారత రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైన శక్తిగా ఎదిగారని, వయసు, ఆరోగ్య కారణాల దృష్ట్యా 2024 లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్న సోనియా గాంధీ, ప్రస్తుతం రాజ్యసభ సభ్యురాలిగా కొనసాగుతున్నట్లు తెలిపారు.పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్‌కు మార్గనిర్దేశం చేస్తూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పాటుకు సోనియమ్మ కృషిని కొనియాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆమె పుట్టిన రోజును తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవంగా జరుపుకోవడం శుభపరిణామం అని జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు గజ్జి సూర్యనారాయణ, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్,మూడుముంతల గంగరాజు యాదవ్,ముళ్ళపూడి సీతారాములు, భూక్యా సురేష్ నాయక్, కిషోర్, హరి నాయక్,పర్వత శ్రీనివాస్,సంగయ్య, లింగాల రవికుమార్, కిషన్, గడ్డం వెంకటయ్య, బీరెడ్డి రమేష్, విప్లవ కుమార్, బండి నాగేశ్వరరావు,పుల్లారావు,తూములూరి లక్ష్మీ నరసింహారావు,యశ్వంత్, యాసిన్,మహమూద్, ఏపూరి మల్లిఖార్జునరావు,గుమ్మా రోశయ్య, కావేటి నారాయణ, రమణ, ఫరీద్ ఖాద్రి, చల్లా ప్రతిభారెడ్డి,బలుసు లక్ష్మీ,నీలవేణి, దామా స్వరూప,చంద్రిక, సుగుణ రాకేష్, కిరణ్ కుమార్,నాగేశ్వరరావు తదితర నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత: సీపీ గౌస్ ఆలం

**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** పోలీస్ కమిషనరేట్ పరిధిలో 19% సున్నితమైన పోలింగ్ కేంద్రాలు అదనపు బలగాల మోహరింపు. కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి పటిష్ట భద్రతా చర్యలు చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సీపీ, గౌస్ ఆలం తెలిపారు. ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన ఎన్నికల బందోబస్తు ప్రణాళిక వివరాలను వెల్లడించారు.




**పటిష్ట భద్రతా ప్రణాళిక**

**సున్నితమైన కేంద్రాలు:** గత సంఘటనల ఆధారంగా, శాంతి భద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉన్న పోలింగ్ కేంద్రాలను గుర్తించి, వాటిని సున్నితమైన,సమస్యాత్మక కేంద్రాలుగా వర్గీకరించారు. ఈ కేంద్రాలు కమిషనరేట్ పరిధిలోని మొత్తం పోలింగ్ కేంద్రాల్లో 19 శాతం వరకు ఉన్నాయని సీపీ తెలిపారు. ఈ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరిస్తారు. ఈ ప్రాంతాల్లో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించడానికి ప్రతి పోలింగ్ కేంద్రంలో వెబ్ కాస్టింగ్ లేదా మైక్రో అబ్జర్వర్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో ఒక స్టాటిక్ పోలీసు పార్టీ, మరియు ప్రతి మార్గంలో రూట్, ఒక రూట్ మొబైల్ పార్టీ ఉండేలా ప్రణాళిక రూపొందించారు. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ప్రతి మండలానికి ఒక ఏసీపీ స్థాయి అధికారిని ఇన్‌చార్జిగా నియమించి, వారి అధీనంలో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌ను కేటాయించారు. ఈ ఫోర్స్‌లో స్పెషల్ యాక్షన్ టీమ్ పోలీసులు పూర్తి స్థాయి రైట్ గేర్‌తో సిద్ధంగా ఉంటారు.

**క్లస్టర్ పెట్రోలింగ్:** కమిషనరేట్ పరిధిని మొత్తం 104 క్లస్టర్లుగా విభజించారు. ఎన్నికలు ప్రారంభం నాటి నుండి ఈ క్లస్టర్లలో ప్రివెంటివ్ పెట్రోలింగ్ నిర్వహించడానికి సిబ్బందిని కేటాయించారు.

**రాత్రి గస్తీ:** ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో నిత్యం జరిగే పెట్రోలింగ్‌తో పాటు, ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారులను అదనంగా రాత్రి గస్తీ కోసం కేటాయించారు.

**ఫ్లాగ్ మార్చ్‌లు అవగాహన**

శాంతి భద్రతలు, విశ్వాసాన్ని పెంచేందుకు ఫ్లాగ్ మార్చ్‌లను తప్పనిసరిగా నిర్వహించాలని సీపీ ఆదేశించారు. ఈ మార్చ్‌లలో ప్రజలు ఎటువంటి ప్రలోభాలకు, భయ భ్రాంతులకు లోను కాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించాలని సూచించారు.

**ఎన్‌ఫోర్స్‌మెంట్ వివరాలు**

ఎన్నికల నియమావళి అమలులో భాగంగా ఇప్పటివరకు తీసుకున్న చర్యల వివరాలు నమోదైన అక్రమ మద్యం కేసులు 132 స్వాధీనం చేసుకున్న మద్యం విలువ 10,71,150 మొత్తం 1447.7 లీటర్లు, ఎన్నికల కోడ్ ఉల్లంఘన కేసులు 06 నగదు స్వాధీనం 1,00,000/- నగునూరు ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీల్లో పట్టుబడింది. ఏకగ్రీవమైనవి 5 సర్పంచులు, 387 వార్డు సభ్యులు బుక్‌లెట్ విడుదల, రౌడీ షీటర్లపై చర్యలు. ఎన్నికల సందర్భంగా అధికారులు చేయవలసిన మరియు చేయకూడని పనుల గురించి వివరాలు పొందుపరిచిన ఒక చిన్న హ్యాండ్ బుక్‌లెట్‌ను తయారు చేసి అధికారులందరికీ అందజేశారు.

**రౌడీ షీటర్లు:** శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ఉండేందుకు, కమిషనరేట్ పరిధిలోని రౌడీ షీటర్ల బైండోవర్‌లను పూర్తిగా పూర్తి చేసి, వారి కదలికలపై నిరంతరం నిఘా ఉంచేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు సీపీ వెల్లడించారు. ఎన్నికలు ప్రశాంతంగా, విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.

# వంద కోట్లు బీఆర్ఎస్ మినిమం ఆరోపణల రేంజ్.!

**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** తెలంగాణ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకుంది నిర్మాణాత్మకంగా విమర్శలు చేసి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టడానికి చాలా సరంజామా ఉంది. కానీ బీఆర్ఎస్ మాత్రం ఒక్క రోజు ఆలస్యంగా స్పందించింది. హరీష్ రావు ప్రెస్ మీట్ పెట్టారు. కానీ అప్పటికే రైజింగ్ సమ్మిట్ హడావుడి పెరగడంతో ఏ మీడియా పట్టించుకోలేదు. సోషల్ మీడియా హడావుడి చేయలేదు. బీఆర్ఎస్ సోషల్ మీడియా కూడా అంతంత మాత్రమే ప్రచారం కల్పించింది. వారు వేరే మిషన్ లో ఉన్నారు. అదేమిటంటే, ఏదైనా వంద కోట్ల స్కామ్ అని ప్రచారం చేయడంలో మునిగిపోయి ఉన్నారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సదస్సును ఫ్యూచర్ సిటీని ప్రమోట్ చేయడానికి అక్కడే ఏర్పాటు చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఇదే పెద్ద తప్పు అయినట్లుగా, అక్కడ వంద కోట్ల స్కాం జరిగిందని ఆరోపణలు ప్రారంభించారు. ఎందుకంటే అక్కడ టెంట్లు వేయడానికి..ఇతర ఏర్పాట్లకు వంద కోట్లు బడ్జెట్ కేటాయించారని, అదే హైటెక్స్ లో చేసి ఉంటే పది కోట్లతో అయిపోయి ఉండేదని లెక్కలేశారు. ఇంకా విచిత్రం ఏమిటంటే..ఈ వంద కోట్లు ఆంధ్రా కాంట్రాక్టర్ల జేబుల్లో కి వెళ్తున్నాయని ప్రకటించేశారు. ఇక్కడ వంద కోట్లు ఖర్చు పెట్టారన్నదానికి. ఆ పనులు ఆంధ్రా కంపెనీలే చేశాయన్నదానికి కనీసం బేస్ లేదు. ఇది ఒక్కటే కాదు పదమూడో తేదీన సాకర్ దిగ్గజం మెస్సీ ఇండియాకు వస్తున్నారు. ఆ రోజున హైదరాబాద్ లో ఓ మ్యాచ్ ఉంది. ఆ మ్యాచ్ నిర్వహణకూ తెలంగాణ ప్రభుత్వం వంద కోట్లు ఖర్చు పెట్టేస్తుందని ప్రచారం ప్రారంభించారు. ఎందుకంటే ఏర్పాట్లు చేయడానికిట. ఈ వందల కోట్ల ఆరోపణకు బేస్ ఉందా అంటే ఏమీ ఉండదు. అంకె బాగుందని ప్రచారం చేసేస్తున్నారు. ఈ మ్యాచ్ లో మెస్సితో పాటు రేవంత్ కూడా ఆడనున్నారు. ఈ మ్యాచ్ ద్వారా క్రీడా ప్రపంచం దృష్టిని ఆకర్షించాలని తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు ఘనంగా చేస్తోంది. అందుకే దానికి వంద కోట్లు లెక్క కట్టారు. బీఆర్ఎస్ ఎలా సోషల్ మీడియా థియరీలతో టైంపాస్ చేస్తూనే ఉంది. రేవంత్ రెడ్డి మాత్రం తన పని తాను చేసుకుంటూ పోతున్నారు.




# సమాజ రక్షకులు పోలీసు వ్యవస్థ యొక్క అపార విలువ



డిజె ఎఫ్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి హనుమంతు

**అక్షర విజేత, హైదరాబాద్ ప్రతినిధి :** ప్రతి దేశం స్థిరంగా ఉండాలంటే ప్రజలు భయభ్రాంతులు లేకుండా జీవించాలంటే, చట్టం సక్రమంగా అమలవ్వాలంటే, పోలీసు వ్యవస్థ అనేది అత్యంత ప్రధానమైన ఆధారస్తంభం. సమాజంలో శాంతి, భద్రత, క్రమశిక్షణలు నిలిచేలా చూసేది పోలీస్ వ్యవస్థే. వారి ఉన్నత సేవలు మన రోజువారి జీవితాన్ని ఒడిదుడుకుల నుండి కాపాడుతూ. న్యాయాన్ని అందించే మార్గంలో దేశాన్ని ముందుకు నడిపిస్తాయి. మొదటగా, పోలీసు వ్యవస్థ నేరాల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. చిన్న దొంగతనం నుంచి పెద్ద నేరాల వరకు విచారణ చేసి, నేరస్తులను చట్టం ముందు నిలబెట్టే బాధ్యత పోలీసులు నెత్తిన మోస్తారు. ఈ చర్యల వల్లనే సమాజంలో నేర భయం తగ్గి ప్రజలు సురక్షితంగా జీవించగలుగుతున్నారు. అదేవిధంగా, పోలీసులు సమాజంలో శాంతిని కాపాడే రక్షకులు.

పండుగలు, భారీ సభలు, నిరసనలు, అత్యవసర పరిస్థితులు వంటి సందర్భాల్లో పోలీసులు ముందుండి ప్రజల భద్రతను సమర్థంగా నిర్వహిస్తారు. వారి సమన్వయం, క్రమశిక్షణ లేకపోతే ఒక పెద్ద సమాజం ఒకే రోజు కూడా సవ్యంగా నడవదు. పోలీసు వ్యవస్థ యొక్క మరో ముఖ్య అంశం తక్షణ స్పందన. ప్రమాదాలు, సహజ విపత్తులు, అగ్ని ప్రమాదాలు, అత్యవసర కాల్స్ వంటి సందర్భాల్లో మొదట చేరేది పోలీసులు. ఈ వేగవంతమైన స్పందన చాలాసార్లు ప్రాణాలను కాపాడుతుంది. అంతేకాక, పోలీసులు న్యాయవ్యవస్థకు కీలకమైన ఆధారాలు అందిస్తారు. విచారణలు, సాక్ష్యాలు, నివేదికలు ఇవన్నీ న్యాయస్థానానికి అవసరమైన పునాదులు. ఈ విధంగా, పోలీసులు కేవలం శారీరక భద్రతకే కాదు, న్యాయం అమలుకూడా బాటలు వేస్తారు. ఆధునిక కాలంలో పోలీసులు సైబర్ నేరాల నియంత్రణ, ట్రాఫిక్ నిర్వహణ, మహిళా, బాల సురక్షణ, అపరిశ్రాంత సేవా కార్యక్రమాలు వంటి విభాగాల్లో కూడా అత్యంత విలువైన సేవలు అందిస్తున్నారు. వారి సేవలు కేవలం ఒక ఉద్యోగం కాదు, ఒక నిరంతర సామాజిక పునాదిగా నిలుస్తాయి. మొత్తానికి, పోలీసు వ్యవస్థ లేకుండా సమాజం సక్రమంగా సాగలేనదు. వారు సాహసంతో, కష్టంతో, నిజాయితీతో పనిచేసి దేశాన్ని రక్షిస్తూ నిలుస్తారు. అందువల్ల పోలీస్ వ్యవస్థ అనేది దేశానికి అత్యంత విలువైన రక్షణ కవచం, ప్రజల భద్రతకు అస్త్రమూ, శాంతికి మూలాధారమూ అని చెప్పడంలో సందేహమే లేదు.. డిజె ఎఫ్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వడ్డేపల్లి హనుమంతు అన్నారు.

# పంచాయతీ ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

ఎన్నికల విధులు రిటర్నింగ్ అధికారులు సమర్థవంతంగా నిర్వహించాలి

పతి పోలింగ్ కేంద్రానికి సామాగ్రి డిపాజిట్ చేసే వరకు ఆర్వో లు బాధ్యత వహించాలి

చింతకాని, బోనకల్ మండలాల ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను తనిఖీ చేసి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**అక్షర విజేత ఖమ్మం:-** పంచాయతీ ఎన్నికలను పూర్తిస్థాయిలో నిష్పక్షపాతంగా నిర్వహించాలని, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియకు అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. డిసెంబర్ 11న మొదటి విడతలో నిర్వహించే గ్రామ పంచాయతీల ఎన్నికల సందర్భంగా చింతకాని, బోనకల్ మండలాలలో జిల్లా కలెక్టర్ మంగళవారం పర్యటించి, ఎన్నికల సామాగ్రి పంపిణీ, స్వీకరణ కేంద్రాల ఏర్పాట్లను తనిఖీ చేశారు. చింతకాని లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బోనకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎన్నికల డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. పోలింగ్ సామాగ్రిని, పోస్టల్ బ్యాలెట్ పత్రాలను, పూర్తి సామాగ్రి ఉందో లేదో ఎలా సరిచూసుకోవడం, బ్యాలెట్ బాక్స్, ఓటర్ లిస్ట్, బ్యాలెట్ పేపర్స్ చెక్ చేసుకోవడం, పోలింగ్ రోజున ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునే విధంగా వాహనాల ఏర్పాటుకు రూట్ ఆఫీసర్లు భాధ్యత వహించాలని తెలియజేస్తూ అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. అనంతరం నాగులవంచ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన సర్పంచ్, వార్డు మెంబర్ ల పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పరిశీలించారు. ఓటర్లకు కల్పించే మౌళిక సదుపాయాలపై కలెక్టర్ పలు సూచనలు చేశారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ**

ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమైనదని, ప్రతీ అంశం పైన క్షుణ్ణంగా అవగాహన కల్పించుకొని విధులను నిర్వర్తించాలన్నారు. ఎన్నికల ముందు రోజు ఎన్నికల సామాగ్రి సేకరించడం, ఛాలెంజ్ ఓటు, టెండర్ ఓటు, బ్యాలెట్ పేపర్స్ ఇవ్వడం, పివో డైరీ నింపడం, అన్ని ఫార్మ్స్ ఎలా నింపాలి, ఏజెంట్స్ సిగ్నేచర్ ఎక్కడ తీసుకోవాలి, పోలింగ్ పూర్తి అయిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీలింగ్, ఓట్స్ కౌంటింగ్,సర్పంచ్ నియామక పత్రాలు ఇవ్వడం, తదితర అంశాల మీద పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు వారికి ఏర్పాటు చేసిన చోటనే బస చేయాలని తెలిపారు. డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు పెద్ద వాహనాలు వెళ్లేందుకు వీలుగా ఏర్పాటు చేయాలని, అక్కడ అవసరమైన సదుపాయాలు భోజనం, పోలింగ్ సిబ్బందికి సునాయసంగా తెలిసేలా సైన్ బోర్డ్స్, వాహనాల పార్కింగ్ అవసరమైన స్థలం ఏర్పాటు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది విధులకు హాజరయ్యే విధంగా రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల వద్దే స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేసి కౌంటింగ్ కు చర్యలు చేపట్టాలని అన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు పోలింగ్ బృందాలు



చేరుకున్నాయో లేదో రిటర్నింగ్ అధికారి చెక్ చేయాలని, సరైన సమయానికి చేరుకునేలా ఫాలో అప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో అవసరమైన సామాగ్రి పంపిణీ చేసామో లేదో చెక్ చేయాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రాన్ని ముందు పరిశీలించి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. పోలింగ్ కు ముందు రోజు ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్ద ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పోలింగ్ నాడు ఉదయమే సిబ్బంది పోలింగ్ స్టేషన్ వద్దకు చేరుకునేలా రూట్ ఆఫీసర్లు చూడాలని అన్నారు. కౌంటింగ్ ప్రక్రియలో అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా చేయాలని తొందర పడాల్సిన అవసరం లేదని, ప్రతి ఓటు చాలా కీలకమైన అంశంగా గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రిటర్నింగ్ అధికారులు నవీన్ బాబు, కె.విజయభాస్కరరెడ్డి, చింతకాని తహశీల్దార్, బోనకల్ తహశీల్దార్ పద్మ, ఎంపిడిఓలు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా విజయ్ దివాస్



**అక్షర విజేత, దుండిగల్ :-** మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గండిమైసమ్మలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విజయ్ దివాస్‌ను ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాలు, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు సూచనల మేరకు ఈ కార్యక్రమం ఏర్పాటైంది.కార్యక్రమంలో పాల్గొన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు శంబిపూర్ కృష్ణ తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, పాలాభిషేకం చేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమంద వర్గాల పోరాటం, అమరుల త్యాగం, ముఖ్యంగా కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు దారి తీసిందని గుర్తుచేశారు. ఢిల్లీ పీఠం వణికేలా కేసీఆర్ నిరంతర సమర యాత్ర, 11 రోజుల ఆమరణ దీక్ష తరువాత కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియను ప్రారంభించిన రోజు ఇవాళ్టిదేనని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఆ చారిత్రక ప్రకటనకు నేటితో పదహారు సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా విజయ్ దివాస్‌ను ప్రత్యేకంగా జరుపుకున్నట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి







**అక్షర విజేత ఖమ్మం:-** కలెక్టరేట్ ఆవరణంలో ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మంగళవారంనాడుఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మా భూములు ఎలాంటి కజ్జలకు గురి కాలేదు

## మా భూములలో మేమే వ్యవసాయం చేసుకుంటున్నాం

## ఇటీవల పత్రికలలో వచ్చిన వార్తలను ఖండించిన మహేశ్వరం రైతులు

## ఎమ్మార్వో అప్పల నాయుడుకు వినతి పత్రం అందజేసిన మహేశ్వరం రైతులు

## పెయ్యాల బోవయ్య. బహదూర్ గూడ శంకరయ్య. స్వర్ణగంటి సంజీవ





**అక్షర విజేత మహేశ్వరం :** మా భూములు ఎలాంటి కజ్జలకు గురి కాలేదని మా భూములలో మేమే వ్యవసాయం చేసుకుంటున్నామని మహేశ్వరం రైతులు తెలిపారు. ఇటీవల వివిధ పత్రికలో వచ్చిన వార్తలను ఖండిస్తూ మహేశ్వరం రెవెన్యూ సర్వేనెంబర్ 461 పై మేమే కబ్జాపై ఉన్నామని రైతులు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహేశ్వరం రైతులు మాట్లాడుతూ మహేశ్వరం మండలంలోని 461 లో గల సర్వే నెంబరు లో 128 ఎకరాల భూమి ఎలాంటి కబ్జాలకు గురి కాలేదు అని రైతులు తెలియజేశారు ఈనెల 6 -12 -2025 నాడు వివిధ పత్రికలలో వచ్చిన న్యూస్ తప్పుడు సమాచారమని మా భూమిపై కొందరు నాయకులు తప్పుడు సమాచారం చేస్తున్నారని ఈ పొలంలో మేమే వ్యవసాయం చేసుకుంటున్నామని తెలిపారు ఎక్స్ సర్వీస్ మెన్ భూములు వారికి ఉన్నవి రైతుల భూములు రైతులకు ఉన్నయని మా భూములు ఎలాంటి కబ్జాలకు గురి కాలేదని ఇప్పుడు జరుగుతున్న రాజకీయాలకు కోసమే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటున్నారని ఇలాంటి వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని మహేశ్వరం ఎమ్మార్వో వినతి పత్రం అందజేశారు. ఎన్నికల సందర్భంగా రాజకీయం చేయాలని కొందరు కావాలని కుట్ర చేశారని భూములు అమ్మ లేదు కొనలేదు మా భూములు మా వద్దనే ఉన్నాయని మేము వ్యవసాయం చేసుకుంటున్నామని రైతులు తెలిపారు.మరోసారి ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మార్వో కు ఫిర్యాదు చేశామని రైతులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో రైతులు. పెయ్యాల బోవయ్య. బహదూర్ గూడ శంకరయ్య. స్వర్ణ గంటి సంజీవ. పెయ్యాల చెన్నయ్య. పెయ్యాల బాలయ్య. దానప్ప గారి కృష్ణ.దానప్ప గారి ఈశ్వరమ్మ కొంగ రామచంద్రయ్య. బహదూర్ గూడ పోచమ్మ. పెయ్యాల దాసు. పెయ్యాల కుమార్.తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ద్వారానే గ్రామ స్వరాజ్యం వస్తుంది




## గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న మల్లి బాబు యాదవ్




**అక్షర విజేత కామేపల్లి:-** కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో మంగళవారం నాడు గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార పర్వం ప్రారంభమైంది. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ధరావత్ అనురాధను గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, కామేపల్లి మాజీ జెడ్పీటిసి మేకల మల్లిబాబు యాదవ్, పిఎసిఎస్ అధ్యక్షులు ధనియాకుల హనుమంతరావు, మద్దినేని రమేష్ బాబు పాల్గొన్నారు. గ్రామపంచాయతీ 12వ వార్డు ధరావత్ లాలు, 7వ వార్డు మేకల మల్లికార్జునరావు, 9వ వార్డు ధనియాకుల బేబీ, ఎనిమిదవ వార్డు ధనియాకుల మాధవరావు కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈనాడు కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన మాటకు కట్టుబడి ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఫ్రీ బస్సు సౌకర్యం, గ్రామాలలో ఉచిత కరెంటు సదుపాయం, రైతుబంధు లాంటి పథకాలను ప్రభుత్వం ఎంత నష్టాలలో ఉన్నప్పటికీ పేద ప్రజలకు పథకాలను అమలు చేస్తున్నారు. మనం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే గ్రామ స్వరాజ్యం ఏర్పడుతుందని, గతంలో కాంగ్రెస్ పార్టీ గెలిచినప్పుడు మాత్రమే గ్రామంలో అభివృద్ధి జరిగిందని,కాబట్టి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు నుంచి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ ఫతే మహమ్మద్ శీలం పుల్లయ్య, పాటిబండ ప్రసాదు, షేక్ రబ్బానీ పాషా,దొడ్ల వేణు భూక్య నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు, ఉప్పుగండ్ల వీరభద్రం జన్నారపు లింగయ్య, అంబడిపూడి అప్పయ్య ధరావత్ సేవలాల్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, ధరావత్ హరిచంద్ర, బత్తుల ఉపేందర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు తోటకూరి భద్రయ్య, కొమినేని శ్రీను ధరావత్ రవి, నరేష్ సొట్టు, చల్ల హరి చల్ల మల్లయ్య, బానోత్ రామచంద్ర, ధరావత్ విన్ని బాబు, దూగుంట్ల వీరన్న మరియు తదితరులు పాల్గొన్నారు.

# పాత, కొత్త తేడా లేదు, అందరినీ కలుపుకుపోతాం

## రాబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లను గెలుచుకుంటాం

## పనిచేసే వారందరికీ పార్టీలో సముచిత స్థానం

## ఖమ్మం ప్రెస్ క్లబ్ 'మీట్ ది ప్రెస్' లో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి.







**అక్షర విజేత ఖమ్మం టౌన్:** పాత కొత్త అనేది ఏమీ లేదు. పార్టీలో ఉన్న వారందరినీ కలుపుకు పోతాం. సమన్వయంతో పని చేస్తాం. రాబోయే కాలంలో ఖమ్మం నగరంలో కాంగ్రెస్ పార్టీని మహోన్నత శక్తిగా తయారు చేస్తామని సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్- టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన ' మీట్ ద ప్రెస్ ' కార్యక్రమంలో దీపక్ చౌదరి పలువురు జర్నలిస్టులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చారు.

**రానున్న కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు మీ వ్యూహం ఏమిటి..?**

కాంగ్రెస్ నాయకులందరినీ కలుపుకుపోయి సమన్వయంతో పని చేస్తా. ఇప్పటికే నేను సిటీ అధ్యక్షులుగా నియమితులైన దగ్గర నుండి నగరంలో పాతతరం కాంగ్రెస్ కార్యకర్తలను నాయకులను, కొత్తతరం నాయకులను అందరినీ కలుస్తూ పార్టీ ఎదుగుదల గురించి చర్చించడం జరిగింది. కార్యకర్తల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నాను. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకుపోతాం.... రాపోయే కార్పొరేషన్ ఎన్నికల్లో 100% ఫలితాలను సాధిస్తాం.

**ఖమ్మం నగర పరిధిలో నామినేటెడ్ పోస్టుల భర్తీ కి చర్యలు..?**

ఇది నా పరిధిలోనిది కాదు అయినా పార్టీ దృష్టికి ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తాను.

**నగరంలో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది ఎలా అధిగమిస్తారు..?**

ఇది కూడా నా పరిధిలోనిది కాదు పెరుగుతున్న జనాభా నేపథ్యంలో ట్రాఫిక్ సమస్య కూడా పెరుగుతోంది. ఈ సమస్యను కూడా ఇటు అధికారులు అటు మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తా. ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు వసూలు చేశారని విమర్శలు ఉన్నాయి..? ఇంకా కొంతమంది అర్హులకు ఇండ్లు రాలేదు. దీనిపై మీ కామెంట్..? ఇందిరమ్మ ఇండ్లకు డబ్బులు వసూలు చేశారనేది అవాస్తవం. విడతలవారీగా అందరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయి. ఇది ఒక విడతతో ఆగే పథకం కాదు. ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనేది గొప్ప సంకల్పంతో పని చేస్తోంది. కావున అర్హులైన పేదలందరికీ ఇండ్లు వస్తాయి. ఆందోళన చెందవద్దు. ఖమ్మం నగరంలోని దేవాలయ కమిటీలలో అధికార పార్టీ నాయకులకే నామినేటెడ్ పదవులు ఇస్తారా..? లేదా అనాదిగా దేవాలయంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారికి ప్రాముఖ్యతను ఇస్తారా..? ప్రభుత్వం నామినేటెడ్ పదవులకు కసరత్తు చేస్తోంది.. ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు. తప్పకుండా పని చేసే వారికి న్యాయం జరుగుతుంది.

**నగర కమిటీ పూర్తిస్థాయి నియామకం ఎప్పుడూ ఉంటుంది..?**

నేనింకా ప్రమాణ స్వీకారమే చేయలేదు. అధ్యక్షుడిగా నియమితులైన తర్వాత పంచాయతీ ఎన్నికలు వచ్చాయి. రఘునాథపాలెం మండలంలో ప్రచారం చేస్తున్నాను... త్వరలోనే పూర్తిస్థాయి కమిటీ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

**నగర అభివృద్ధిపై మీ అభిప్రాయం. వచ్చే ఎన్నికల్లో ఎన్ని డివిజన్లు గెలుస్తారు..?**

ఖమ్మం నగరంలో శరవేగంగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఖమ్మం సర్వతోముఖాభివృద్ధి జరుగుతుంది. ఖమ్మానికి మణిహారం తీగల వంతెన, పర్యాటక ప్రాంతంగా ఖమ్మం ఖిల్లా రోప్ వే, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులు, మెడికల్ కాలేజ్ నూతన భవన నిర్మాణం పనులు జరుగుతున్నాయి. రాష్ట్రానికే ఆదర్శంగా దేశములో రెండోదిగా ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పనులు నగరంలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. నగరంలో నిరంతర తాగునీటి సరఫరా కోసం పనులు జరుగుతున్నాయి. ఇంకా రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం, తదితర మౌలిక సదుపాయాల కల్పన జరుగుతోంది. దీంతో తప్పకుండా కార్పొరేషన్ ఎన్నికల్లో అన్ని డివిజన్లను గెలుచుకుంటాం. గత కార్పొరేషన్ ఎన్నికల ఫలితాల్లో కొంత గలాటా జరిగింది. ముందు గెలిచినట్టు ప్రకటించినప్పటికీ కొన్ని అవాంతరాల తదనంతరం ఓడిపోయినట్టు ప్రకటించారు. అందులో మీరు కూడా ఉన్నారు. దీనిపై మీ కామెంట్..? జరిగిపోయిన వాటి గురించి చర్చ అవసరంలేదు. మా ప్రభుత్వ హాయాంలో అత్యంత పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుంది.

**మీ గురించి చెప్పండి..?**

నేను ఎన్.ఎస్.యు.ఐ విద్యార్థి సంఘంలో తొలుత చేరాను. నాదెండ్ల భాస్కరరావు పని చేస్తున్న సమయంలో పార్టీలో చేరాను. 2003 ఖమ్మం టౌన్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధిగా, రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శిగా, 2016లో కార్పొరేటర్ గా ఎన్నికయ్యాను. 2019లో ఖమ్మం నగర వర్కింగ్ ప్రెసిడెంట్గా ఏఐసీసీ నియమించింది. 2025లో కార్పొరేషన్ ప్రెసిడెంట్ గా నియమితులయ్యాను. ముందుగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా అడిగాను. జిల్లాలో నెలకొన్న పరిస్థితుల కారణంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడిగా అవకాశం ఇచ్చారు. ఏ పదవి అనేది ముఖ్యం కాదు. అప్పగించిన పనిని సమర్థవంతంగా నిర్వర్తిస్తే తప్పకుండా పార్టీ గుర్తిస్తుంది. ఈ మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజేయూ) జిల్లా అధ్యక్షకార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు నలజాల వెంకట్రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సామినేని మురారి, హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి మహేందర్, యూనియన్ జిల్లా కోశాధికారి శివానంద, జిల్లా ఉపాధ్యక్షుడు పి.సత్యనారాయణ, యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, ఎన్ జనార్ధనాచారి, కోశాధికారి ఏలూరి వేణు, ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ప్రజా సేవ కోసమే పని చేస్తాం - ఈదునూరి తిరుమల ప్రవీణ్

## కన్నూర్ 6 వ వార్డు అభ్యర్థి గా మీ ముందుకు వస్తున్నా



**అక్షర విజేత,కమలాపూర్ :** కమలాపూర్ మండల పరిధిలోని కన్నూర్ గ్రామ పంచాయితీ 6 వ వార్డు మెంబర్ గా కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్తి గా మీ ముందుకు వస్తున్న అని ఈదునూరి తిరుమల ప్రవీణ్ అన్నారు. కన్నూర్ గ్రామంలో ఎలాంటి విభేదాలు లేకుండా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసేవే ముఖ్యంగా తాను పనిచేస్తానని ఆమె అన్నారు. కన్నూర్ గ్రామపంచాయతీ 6 వ వార్డు మెంబర్ గా తనకు కన్నూర్ గ్రామ 6 వ వార్డు ఓటర్లు తనని ఆశీర్వదించి తనకి అవకాశం ఇస్తే ఎల్లవేళలా ప్రజలకి అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేసుకుంటానని వారు అన్నారు. అధికారం కోసం కాదని అభివృద్ధి కోసం పని చేస్తానని కన్నూర్ గ్రామ 6 వ వార్డు ఓటర్లు అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని వారు ఈ సందర్భంగా కన్నూర్ గ్రామ 6 వ వార్డు ఓటర్లు ఆశీర్వదించాలని వారు ఈ సందర్భంగా తెలిపారు.

# గ్రామంలో ఉండి అభివృద్ధి చేసే మాకు అవకాశం ఇవ్వండి....

కత్తెర గుర్తు కు ఓటు వేసి గెలిపించండి...భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్



**అక్షర విజేత ,వెంకటాపూర్, (రామప్ప) :** వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి యొక్క కత్తెర గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు.గ్రామంలో ప్రజలకు అందుబాటు లో ఉండి అభివృద్ధిలో ముందే ఉండే మాకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.గ్రామం లో అభివృద్ధి పనులు ఏమున్నా అధికార పార్టీ తోనే సాధ్యం అవుతుందనీ.సీసీ రోడ్లు, తాగునీటి,పింఛన్లు,విద్యుత్ దీపాలు,డ్రైనేజీ కాలువలు ఇలా గ్రామంలో ఉండే ప్రతి పని జరగాలంటే అధికార పార్టీ తోనే సాధ్యం అని భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ అన్నారు.ప్రభుత్వం ఇచ్చిన ఉచిత బస్సు,ఉచిత 200 యూనిట్ల కరెంట్ ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లు,రేషన్ కార్డులు ఇచ్చిందని అన్నారు.బడి కావాలన్నా గుడి కావాలన్నా రోడ్డు కావాలన్నా ఏ ఇతర అభివృద్ధి కావాలన్నా సంక్షేమ పథకాలు కావాలన్నా అధికార పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూక్యా శ్రీదేవి శంకర్ నాయక్ కత్తెర గుర్తు కు ఓటు గెలిపించుకొవాలను కోరారు.ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు,నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సోనియమ్మ జన్మదిన వేడుకలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** తెలంగాణ ప్రజల ఆకాంక్ష నేరవేర్చిన మహా నాయకురాలు సోనియా గాంధీ అని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. పికెట్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆమె జయంతి వేడుకలను నిర్వహించగా ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యూపీఏ ఛైర్ పర్సన్,అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలి గా దేశానికి సేవలు అందిచారని వివరించారు.తెలుగు రాష్ట్రాలలో నష్టపోతుందని తెలిసి కూడా,మాటను మాట తప్పకుండా, మడమ తిప్పకుండా నెరవేర్చారని వెల్లడించారు.తెలంగాణ ప్రజలను గౌరవించి, వారి ఆకాంక్షలను నెరవేరచ్చారని స్పష్టం చేశారు.నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని ఆశించారు.సోనియా గాంధీ సూచనల మేరకు, వారి మార్గదర్శకత్వంలో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని, వారి స్ఫూర్తితోనే కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంకి రవీందర్, మారుతి గౌడ్, గోమతి, మాధవి, సరిత, కార్యకర్తలు, సోనియా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

రామచంద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయం ప్రారంభం



**రామచంద్రాపురం అక్షర విజేత :** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని.. వాటిని సద్వినియోగం చేసుకొని విజ్ఞానవంతులు కావాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయాన్ని ఎమ్మెల్సీ అంజిరెడ్డి తో కలిసి మంగళవారం ఉదయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశనుండే పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని.. భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించాలంటే ఈ అలవాటు ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. వినూత్న ఆలోచనలతో నూతన ఒరవడి సృష్టించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పుష్ప నగేష్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, పరమేష్ యాదవ్, ఐలేష్, కుమార్ గౌడ్, ప్రమోద్ గౌడ్, ఎంఈఓ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ పెన్షనర్లు



**అక్షర విజేత ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లు సమస్యల సుడిగుండంలో చిక్కి మనోవేదనతో పలువురు తనువు చాలిస్తున్నారని, పెన్షనర్లు తనువు చాలిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం శోచనీయమని ఎస్జీపిఏటి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశ పుల్లయ్య, ప్రధానకార్యదర్శి రాయలరవికుమార్ విమర్శించారు. మంగళవారం నాడు స్థానిక కృషిభవన్ లో జరిగిన రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి) ముఖ్య కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య మాట్లాడుతూ పెన్షనర్ల ఉద్యోగ విరమణ బకాయిల విడుదల కై పెన్షనర్ల జేఏసి పిలుపు మేరకు ఈనెల 24 న జిల్లా కేంద్రంలో నిరాహార దీక్షలు చేయనున్నామని చెప్పారు. హెల్త్ కార్డులు లేక పెన్షనర్లు అవస్థలు పడుతున్నారని, హెల్త్ కార్డులు ఇస్తామని రెండుసంవత్సరాలుగా తాత్సారం చేయటం పెన్షనర్ల పట్ల ప్రభుత్వ వైఖరికి నిదర్శనమని, ఇప్పటికైనా పెన్షనర్ల సమస్యల సత్వర పరిష్కారానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని పరిశపుల్లయ్య, రవికుమార్ కోరారు. సమావేశం లో ఆర్థిక కార్యదర్శి గుర్రాల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు ఊడుగువెంకటేశ్వర్లు,జిల్లా బాధ్యులు ప్రసాదరావు, నాగప్రసాద్, కృష్ణా రావు, సుధాకర్,మధుకర్ రెడ్డి, వీరభద్ర రావు,మహ్మద్ హుస్సేన్, శ్రీనివాసరావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# బషీరాబాద్ ఇంటింటా ప్రచారం ప్రజల్లో ఎస్,వెంకటేష్ మహారాజ్ కు మారుమోగిన మద్దతు









అభివృద్ధి సేవలే తన లక్ష్యం౭౦% బ్యాటు గుర్తు

విజయం దిశగా అడుగులు బలంగా.

**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ సర్పంచ్ అభ్యర్థి ఎస్, వెంకటేష్ మహారాజ్ జోరుగా ప్రచారం మండల కేంద్రమైన మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి ఎస్,వెంకటేష్ మహారాజ్ బ్యాటు గుర్తుకు భారీ మద్దతు పొందుతున్నారు. ప్రజల అభివృద్ధి, గ్రామ సమస్యల పరిష్కారం లక్ష్యంగా తీసుకొని ఆయన ఎన్నికల ప్రచారాన్ని వేగవంతం చేశారు. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువత, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని ఎస్, వెంకటేష్ మహారాజ్ కు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు వినడం, పరిష్కారాలు చెప్పడం, అభివృద్ధి అజెండాను వివరించడం కార్యక్రమంలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ప్రచార సందర్భంగా ఎస్,వెంకటేష్ మహారాజ్ మాట్లాడుతూ.. బషీరాబాద్ గ్రామపంచాయతీ ప్రతి వాడకు, ప్రతి కుటుంబానికి అభివృద్ధి చేరేలా కృషి చేస్తాను. విద్య, వైద్యం, శుద్ధి నీరు, మంచి రోడ్లు, అభివృద్ధి, వీధి లైట్లు, డ్రైనేజ్ వంటి ప్రాథమిక సౌకర్యాల మెరుగుదల నా ప్రాధాన్యం. మీ ఒక్కో ఓటు మన గ్రామానికి దిశా నిర్దేశం అవుతుంది. బ్యాటు గుర్తుకు ఓటేసి నన్ను సర్పంచ్‌గా గెలిపించండి అని ప్రజలను కోరారు. గ్రామ పెద్దలు మాట్లాడుతూ.. మహారాజు కుటుంబం గతంలో గ్రామానికి చేసిన సేవలు, అందరితో కలిసిపోయే స్వభావం, ప్రజల సమస్యలకు వెంటనే స్పందించే తీరు తమకు నమ్మకాన్ని ఇస్తున్నాయని తెలిపారు. యువకులు ప్రచార యాత్రలో నినాదాలు చేస్తూ ప్రజల్లో అద్భుతమైన ఉత్సాహాన్ని నింపారు. మహిళలు కూడా పెద్ద సంఖ్యలో పాల్గొని, బషీరాబాద్ మేజర్ గ్రామ పంచాయతీకి అవసరమైన నాయకుడని అభిప్రాయపడ్డారు. ప్రతి వీధిలో అభ్యర్థి ప్రచారానికి ప్రజలు హర్షాతిరేకంతో స్వాగతం పలికారు.

# పోస్టల్ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోండి







తక్కువ డబ్బులతో ఎక్కువ బీమా

పోస్టల్ అవగాహన సదస్సులో సూపరింటెండెంట్ వీరభద్రస్వామి.

**అక్షర విజేత ఖమ్మం:-** తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమా పొందే పోస్టల్ ఇన్సూరెన్స్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం పోస్టల్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ వీరభద్రస్వామి పేర్కొన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ కార్యాలయంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఖమ్మం ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో నామా పురుషోత్తం అధ్యక్షతన మంగళవారం నిర్వహించిన పోస్టల్ అవగాహన సదస్సులో వీరభద్రస్వామి మాట్లాడారు. తపాలా శాఖలో అమలవుతున్న సేవింగ్, ఇన్సూరెన్స్ పథకాలను వివరించారు. తక్కువ ప్రీమియంతో ఎక్కువ బీమాను పొందే అవకాశం తపాలా శాఖలో ఉందన్నారు. ఇక్కడ అమలవుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పథకాల ద్వారా కుటుంబానికి ఆర్థిక భద్రత ఉంటుందని అన్నారు. తపాలాశాఖ నుండి సేవింగ్స్, బ్యాంక్ అకౌంట్, రికరింగ్ డిపాజిట్ అకౌంట్, సుకన్య సమృద్ధి అకౌంట్ పథకాలు అమలవుతున్నాయన్నారు. సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ లో అకౌంట్ ను కేవలం 500 రూపాయలతో ప్రారంభించవచ్చని దీనివల్ల నాలుగు శాతం వడ్డీ, ఏటీఎం, నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ సౌకర్యం ఉంటుందన్నారు. దేశంలో ఎక్కడి నుండైనా పోస్ట్ ఆఫీస్ ద్వారా జమతో పాటు డ్రా చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. రికరింగ్ డిపాజిట్ ద్వారా వంద రూపాయలు మొదలుకొని ఎంత వరకైనా ఐదేళ్లపాటు జమ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. సుఖన్య సమృద్ధి పథకం ద్వారా పదేళ్ల లోపు ఇద్దరు ఆడపిల్లలు ఉన్న వారు 250 రూపాయలతో ఖాతాను ప్రారంభించి 250 రూపాయల నుండి లక్షన్నర వరకు జమ చేయవచ్చని తెలిపారు. ఖాతా ప్రారంభించిన తేదీ నుండి 15 ఏళ్ల వరకు డబ్బులు జమ చేయాలన్నారు. ఆడపిల్లల వివాహం నాటికి నగదు డ్రా చేసుకోవచ్చు అని తెలిపారు. జర్నలిస్టులతో పాటు ప్రతి ఒక్కరికి యాక్సిడెంట్ పాలసీ వల్ల ఉపయోగం జరుగుతుందన్నారు. తొలుత 200 రూపాయలతో అకౌంట్ ఓపెన్ చేసి 550 రూపాయలు చెల్లిస్తే సంవత్సరానికి 10 లక్షల బీమా సౌకర్యం ఉంటుందన్నారు. 750 రూపాయలు చెల్లిస్తే 15 లక్షల వరకు ఇన్సూరెన్స్ ఉంటుందన్నారు. తపాలా జీవిత బీమా గ్రామీణ తపాలా జీవిత బీమా ప్రధానమంత్రి సురక్ష బీమా, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన పథకాల ద్వారా అత్యధిక బీమా ప్రయోజనాలు పొందవచ్చని వారు తెలిపారు. ఈ సమావేశంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాం నారాయణ మాట్లాడుతూ.. జర్నలిస్టులు తపాలా శాఖ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఇలాంటి అవగాహన సదస్సుల ద్వారా వ్యక్తితో పాటు కుటుంబాలకు కూడా ఎంతో ఉపయోగ ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం పది మంది ఇన్సూరెన్స్ పాలసీలను తీసుకున్నారు. ఈ సదస్సులో పోస్టల్ డిపార్ట్మెంట్ ఖమ్మం మేనేజర్ రాజేష్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏనుగు వెంకటేశ్వరరావు, మైసా పాపారావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి కళ్యాణ్ చక్రవర్తి, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి ఉల్లంఘనపై కఠిన చర్యలు

పోలీసు కమీషనర్ గౌష్ ఆలం



**అక్షర విజేత, కరీంనగర్ ప్రతినిధి :** ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వ్యక్తులు లేదా పార్టీల ప్రతినిధులపై చట్ట ప్రకారం కఠినమైన కేసులు నమోదు చేయాలని అధికారులకు, కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రలోభాలు, బెదిరింపులు లేదా హింసాత్మక చర్యలకు పాల్పడే వారిపై ఏమాత్రం ఉపేక్ష చూపకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, తద్వారా ఎన్నికలు నిష్పక్షపాతంగా మరియు శాంతియుత వాతావరణంలో జరిగేలా చూడాలని సీపీ గౌష్ ఆలం అధికారులను గట్టిగా ఆదేశించారు. కరీంనగర్ కమీషనరేట్ వ్యాప్తంగా ఎన్నికల నియమావళి ఉల్లంఘనలకు పాల్పడిన పలువురిపై ఆయా పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు చేస్తున్నామని సీపీ తెలిపారు చర్చిలో ప్రచారం: సర్పంచ్ అభ్యర్థి పై కేసు నమోదు, ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ మతపరమైన ప్రదేశంలో ప్రచారం నిర్వహించినందుకు గాను ఒక గ్రామ పంచాయతీ ఎన్నికల అభ్యర్థిపై కేసు నమోదైంది. గంగాధర మండలం, గంగాధర గ్రామంలో ఈ సంఘటన జరిగింది. గంగాధర తహసీల్దార్ మరియు ఎంసీసీ నోడల్ ఆఫీసర్ అయిన అంబాటి రజిత ఫిర్యాదు మేరకు 7-12-2025న కేసు నమోదు చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోటీ చేస్తున్న అభ్యర్థి చిరుత మంగ భర్త: రమేష్, చర్చిలో సమావేశం నిర్వహించి, తన గుర్తు ఉంగరం, చూపిస్తూ ఓట్లు అభ్యర్థించడం ద్వారా ఆరాధనా స్థలాల వద్ద ప్రచారం చేయరాదనే నియమాన్ని ఉల్లంఘించినట్లు ఫిర్యాదులో పేర్కొనబడింది. నిందితురాలిపై తదుపరి చర్యల నిమిత్తం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎన్నికల కరపత్రంలో పేరు దుర్వినియోగం: వార్డు అభ్యర్థిపై కేసు, ఎన్నికల ప్రచారం కోసం ముద్రించిన కరపత్రంలో,ఒక వ్యక్తి అనుమతి లేకుండా అతని పేరును ప్రచురణ కర్త, గా ముద్రించినందుకు గాను ఒక వార్డు అభ్యర్థిపై కేసు నమోదైంది. రామడుగు గ్రామంలో ఈ సంఘటన జరిగింది. అదే గ్రామానికి చెందిన పూరెళ్ల మధుకర్ ఫిర్యాదు మేరకు 6-12-2025న కేసు నమోదు చేశారు. 8వ వార్డు సభ్యుడిగా పోటీ చేస్తున్న అభ్యర్థి సైళ్ల బీరయ్య తన ఎన్నికల కరపత్రాల్లో ఫిర్యాదుదారు అనుమతి లేకుండా అతని పేరును ప్రచురించి, వాటిని గ్రామంలో పంపిణీ చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. భారీగా అక్రమ మద్యం పట్టివేత: సర్పంచ్ అభ్యర్థి భర్త సహా ఇద్దరి? పై కేసు నమోదులి స్థానిక సంస్థల ఎన్నికలలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు తరలిస్తున్న భారీ అక్రమ మద్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చొప్పదండి మండలంలోని అర్నకొండ గ్రామం శివారులో 8-12-2025న సాయంత్రం 6:00 గంటలకు పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో తమ్మిడి కనకరాజు ఏ1, మరియు గోల్కొండ మధుకర్ ఏ2,మోటార్ సైకిల్‌పై తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నారు. పట్టుబడిన కనకరాజు భార్య అర్నకొండ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నారని, ఎన్నికల్లో గెలవడం కోసం ఓటర్లకు పంపిణీ చేయడానికి ఈ మద్యాన్ని తరలిస్తున్నట్లు నిందితుడు ఒప్పుకున్నాడు. వారి వద్ద నుండి రూ. 49,920 విలువ చేసే రాయల్ స్టాగ్, ఎం.సి. విస్కీ, ఇంపీరియల్ బ్లూ బ్రాండ్‌లకు చెందిన మొత్తం 43.560 లీటర్ల మద్యాన్ని, మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు నిందితులపై కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేస్తున్నారు. నకిలీ బ్యాలెట్ పత్రాల పంపిణీ: సర్పంచ్ అభ్యర్థితో సహా నలుగురిపై కేసు, ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ నకిలీ నమూనా బ్యాలెట్ పత్రాలను ముద్రించి పంపిణీ చేసినందుకు గాను, సర్పంచ్ అభ్యర్థితో సహా నలుగురిపై కేసు నమోదైంది. మానకొండూరు మండలం, చెంజర్ల గ్రామంలో ఈ ఘటన వెలుగు చూసింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నోడల్ ఆఫీసర్ ఫిర్యాదు మేరకు 8-12-2025న కేసు నమోదు చేశారు. కత్తెర గుర్తుకు పోటీ చేస్తున్న సర్పంచ్ అభ్యర్థి గడ్డి రేణుక ఏ1, గడ్డి గణేష్ ఏ2, ఆదిత్య ఏ3,తో పాటు కరీంనగర్‌లోని లక్ష్మీ సాయి ప్రింటర్స్ యజమాని ఏ4,నకిలీ బ్యాలెట్ పత్రాలను ముద్రించారు. వారు ఉద్దేశపూర్వకంగా ఫుట్‌బాల్ గుర్తు అభ్యర్థి గోల్లేన కనుకవ్వ, సీరియల్ నంబర్‌ను తప్పుగా ముద్రించి, స్థానంలో సరైన సీరియల్ నంబర్‌ను ఉంచడం ద్వారా ఓటర్లను తప్పుదోవ పట్టించడానికి ప్రయత్నించినట్లు అధికారులు తెలిపారు. నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు ఓటర్లకు మద్యం పంపిణీ: వార్డు అభ్యర్థితో సహా ఇద్దరిపై కేసు నమోదు, స్థానిక సంస్థల ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తూ ఓటర్లను ప్రలోభపెట్టేందుకు మద్యం పంపిణీ చేస్తున్న వార్డు అభ్యర్థితో సహా ఇద్దరిని కరీంనగర్ పోలీసులు పట్టుకున్నారు. 8-12-2025న చెర్లభూత్‌కూర్ గ్రామంలో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు దాడులు నిర్వహించారు. వార్డు నెం.2 అభ్యర్థి జాడ అంజయ్య మరియు అతని స్నేహితుడు చిట్కూరి మల్లేష్,ఓటర్లకు మద్యం బాటిళ్లను పంచుతుండగా పట్టుబడ్డారు. వారి వద్ద నుండి రాయల్ ఛాలెంజ్, ఇంపీరియల్ బ్లూ బ్రాండ్‌లకు చెందిన మొత్తం 8 మద్యం బాటిళ్లు 3.750 లీటర్లు, స్వాధీనం చేసుకున్నారు, వీటి విలువ సుమారు 4,125 గా ఉంది. ఎన్నికల కమిషన్ ఆదేశాలను ఉల్లంఘించినందుకు వారిపై కేసు నమోదు చేసి తదుపరి చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా విజయవంతంగా ముగిసేందుకు ప్రజలు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసు అధికారులకు పూర్తిగా సహకరించాలని సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేశారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలను సజావుగా జరిగేలా అభ్యర్థులు సమన్వయంతో వ్యవహరించాలి

పోలీస్ కమిషనర్ సునీల్ దత్ .







**అక్షర విజేత ఖమ్మం:-** తిరుమలాయపాలెం మండలం ఎన్నికలలో సర్పంచ్ గా నామినేషన్ వేసిన అభ్యర్థులకు అవగాహన కార్యక్రమాన్ని కేశవాపురం క్రాస్ రోడ్లో గల అనూష ఫంక్షన్ హాల్ నిర్వహించారు.

**ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ**

ప్రజాస్వామ్యంలో ఎన్నికలు చాలా కీలకమని, వ్యక్తిగత దూషణలకు వెళ్లకుండా అందరూ సమన్వయం పాటించాలని అన్నారు. గ్రామాల్లో ఏదైనా ఘర్షణ వాతావరణం ఉంటే పోలీసులు సమాచారంఇవ్వాలనిసూచించారు. అభ్యర్థులు ఎన్నికల నిబంధనలు గౌరవించి పోలీసులకు సహకరిస్తే ఎన్నికలు మరింత ప్రశాంతంగా సాగుతాయని అన్నారు. ఓటర్లను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయవద్దని విజ్ఞప్తి చేశారు. నియమ నిబంధనలు పాటించకపోతే కేసులు సైతం నమోదు అవుతాయని తెలిపారు. అభ్యర్థులందరూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు జరుపుకోవాలని, ఎక్కడ కూడా శాంతిభద్రతల సమస్య రాకుండా పోలీసులు సూచనలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎన్నికలు, ఫలితాల అనంతరం ఎలాంటి ర్యాలీలు గాని సమావేశాలకు గాని అనుమతి లేదని, ఇది గమనించి అందరూ సహకరించాలని అన్నారు. కార్యక్రమంలో ఏసీపీ తిరుపతి రెడ్డి, సిఐ సంజీవ్, తిరుపతి రెడ్డి,ఎస్సై జగదీష్, లింగారెడ్డి పాల్గొన్నారు.

# కత్తెర గుర్తుకు ఓటు కేరెల్లి అభివృద్ధికి మలుపు







## అందరికోసం పనిచేస్తా ఒక్కసారి ఆశీర్వాదించండి

## సర్పంచ్ అభ్యర్థి తలారి భాగ్యమ్మ రాములు

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** వికారాబాద్ జిల్లా ధారూర్ మండల పరిధిలోని కేరెల్లి గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న మీ తలారి భాగ్యమ్మ రాములు కత్తెర గుర్తు కేటాయించడం జరిగిందని. ప్రజలు అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని కోరుతూ గ్రామ అభివృద్ధికి కృషి చేయడానికి ఒక్క అవకాశం కల్పించాలని అన్నారు. గ్రామంలో చేయబోయే ముఖ్యమైన పనులు అందరికీ అన్ని విధాలుగా కులమత బేధాలు లేకుండా స్వచ్ఛందంగా సేవ చేయడానికి మీ ముందుకు వచ్చిన మీ అభ్యర్థిని ఒక్కసారి ఆశీర్వదించండని అన్నారు.పారదర్శక పాలన గ్రామం ముందుకు తీసుకెళ్లడానికి నిరంతరం కృషి చేస్తాను, అభివృద్ధి పనుల విషయంలో శ్రద్ధ పాటిస్తానని పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు పేద విద్యార్థులకు నోట్ బుక్స్, ఇతర సామాగ్రి అందజేస్తాము ప్రజలకు హామీ ఇచ్చారు. ఒక్కసారి ఆశీర్వదించి అభివృద్ధి చూసి నాకు కేటాయించిన కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించండని కోరారు.

# కాప్రా లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

**అక్షర విజేత, మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా మండలం కాప్రా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరినాగశేషు ఆధ్వర్యంలో కాప్రా తహసీల్దార్ ఆఫీస్ ఎదురుగా జాతీయ కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీ జన్మదినవేడుక సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కొబ్బనూరి నాగశేషు మాట్లాడుతూ– జాతీయ కాంగ్రెస్ నాయకురాలు ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ కి శుభాకాంక్షలు తెలుపుతూ కాప్రాలో భారీగా జన్మదినోత్సవ వేడుక నిర్వహించామన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు సాహసోపేత నిర్ణయం తీసుకొని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేశారాని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ఈ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదములు తెలిపారు.ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఏఎంసి వైస్ చైర్మన్ విఠల్ నాయక్ మాట్లాడుతూ– భారత జాతీయ కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీకిజన్మదినోత్సవశు భాకాంక్షలుతెలిపారు.సోనియాగాంధీ ప్రపంచ శక్తి వంతమైన నాయకులలో ఒకరని, దేశంలో సుస్థిర పాలన, ప్రజా సంక్షేమం కోసం ప్రధాని పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకురాలని పేర్కొన్నారు. యూ పి ఏ అధ్యక్షురాలు గా దేశరాజకీయాలను తనదైన శైలిలోప్రత్యేకతనుచాటుకుంటున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుతో పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసినా తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను అమ్మలా అర్థం చేసుకొని ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సహకరించారు సోనియమ్మ అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ యస్సి సెల్ అధ్యక్షులు పత్తి కుమార్ , జిల్లా ఏ ఎం సి మాజీ డైరెక్టర్ కొబ్బనూరి నాగరాజు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, ఓర్ల శ్రీధర్ రెడ్డి, నరేందర్ గౌడ్,రాకేష్ యాదవ్, తోటకూర శ్రీకాంత్, కే రాజు, రిజ్వాన్ ఖాన్, సయ్యద్ మూర్తుజా, సంతోష్ చారి, నాగరాజు యాదవ్,జగదీశ్, షాబుద్దీన్, డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ప్రశాంత్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు ఇమ్రాన్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



# గ్రామ సమస్యలను పరిష్కరిస్తా ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

## పాలకురాలిగా కాకుండా సేవకురాలిగా పనిచేస్తా

## మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా మసులుకుంటా

## ద్యాచారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల అరుణ బస్వరాజ్

**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామంలో ప్రతి వార్డులోని సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ద్యాచారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల అరుణ బసవరాజ్ అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోగల ద్యాచారం గ్రామంలో ఆమె గడపగడపకు తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్ దేవుళ్లను వేడుకున్నారు. గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా వాటిని పరిశీలించి పరిష్కరిస్తానని ఆమె స్పష్టం చేశారు. తాగునీటి సమస్యను తొలి ప్రాధాన్యతగా భావించి పరిష్కరిస్తానని చెప్పారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ ఓపెన్ సైడ్ డ్రైనేజీలను నిర్మిస్తానని ఆమె వెల్లడించారు. నా బలం నా బలగం ఓటర్ దేవుళ్లేనని ఆమె కొనియాడారు. నేను పాలకురాలిగా కాకుండా మీకు సేవకురాలిగా కృషి చేస్తానని తెలిపారు. ద్యాచారం గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని ఆమె అన్నారు.





# మేడ్చల్లో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలులి

## మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ..

**అక్షర విజేత, మేడ్చల్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు నిర్వహించారు.మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ కురుమ,ఎల్లంపేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రవల్లి విఘ్నేష్వర్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,ఎల్లంపేట్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనగాం నాగరాజు గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ తో కలిసి మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి,సంబురాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ నాయకురాలు సోనియా గాంధీతెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆకాంక్ష సోనియా గాంధీ నెరవేర్చారు.ఆత్మబలిదానాలకు ముగింపు పలుకాలని సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు.సామాజిక తెలంగాణ ఏర్పాటు కావాల్సిన అవసరం ఉంది.తెలంగాణ అభివృద్ధి..అన్ని సామాజిక వర్గాల భాగస్వామ్యంతో సాధ్యం అవుతుంది భారత్ జోడో రాహుల్ గాంధీ మార్గదర్శకులు అయ్యారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు మూలం సోనియా గాంధీ. తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దుర్గం శివ శంకర్ ముదిరాజ్,రేగు రాజు కురుమ,తెలంగాణ రాష్ట్ర ఎన్ ఎస్ యూ ఐ ప్రధాన కార్యదర్శి మామిండ్ల రాహుల్ యాదవ్,మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ ఎస్ సి సెల్ అధ్యక్షులు పానుగంటి మహేష్ కుమార్,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా ఓ బి సి సెల్ అధ్యక్షులు గువ్వ రవి ముదిరాజ్,మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోమలత మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి,గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిపేట శ్రీనివాస్ కురుమ,ఎల్లంపేట్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్రవల్లి విఘ్నేష్వర్ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లవంగు రాకేష్ వంజరి,ఎల్లంపేట్ మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జనగాం నాగరాజు గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు గుండ శ్రీధర్ కురుమ,మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోమారం రమణా రెడ్డి,మేడ్చల్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఉదండపురంసత్యనారామణ,మేడ్చల్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చీర్ల రమేష్ కురుమ,మాజీ కౌన్సిలర్లు జాకట దేవరాజ్,కౌడే మహేష్ కురుమ,రొయ్యపల్లి మల్లేష్ గౌడ్, బత్తుల మధుకర్ యాదవ్, మాజీ సర్పంచ్లు గరిశల సురేందర్ ముదిరాజ్, భేరి ఈశ్వర్, మేడ్చల్ మున్సిపాలిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చెవిటి ప్రేమలత,ప్రధాన కార్యదర్శి గౌర్ల మల్లీశ్వరి, వినోద, మమత, రేణుక, కనకాల నాగభూషణం బుషి,గోమారం బాల్ రెడ్డి,నడికొప్పు బాల మల్లేష్ ముదిరాజ్,కృష్ణ రెడ్డి,దుర్గం వెంకటేష్ ముదిరాజ్,మేకల రాజశేఖర్ రెడ్డి బబ్లూ, కనకాల శివ కుమార్ బిపిటి రాజు,సల్ల వెంకటేష్ యాదవ్,బర్ల సంతోష్ ముదిరాజ్, సద్ది ప్రకాష్ రెడ్డి, వేముల రంజిత్ రెడ్డి,చంద్రయ్య గౌడ్, సాకరబోయిన మల్లేష్ ముదిరాజ్,సంజీవరావు,ధాత్రిక లింగం వంజరి,బాసురాది నవీన్ యాదవ్,రామకృష్ణ రెడ్డి,పంజగారి ఆంజనేయులు, ప్రవీణ్, నడికొప్పు రంజిత్ ముదిరాజ్,సాయి కుమార్,నర్సింగ్ రావు,ఎర్ర విజయ్ రావు,టైలర్ రాజు గౌడ్,గణేష్,చెవిటి అవినాష్, వెంకటేష్, రాజబొల్లారం పాష,నాగేష్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ,ఉమ్మడి మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.





# యువతకు ప్రజాసేవ భాగ్యం కల్పించండి

## ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించండి...

## సీనియర్ నాయకులు మాజీ,ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్





**అక్షర విజేత, తాండూరు :** గ్రామాన్ని అన్ని రంగాలలో శక్తి వంచన లేకుండా కృషి చేయాలంటే యువతకు ప్రజాసేవ చేసే భాగ్యాన్ని ఒక్క అవకాశంతో గ్రామ భవిష్యత్తుకు బంగారు బాట వేద్దాం గ్రామం ప్రగతి పథంలో దూసుకెళు _ంది. సీనియర్ నాయకులు మాజీ, ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ మాట్లాడుతూ.. బషీరాబాద్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా ప్రజాసేవ చేసే భాగ్యాన్ని యువతకు కల్పించాలి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న అనూప్ ప్రసాద్ ప్రచారంలో మాజీ, ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్ ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఇంటింటికి వెళ్లి సర్పంచ్ అభ్యర్థి ఉంగరం గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటరు మహాసేనులను అభ్యర్థించారు. యువతకు అవకాశం ఇస్తే గ్రామం అభివృద్ధి పథంలో దూసుకెళుతుందని స్పష్టం చేశారు. బషీరాబాద్ ను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి సర్పంచ్ అభ్యర్థి అనూప్ ప్రసాద్ కు యువ నాయకుడికి అవకాశం ఇవ్వాలని కోరారు యువతకు ఉపాధి మహిళల అభ్యున్నతిని కోసం ప్రత్యేక కృషి చేస్తానని మాజీ, ఎంపీపీ అరుణ అజయ్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కార్యకర్తలు మహిళలు కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు

# కత్తెర గుర్తుకు ఓటు వెయ్యండి గ్రామ అభివృద్ధి చేసి చూపిస్తా

## కాశీంపూర్ గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మాలే నిర్మల శేఖర్





**అక్షర విజేత, తాండూరు :** కాశీంపూర్ గ్రామ అభివృద్ధి ప్రథమ లక్ష్మని స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మాలే నిర్మల శేఖర్ అన్నారు. పదవి కోసం నేను రావట్లేదు. కానీ ఊరి ప్రగతి కోసం ఎన్నికల్లో నిలబడ్డానని ఆమె స్పష్టం చేశారు. మంగళవారం బషీరాబాద్ మండలం కాశీంపూర్ గల గ్రామానికి చెందిన స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మాలే నిర్మల శేఖర్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.నేను అధికారం కోసం రావడం లేదు. మన ఊరి అభివృద్ధి కొరకు వస్తున్నానని అన్నారు. గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు అందరితో సమన్వయం చేసుకుంటూ వెళ్తానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రచార కార్యక్రమంలో భారీ ఎత్తుగా మహిళలు యువకులు పెద్ద ఎత్తున తరలిరావడంతో గ్రామంల్లో సందడి నెలకొంది

# గ్రామ సమస్యలను పరిష్కరిస్తా

## ఉంగరం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

## పాలకురాలిగా కాకుండా సేవకురాలిగా పనిచేస్తా

## మీ కుటుంబ సభ్యులలో ఒకరిగా మసులుకుంటా

## గోధుమగుడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి నస్కంటి స్వర్ణలత



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** గ్రామంలో ప్రతి వార్డులోని సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని గోధుమగుడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి నస్కంటి స్వర్ణలత అన్నారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోగల గోధుమ గూడ గ్రామంలో ఆమె గడపగడపకు తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్ దేవుళ్లను వేడుకున్నారు. గ్రామంలో ఏ సమస్యలు ఉన్నా వాటిని పరిశీలించి పరిష్కరిస్తానని ఆమె స్పష్టం చేశారు. తాగునీటి సమస్యను తొలి ప్రాధాన్యతగా భావించి పరిష్కరిస్తానని చెప్పారు. గ్రామంలో అండర్ డ్రైనేజీ ఓపెన్ సైడ్ డ్రైనేజీలను నిర్మిస్తానని ఆమె వెల్లడించారు. నా బలం నా బలగం ఓటర్ దేవుల్లేనని ఆమె కొనియాడారు. నేను పాలకురాలిగా కాకుండా మీకు సేవకురాలిగా కృషి చేస్తానని తెలిపారు.

# ఒక్క అవకాశం ఇవ్వండి గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

## బ్యాట్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

## మీలో ఒకరిగా మసులుకుంటా

## గోధుమ గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి సమ్మయోల్ల శ్రీకాంత్



**అక్షరవిజేత,వికారాబాద్ ప్రతినిధి :** గ్రామ అభివృద్ధి ప్రథమ లక్ష్మని గోధుమ గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి సమ్మయోల్ల శ్రీకాంత్ అన్నారు. పదవి కోసం నేను రావట్లేదు. కానీ ఊరి ప్రగతి కోసం ఎన్నికల్లో నిలబడ్డానని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలో గల గోధుమ గూడ గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థి సమ్మయోల్ల శ్రీకాంత్ మీడియా తో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.నేను అధికారం కోసం రావడం లేదు. మన ఊరి అభివృద్ధి కొరకు వస్తున్నానని అన్నారు. గ్రామ సమస్యలను పరిష్కరించేందుకు అందరితో సమన్వయం చేసుకుంటూ వెళ్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అండర్ డ్రైనేజీ, ఓపెన్ డ్రైనేజీ నిర్మాణాలు చేస్తానని చెప్పారు. అర్హులకు ఇందిరమ్మ ఇండ్లు పింఛన్లు రేషన్ కార్డులు అర్హులైన పేదలకు ఇప్పిస్తానని స్పష్టం చేశారు. పొలాల పెళ్లెందుకు ఫార్మేషన్ రోడ్లను వేయిస్తామని, గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని అన్నారు.

# గ్రామ సేవకురాలిగా పని చేస్తా కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలి

## మన ఊరి ప్రగతి కోసం వచ్చాను

## నా బలం బలగం మీరే

## మీ ఇంటి మనిషిగా మసులుకుంటాను

## ద్యాచారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి తాడిచెట్టి శైలజ చంద్రశేఖర్



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి :** పాలకురాలిగా కాకుండా గ్రామ సేవకురాలిగా పనిచేస్తానని ద్యాచారం గ్రామ సర్పంచ్ అభ్యర్థి తాడిచెట్టి శైలజ చంద్రశేఖర్ అన్నారు. తాడిచెట్టి శైలజ చంద్రశేఖర్ ను బలపరుస్తూ కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. మంగళవారం వికారాబాద్ మండల పరిధిలోగల ద్యాచారం గ్రామంలో గడపగడపకు తిరుగుతూ కత్తెర గుర్తుకు ఓటు వేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. నేను అధికారం కోసం రాలేదు. మీ ఇంటి మనిషిగా ఎన్నికల్లో పోటీ చేస్తున్నానని ఆమె స్పష్టం చేశారు. మన ఊరి ప్రగతి లక్ష్యంగా కృషి చేసేందుకు నాకు ఒక్క అవకాశం కల్పించాలని ఓటరు దేవుళ్ళను వేడుకున్నారు. నా బలం బలగం మీరేనని ఆమె ఓటర్ల మెప్పు పొందేందుకు కృషి చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో నన్ను ఆశీర్వదిస్తే గ్రామ అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు.

# నడవలేని స్థితిలో అర్జిదారు మానవత్వంతో స్పందించిన రాయికల్ తహసిల్దార్ ఎం. నాగార్జున





**అక్షర విజేత, రాయికల్:** రాయికల్ మండలం కుమ్మరిపెల్లి గ్రామానికి చెందిన కొడిమ్యాల ఇందమ్మ తన సొంత భూమిని అమ్మి వేశారు. ఆ భూమిని కొనుగోలు చేసిన వ్యక్తికి రిజిస్ట్రేషన్ చేయుటకు అర్జీ పెట్టుకున్న ఇందమ్మ, రాయికల్ తహసిల్దార్ కార్యాలయానికి పక్షవాతంతో నడవలేని స్థితిలో నిస్సహాయంగా ఉన్న ఇందమ్మను ఆటోలో కార్యాలయం ప్రాంగణం తీసుకురాగా రాయికల్ తహ సిల్దార్ నాగార్జున మానవత్వంతో స్పందించి కార్యాలయం బయట ఆటోలో ఉన్న అర్జిదారు ఇందమ్మ వద్దకు ప్రత్యేక చొరవ తీసుకొని వచ్చి పూర్తి వివరాలను సేకరించి కనుపాపతో గుర్తించే యంత్రం(ఐరిస్) ద్వారా మరియు డిజిటల్ పద్ధతిలో ఆధార్ వాటితో ఆన్లైన్లో ధృవీకరించి (ఈ కేవైసీ) ఇందమ్మ సంతకాలు తీసుకొని భూమి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తిచేసి ఇందమ్మకు పత్రాలను అందజేశారు. మానవత్వంతో స్పందించిన తహసిల్దార్ నాగార్జున ను పలువురు అభినందించారు.

# ఓల్డ్ బోయినపల్లిలో ఘనంగా తెలంగాణ జాతీయ సమైక్య దినోత్సవం





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కూకట్పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆదేశాల మేరకు, ఓల్డ్ బోయినపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ జాతీయ సమైక్య దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమం నీ ఓల్డ్ బోయినపల్లి హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జెండా ఆవిష్కరణ అనంతరం కార్పొరేటర్ నరసింహ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ సమైక్యతా పోరాటాల ప్రాముఖ్యతను నెమరువేసుకున్నారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రజల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఇర్ఫాన్ భాయ్, సెక్రెటరీ హరినాథ్, రిటైల్ కూరగాయల మార్కెట్ చైర్మెన్ మక్కాల సత్యనారాయణ, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మన్నే ఉదయ్ యాదవ్ మహిళా అధ్యక్షురాలు లలిత గౌడ్, గడ్డం నర్సింగ్ రావు, ఖదీర్ బాయ్, మట్టి శ్రీనివాస్, డివిజన్ సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నా బలం బలగం మీరే బ్యాటు గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించండి

బీఆర్ఎస్ పార్టీ గంగ్వార్ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల సునీత రంగారెడ్డి





**అక్షర విజేత, తాండూరు :** గ్రామ అభివృద్ధిని సాధించేందుకు నాకు ఒక్క అవకాశం ఇవ్వండి అని బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి పట్లోళ్ల సునీత రంగారెడ్డి అన్నారు. బ్యాటు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. బషీరాబాద్ మండల పరిధిలోగల గంగ్వార్ గ్రామంలో గడపగడపకు తిరుగుతూ బ్యాటు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ మన ఊరిని అభివృద్ధి చేసేందుకు నాకు ఒక్క అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. నా బలం నా బలగం ఓటరు దేవుల్లేనని స్పష్టం చేశారు. గెలిస్తే సర్పంచ్ అవుతానని అన్నారు. కానీ మీ ఇంటి మనిషిగా ఎల్లప్పుడూ నమ్మకంగా ఉంటానని విశ్వాసం వ్యక్తం చేశారు.

# రేవల్లి గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థి మ్యానిఫెస్టో విడుదల

డబ్బు, కన్నా ఆలోచనలే మనిషికి అతి పెద్ద సంపద

మీ ఓటు మన గ్రామ అభివృద్ధికి బలం, స్వార్థం కాదు సేవే నా లక్ష్యం



**అక్షర విజేత గోపాల్పేట, రేవల్లి :** వనపర్తి జిల్లా రేవల్లి గ్రామ స్వతంత్ర అభ్యర్థి ఏడు అంశాలతో తన మ్యానిఫెస్టో మంగళవారం విలేకరుల సమావేశంలో విడుదల చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ

1) రేవల్లి మండలాన్ని నాగర్ కర్నూల్ జిల్లాలో విలీనం చేయడానికి కృషి చేస్తాను
2) గ్రామాల్లో గ్రంథాలయమును ఏర్పాటు చేయడం
3) ఉన్నత పాఠశాల పదవ తరగతి పేద విద్యార్థులకు మొదటి బహుమతి 5000-/రెండవ బహుమతి 2500-/ప్రోత్సాహంగా బహుమతులు
4) గ్రామ కేంద్రానికి కోడేరు టు కొల్లాపూర్ టు వెన్న చర్ల బస్సులు రావడానికి కృషి చేస్తాను
5) రేవల్లి మండల కేంద్రంలో సిసి టీవీల ఏర్పాటు
6) రేవల్లి మండల కేంద్రంలో పశువుల ఆసుపత్రిలో డాక్టర్ను ఏర్పాటు చేయడం
7) రేవల్లి మండల కేంద్రంలో తపల కార్యాలయం భవనానికి స్థలం ఏర్పాటు చేయడం

దీంతో గ్రామస్తులు కత్తెర గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని దాది వెంకటయ్య అన్నారు.

# కాంగ్రెస్ పార్టీ 6గ్యారంటీల పేరుతో గద్దెక్కిన ప్రజలను మోసం చేసింది







## తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తాండూర్ నియోజకవర్గంలో గ్రామ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం


**అక్షర విజేత, తాండూరు :** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రచారం చివరి రోజు అయిన మంగళవారం పంచాయతీ ఎన్నికల చివరి రోజు ప్రచారం సందర్భంగా తాండూరు మండలం కోటబాస్పల్లి, ఖాంజాపూర్, ఐనెల్లి తదితర గ్రామాల్లో పర్యటించి బీఆర్ఎస్ అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని రోహిత్ రెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చి గెలిచిన తరువాత హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. మళ్లీ పంచాయతీ ఎన్నికల్లో ఆ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే మళ్లీ మోసం చేస్తారని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఒకసారి మోసపోయి.. గోసపడింది ఇక చాలు అని అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని అన్నారు మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులకు మెజార్టీ అందించి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కోటబాస్పల్లి గ్రామంలో మాజీ వైస్ ఎంపీపీ స్వరూప వెంకట్రామ్ రెడ్డి గెలుపుకోసం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుర్వ నాగార్జున, నేతలు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిజం చెప్పకుంటే అబద్ధమే రాజ్యమేలుతుంది



పోరాటాల గడ్డ మన వరంగల్ ఖిల్లా. తెలంగాణ ఉద్యమ నాదాన్ని శిరస్సుపై మోసి భారతదేశానికి ప్రత్యేక రాష్ట్ర వాంఛను పరిచయం చేసింది మన వరంగల్ జిల్లానే. కాకతీయ రాజులు, సమ్మక్క-సారక్కలు అందించిన వారసత్వంతో%8ా% దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, కాళోజీ నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్ సార్ పౌరుషత్వంతో పిడికిలి బిగించి కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకురావడంలో ప్రధాన భూమిక పోషించిన వరంగల్ జిల్లా ప్రజానీకానికి నా ప్రత్యేక కృతజ్ఞతలు. నిన్న వరంగల్ జిల్లాకు వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి మెప్పు పొందేందుకు గాను వాస్తవాలను అవాస్తవాలుగా చిత్రీకరించిన వరంగల్ ఎంపీ కడియం కావ్య వ్యాఖ్యలకు మనందరం సమాధానం చెప్పకపోతే అన్యాయమే రాజ్యమేలుతుంది. నిజాలను, అబద్ధాలుగా మలచాలని చూసినా, అబద్ధాలను నిజాలుగా చేయాలనే ప్రయత్నం చేసినా చరిత్ర ఒప్పుకోదు గాక ఒప్పుకోదు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైద్య రంగానికి సరితూగేలా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మెడికల్ కాలేజీలు నిర్మించడమే కాకుండా వరంగల్ నడిబొడ్డున కార్పొరేట్‌ను తలదన్నేలా 24 అంతస్థులతో బహుళ ప్రజా దవాఖాన నిర్మాణం చేపట్టిన ఘనత బీఆర్ఎస్‌ది. శతాబ్ద కాలంలో జరగని అభివృద్ధిని, బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ద కాలంలోనే చేసి చూపెట్టి మాది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వం అని నిరూపించింది. మీ తండ్రి అయిన కడియం శ్రీహరి నాటి ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేసిన వ్యాఖ్యలను ఒకసారి గుర్తుచేసుకో. ప్రజాకవి కాళోజీ నారాయణరావు ధిక్కార స్వర నినాదంతోటే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని చెప్పడం లో ఎలాంటి సందేహం లేదు. ప్రజల ఐక్యతతో అందిపుచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం మరింత ప్రజ్వరిల్లాలని మన వరంగల్ ప్రత్యేక భూమిక పోషించింది. అందులో భాగంగానే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రణాళికలతో త్రినగరాన్ని సుందరీకరించుకున్నాం. ఎన్నో అంతర్జాతీయ పరిశ్రమలను వరంగల్ జిల్లాకు తీసుకువచ్చి, వరంగల్ ఖ్యాతిని ఖండాంతరాలకు పరిచయం చేసిన నేత కేసీఆర్. కానీ, కొందరు మిడిమిడి జ్ఞానంతో వాస్తవాలను, అవాస్తవాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. కానీ, చరిత్ర చెరిగిపోదు కదా? కాకతీయ రాజుల చరిత్రను తిరగరాసేలా.. ముందు తరాలకు భవిష్యత్తు రహదారిని పరిచేందుకు గాను కేసీఆర్ 'మిషన్ కాకతీయ' పేరుతో ప్రతి నీటి బిందువును ఒడిసిపట్టి రేగుముళ్లతో ఉన్న పొలాలను పచ్చని మాగాణిగా మలిచారు. నాడు ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాకవి కాళోజీ నారాయణరావు ను అణచివేయాలని, రాజకీయంగా ఎదగనీయకుండా చేయాలని శతవిధాలుగా ప్రయత్నించిన విషయం తెలిసిందే. అయితే ఆ పార్టీ నేడు నీతులు మాట్లాడుతుండటం నీచమైన రాజకీయ చర్యగా భావిస్తున్నా. కాళోజీ నామస్మరణ చేసే హక్కు కాంగ్రెస్ పార్టీకి ఏ మాత్రం లేదు. నాడు వ్యతిరేకించిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు భజనలు చేయడం చూస్తుంటే 'నవ్విపోదురుగాక నాకేటి సిగ్గు' అన్నట్టుగా ఉన్నది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం కాళో జీ నారాయణరావుకు ప్రత్యేక గుర్తింపు ఉండాలని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వ నేతృత్వంలోని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వరంగ ల్ జిల్లా ఎమ్మెల్యేలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేశారు. ఆ సమావేశంలో కాళోజీ కళాక్షేత్ర నిర్మాణానికి పూనుకోవాలని తీర్మానం చేశారు. అనుకున్నదే తడవుగా ప్రత్యేక జీవో ద్వారా నిధులను విడుదల చేసి నిర్మాణ పనుల ను వేగవంతం చేశారు. ఈ క్రమంలో కరోనా మహమ్మారి కారణంగా నిర్మాణ పనులు కొం చెం ఆలస్యమయ్యాయి. కానీ, కాంగ్రెస్ ప్రభు త్వం ఇప్పుడు చంకలు గుద్దుతూ మేమేదో చేశామన్నట్టు ఊకదంపుడు రాతలతో నిజాలను అబద్ధాలుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నది. చెరిపేస్తే చరిత్ర చెరిగిపోతుందా? నిజానిజాలేమిటో ప్రజలకూ తెలుసు. రాష్ట్రవ్యాప్తంగా చూసుకున్నట్టయితే వెలుగులు విరజిమ్మేలా.. కండ్లు మైమరిచేలా దశాబ్ద కాలంలో జరిగిన అభివృద్ధే తప్ప.. రాష్ట్రంలో గత ఏడాది కాలం గా జరిగిన అభివృద్ధి శూన్యం అనేది నూటికి నూరుపాళ్లు నిజం. నాటి ప్రభుత్వ ప్రగతి చక్రాలతో వరంగల్ జిల్లా వ్యాప్తంగా విద్య, వైద్యం, పర్యాటకం, సాంస్కృతిక, ఉపాధి అన్నిరంగా ల్లో కేసీఆర్ తనదైన ప్రత్యేక చొరవను చూపించారు. ఒక్క వరంగల్ జిల్లానే కాదు, రాష్ట్రం మొత్తం అభివృద్ధి పథంలో దూసుకుపోయిం ది. కానీ, నేడు రాష్ట్రంలో చీకట్లు అలుముకున్నాయి. దశాబ్ద కాలపు అభివృద్ధిపై కారుమబ్బులు కమ్ముకున్నాయి. రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చా క పచ్చగా ఉన్న ప్రాంతం ఒక్కసారిగా తీరు మారింది. ఇది నేనొక్కదాన్నే చెప్తున్న వాస్తవం కాదు, రాష్ట్ర పరిస్థితిని చూసిన ప్రజలందరూ ముక్తకంఠంతో ఘోషిస్తున్నది. రాష్ట్రానికి రెండో రాజధానిగా వరంగల్ జిల్లాకు ప్రాణం పోసిందే బీఆర్ఎస్ ప్రభుత్వం. హైదరాబాద్ అభివృద్ధికి ఏ మాత్రం తీసిపోకుండా వరంగల్‌కు అంతే ప్రాధాన్యం కల్పించింది తెలంగాణ తొలి ప్రభుత్వం. అభివృద్ధికి చిరునామాగా మారుస్తూ జాతీయ కంపెనీ మెగా టెక్స్‌టైల్ పార్కును సైతం తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు మెండుగా కల్పించిన ఘనత నాటి కేసీఆర్ ప్రభుత్వానిది. అభివృద్ధి పథాన దూసుకువెళ్తున్న తెలంగాణను అణగదొక్కాలని నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాడు ఆంధ్రా తొత్తులతో కలిసి కుట్రలు చేసిన విషయం తెలంగాణలోని ప్రతీ పౌరునికి తెలుసు. ఆ కుట్రలను ఛేదించి శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ప్రత్యేక ఖ్యాతిని గడించి యావత్ ప్రపంచాన్ని మనవైపు తిప్పుకునేలా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. నిరంత రం అభివృద్ధి మంత్రంతో, సంక్షేమ పథకాల తో, ప్రజారంజకమైన పరిపాలనను అంది స్తూ.. సబ్బండ వర్గాలను గుండెకు హత్తుకున్న చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఈ ప్రాంత బిడ్డ పీవీ నరసింహారావు దేశ ప్రధానిగా ఎన్నో సంస్కరణలతో దేశానికి వన్నె తెస్తే, ఢిల్లీలో తన చితికి కట్టెపుల్ల కూడా ఇవ్వని కాంగ్రెస్ పార్టీ పీవీ గురించి మాట్లాడటం మరీ విడ్డూరం. జాతీయ రహదారులకు, తెలంగాణ రాష్ట్ర అంతర్గత రోడ్లను అనుసంధానం చేస్తూ అభివృద్ధి చేసిన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. నిజాలను, అబద్ధాలుగా మలచాలని చూసినా, అబద్ధాలను నిజాలుగా చేయాలనే ప్రయత్నం చేసినా చరిత్ర ఒప్పుకోదు గాక ఒప్పుకోదు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ వైద్య రంగానికి సరితూగేలా వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా మెడికల్ కాలేజీలు నిర్మించడమే కాకుండా వరంగల్ నడిబొడ్డున కార్పొరేట్‌ను తలదన్నే లా 24 అంతస్థులతో బహుళ ప్రజా దవాఖాన నిర్మాణం చేపట్టిన ఘనత బీఆర్ఎస్‌ది. శతాబ్ద కాలంలో జరగని అభివృద్ధిని, బీఆర్ఎస్ ప్రభు త్వం దశాబ్ద కాలంలోనే చేసి చూపెట్టి మాది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అని నిరూపించింది. మీ తండ్రి అయిన కడియం శ్రీహరి నాటి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా చేసిన వ్యాఖ్యలను ఒకసారి గుర్తుచేసుకో. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాధనాన్ని దోచుకొని అధిష్ఠానానికి చేరవేయడమే తప్ప అంతకుమించిందేమీ ఉండదు. తెలంగాణ రాష్ట్రం నలువైపులా మరింత అభివృద్ధి సాధించాలంటే అదొక్క బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమని తెలుసుకో. మణిపూర్ లాంటి ఘటనలు రాష్ట్రంలో ఎన్నో చూస్తున్నాం. అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి కనువిప్పు కలగడం లేదు. ఢిల్లీకి డబ్బు ల మూటలు అప్పజెప్పడంతోనే ఆ పార్టీకి సరిపోతున్నది. అధికార జులుంతో, పోలీసు బలగాలతో గిరిజన తండాలపై దాడులు చేసిన చరిత్ర కాంగ్రెస్‌ది. గిరిజనులు తమ భూములను అప్పనంగా అప్పజెప్పాలని రైతులకు సంకెళ్లతో బేడీ లు వేసి, అమాయకులపై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన రాక్షస ప్రభుత్వం ఇది. ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యం అంటూ పోలీసు బలగాలతో చేస్తు న్న అరాచకాలను ప్రజలు గమనిస్తున్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వంగా కాంగ్రెస్ చరిత్రలో మిగిలిపోవడం ఖాయం.

# కాళన్న స్ఫూర్తి ఎక్కడ?



'పాలనాధికారం దుర్వినియోగం చేసే/ గుండాలకు నేను ద్రోహినే/ అన్యాయాన్నెదిరించడం/ నా జన్మహక్కు నా విధి' అన్న కాళోజీని గుర్తుచేసుకోవాల్సిన సందర్భం ఇది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ వారసత్వాన్ని చాటే నిర్మాణాలు చేపట్టారు. జిల్లాలకూ, ప్రాజెక్టులకు ఇంకా మరెన్నింటికో తెలంగాణ కీర్తి పతాకలు, స్ఫూర్తి ప్రతీకలుగా నిలిచిన మహానుభావుల పేర్లు పెట్టారు. కుమ్రంభీం, జయశంకర్‌సార్, కాళోజీ వంటి తెలంగాణ పోరాట పటిమకు, తెగువకు మారుపేరైన మహోన్నతుల పేర్లను నిత్య స్మరణీయాలుగా మార్చి నిజమైన నివాళి ఘటించారు. ఆ కోవలో రూపుదిద్దుకున్నదే వరంగల్‌లోని కాళో జీ కళాక్షేత్రం. ఏకశిలా నగరానికి సిగలో పువ్వులా సువిశాలమైన ప్రాంగణంలో మహా సభావేదిక నిర్మాణానికి కేసీఆర్ ప్రణాళికలు వేశారు. ఆ ప్రాంగణంలోనే కాళన్న నిలువెత్తు విగ్రహం చేయించారు. ప్రారంభోత్సవమే తరువాయి అన్న తరుణంలో సర్కారు మారింది. దాదాపుగా పూర్తయిన భవనానికి రంగులు, సున్నాలు వేసి అట్టహాసాలు చేస్తున్నది రేవంత్ ప్రభుత్వం. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వకుండానే ఇదివరక టి సర్కార్ పూర్తిచేసిన రిక్రూట్‌మెంట్‌తో నియామక పత్రాల పంపిణీ పేరిట హంగామా చేసి పేరు కొట్టేయాలని చూసినవాళ్ల నుంచి ఇంతకంటే ఏం ఆశించగలం? ఇంతకూ కాళోజీ పేరుతో ప్రచారం పొందాలని చూస్తున్న కాంగ్రెస్ పాలకుల్లో ఆయన స్ఫూర్తి కించిత్తు అయినా ఉన్నదా అనేది అసలు ప్రశ్న. ఏడాది కావస్తున్నా ఒక్కటంటే ఒక్కటి ప్రజానుకూల నిర్ణయం తీసుకున్నారా? ఒక్క మంచిపనికి శ్రీకారం చుట్టారా? అంతదాకా ఎందుకు, ఏ అస్తిత్వం కోసం కాళోజీ లాంటి మహానుభావులు కొట్లాడారో దానినైనా కాపాడుతున్నారా? తెలంగా ణ పొడే గిట్టని పరాయి పాలకుల ముందు మోకరిల్లుతున్నారు. నీటి హక్కులను కాటగలుపుతున్నారు. ఇదంతా చాలదన్నట్టుగా ఆనవాళ్లు చెరిపేస్తామని ఎగిరెగిరి పడుతున్నారు. కాళోజీ కళాక్షేత్రం కేసీఆర్ ఆనవాళ్లలో ఒకటి కాదా? ఆ మాటకు వస్తే తెలంగాణే కేసీఆర్ అతిపెద్ద ఆనవాలుగా చరిత్రలో నిలిచిపోయింది. చెరిపేస్తే చెరిగిపోవడానికి అది నీటిమీది రాతకాదు, సువర్ణాక్షరం. ఈర్ష్యాద్వేషాలతో రగిలిపోయే చేతగాని, అనుభవం లేని పాలకు లు రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తున్నరు. ప్రజాపాలన అంటూ ప్రజాకంట క పాలన తెచ్చారు. ప్రశ్నిస్తే కేసులు అరెస్టులంటూ వేధిస్తూ పోలీసు రాజ్యం చెలాయిస్తున్నారు. కాళోజీ బ్రతికి ఉంటే ఇవన్నీ సహించేవా రా? 'దోపిడీ చేసే ప్రాంతేతరులను దూరం దాకా తన్ని తరుముతం.. ప్రాంతం వాడే దోపిడీ చేస్తే ప్రాణంతోనే పాతర పెడతం' అని గర్జించాడు కదా. అంతేకాదు, తన పేరిట నిర్మించిన ప్రాంగణంలోనే పోలీ సు జులుం ప్రదర్శిస్తే ఊరుకునేవారా? 'హింస పాపమని యెంచు దేశమున హిట్లరత్వమింకెన్నాళ్లు?' అని ప్రశ్నించిన కాళోజీ నేడు రాష్ట్రాన్నే జైలుగా మార్చి ఎమర్జెన్సీ తరహా పాలన తెస్తే పోనీలే అని సరిపెట్టుకునేవారా? 'మరిచిపోకుండగ గురుతుంచుకోవాలె.. కాలంబు రాగానె కాటేసి తీరాలె' అని కాళన్న చెప్పింది ఈ తరహా పాలకుల గురించే అన్నది గుర్తుంచుకోవాలి.

# ఏకీకరణతో లక్ష్యం నెరవేరేనా?




దేశంలోని 43 గ్రామీణ బ్యాంకులను 28కి కుదించేందుకు గాను కేంద్రం నిర్ణయం తీసుకున్నది. ఈ నెల 4న గ్రామీణ బ్యాంక్ చైర్మన్లకు, వాటి స్పాన్సర్ బ్యాంక్‌ల ఎండీలకు ఈ విషయాన్ని లేఖ ద్వారా తెలియజేసింది. ఒక రాష్ట్రానికి ఒకే గ్రామీణ బ్యాంక్ అనేది ఈ విలీనానికి ప్రధాన ప్రాతిపదిక. ఈ ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా ఈ ప్రక్రియ పూర్తికావచ్చు. ఇదే జరిగితే తెలంగాణ రాష్ట్రం మొత్తానికి ఒకే గ్రామీణ బ్యాంక్ ఏర్పడుతుంది. దాని పేరు 'తెలంగాణ రాష్ట్ర గ్రామీణ బ్యాంక్' అని ఉంటుంది. దేశవ్యాప్తంగా రాష్ట్రం పేరుతో గ్రామీణ బ్యాంక్‌ల పేర్లు మారిపోయాయి. ప్రస్తుతం తెలంగాణలో రెండు గ్రామీణ బ్యాంక్‌లు పనిచేస్తున్నాయి. 18 జిల్లాల్లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్, మిగతా 15 జిల్లాలకు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ సేవలందిస్తున్నాయి. ఈ రెండింటికి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ బ్యాంక్‌గా వ్యవహరిస్తున్నది. వాణిజ్య బ్యాంకుల జాతీయీకరణ తర్వా త కూడా అవి గ్రామాల్లో తమ శాఖల ను తెరవడానికి ముందుకురాలేదు. స్థాయికి తగ్గ వ్యాపారం లభించక ఇప్పటికే తమ గ్రామీణ శాఖలు నష్టాల్లో ఉన్నాయని కేంద్రానికి అవి మొర పెట్టుకున్నాయి. చివరికి ఆనాటి ఇందిరా గాంధీ ప్రభుత్వం ఆర్బీఐ మాజీ గవర్నర్ నరసింహన్ ఆధ్వర్యంలో ఒక కమిటీ వేసింది. ఆ కమిటీ సూచనల ప్రకారం తక్కువ ఖర్చుతో 'వాణిజ్య బ్యాంకు విధానాలు, గ్రామీణ ప్రజల అవసరాలు' కలిసే రీతిలో గ్రామీణ బ్యాంక్‌ల రూపకల్పన జరిగింది. గ్రామీణ బ్యాంక్ మూలధనంలో 50 శాతం కేంద్ర ప్రభుత్వం, 35 శాతం స్పాన్సర్ బ్యాంక్, 15 శాతం రాష్ట్ర ప్రభుత్వం వాటాలుంటాయి. అలా బాధ్యతలు, లాభనష్టాలు మోసేందుకు మూడింటి భాగస్వామ్యం అవసరమైంది. 1975లో ప్రథమ గ్రామీణ బ్యాంక్ యూపీలోని మొరాదాబాద్‌లో ఏర్పడింది. 1976లో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల చట్టం వచ్చింది. అలా పదేండ్ల కాలంలో దేశవ్యాప్తంగా 196 గ్రామీణ బ్యాంక్‌లు విస్తరించాయి. బ్యాంక్‌ల వ్యాపార లక్ష్యం ఆర్థిక లాభం కాగా, గ్రామీణ బ్యాంక్‌ల లక్ష్యం మాత్రం సామాజిక లాభంగా ప్రభుత్వం గుర్తించింది. వాటి నష్టాలను నష్టాలుగా భావించలేదు. రైతులకు, గ్రామీణులకు అవి అందిస్తున్న ఆర్థిక సేవలనే లాభాలుగా పరిగణించింది. అయితే, 1991లో దేశంలో ఆర్థిక సంస్కరణల రాకతో ప్రభుత్వరంగ సంస్థలపై కేంద్ర దృక్కోణం మారిపోయింది. నష్టా ల్లో ఉన్నవి కూడా లాభాల బాట పట్టక తప్పదు. అప్పటికే గ్రామీణ భారతంలో ప్రధాన పరపతి సంస్థగా వేళ్లూనుకున్న గ్రామీణ బ్యాంక్‌ల నిర్వహణ ఖర్చులను తగ్గించాలనుకున్నది. అలా 2004-05లో మొదలైన వీటి సంఖ్య తగ్గింపు ప్రక్రియ దశలవారీగా సాగి 2020-21 నాటికి 196 నుంచి 43కు చేరింది. ఒక రాష్ట్రంలో ఒక స్పాన్సర్ బ్యాంక్‌కు ఒకే గ్రామీణ బ్యాంకు ఉండాలనే నిబంధనతో ఉమ్మడి ఏపీలో ఉన్న 16 గ్రామీణ బ్యాంకులు 6గా మారాయి. తెలంగాణ విషయానికి వస్తే స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ అధీనంలో కరీంనగర్ జిల్లాకు చెందిన శాతవాహన గ్రామీణ బ్యాంక్, నిజామాబాద్ జిల్లాలోని శ్రీరామ గ్రామీణ బ్యాంక్, ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని శ్రీ సరస్వతి గ్రామీణ బ్యాంక్, రంగారెడ్డి జిల్లా గోల్కొండ గ్రామీణ బ్యాంక్ ఉండేవి. విలీన ప్రక్రియలో భాగంగా మార్చి 2006లో ఈ 4 గ్రామీ ణ బ్యాంక్‌లు కలిసి దక్కన్ గ్రామీణ బ్యాంకు ఏర్పడింది. ఆ తర్వాత హైదరాబాద్ జిల్లాను కూడా ఇం దులో కలిపారు.

# ఎంఎస్ఎంఈలకు మరింత చేయూత



సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) ఎగుమతులకు మరింత చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సంస్థలు ఏదైనా కొత్త దేశం లేదా కొత్త ఎగుమతిదారులకు తమ... ఈయూతో త్వరలోనే ఎఫ్‌టీఏ : కేంద్ర మంత్రి పీయూష్ గోయెల్

బెర్న్ (స్విట్జర్లాండ్): సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) ఎగుమతులకు మరింత చేయూత ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఈ సంస్థలు ఏదైనా కొత్త దేశం లేదా కొత్త ఎగుమతిదారులకు తమ ఉత్పత్తులు ఎగుమతి చేయాలంటే అందుకు అయ్యే పూర్తి రిజిస్ట్రేషన్ చార్జీలు భరించాలని యోచిస్తోంది. ప్రస్తుతం స్విట్జర్లాండ్ పర్యటలో ఉన్న కేంద్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి పీయూష్ గోయెల్ ఈ విషయం వెల్లడించారు. ఇందుకోసం ప్రత్యేక పథకాన్ని తీసుకువస్తామన్నారు. ఈ పథకం ఎగుమతుల ప్రోత్సాహక మిషన్ (ఈపీఎం)లో భాగంగా ఉంటుందన్నారు. ఎగుమతుల రంగంలో ఉన్న దేశీయ కంపెనీలు విలువ జోడింపు, తమ బ్రాండ్ల ప్రచారంపై దృష్టి పెట్టాలని గోయెల్ కోరారు. ఈయూతో వాణిజ్య ఒప్పందం: స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టీఏ) కోసం యూరోపియన్ యూనియన్ దేశాలతో జరుగుతున్న చర్చలు ఏడాది లేదా ఏడాదిన్నరలో ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని గోయెల్ తెలిపారు. ఈ ఒప్పందం అమల్లోకి వస్తే భారత-ఈయూ వాణిజ్యం ఆటుపోట్లు లేకుండా స్థిరంగా వృద్ధి సాధిస్తుందన్నారు. బ్రిటన్, యూఏఈలతో కుదుర్చుకున్న తరహాలోనే ఇతర దేశాలతోనూ ఎఫ్‌టీఏలు కుదుర్చుకునేందుకు చర్చలు జరుపుతున్నట్టు వెల్లడించారు. భారత్‌లో పెద్దఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు స్విట్జర్లాండ్ కంపెనీలు ముందుకు రావాలని కోరారు. ఇందుకోసం ప్రత్యేక పారిశ్రామిక క్లస్టర్లు ఏర్పాటు చేసేందుకూ సిద్ధంగా ఉన్నట్టు తెలిపారు.ఎంఎస్ఎంఈలకు మరింత చేయూత

## ఖర్చే లేకుండా బ్యాంకు ఖాతా..
# ఆ సర్వీసులన్నీ ఫ్రీ..!




భారతదేశంలో బ్యాంకింగ్ రంగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. దేశంలో జనాభా సంఖ్యకు అనుగుణంగా బ్యాంకుల్లో ఖాతాలు ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే నగదు బదిలీ సంక్షేమ పథకాలు కూడా బ్యాంకుల ద్వారా అందిస్తున్నాయి. అయితే బ్యాంకు ఖాతా నిర్వహణ అనేది ఖర్చుతో కూడకున్నది. అయితే ఎలాంటి ఖర్చు లేకుండా బ్యాంకు ఖాతా ఎలా పొందాలో? తెలుసుకుందాం. బ్యాంక్ ఖాతాలో కనీస బ్యాలెన్స్ నిర్వహించకపోతే జరిమానా విధించడం అనేది పరిపాటిగా మారింది. అయితే జీరో-బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతా తీసుకుంటే ఎలాంటి జరిమానాలు ఉండవని నిపుణులు చెబుతున్నారు. జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతా మీ ఖాతాను ఎటువంటి తప్పనిసరి కనీస బ్యాలెన్స్ లేకుండా ఎటువంటి జరిమానా రుసుము లేకుండా నిర్వహించడానికి మిమ్మల్ని అనుమతిస్తుందని వివరిస్తున్నారు. ఈ ఖాతాలు ఉచిత డెబిట్ కార్డులతో పాటు ఉపసంహరణలు, మొబైల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ మరియు ఆన్‌లైన్ డబ్బు బదిలీలు వంటి ముఖ్యమైన బ్యాంకింగ్ ప్రయోజనాలను అందిస్తాయని పేర్కొంటున్నారు. ఖాతాలో కనీస నగదు లేకపోయినా సాధారణ పొదుపు ఖాతాలు అందించే సేవలను ఆశ్వాదించవచ్చు. ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం ఇలాంటి ఖాతాలను అధికారికంగా బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలు అని పిలుస్తారు. భారతదేశంలోని అనేక అగ్ర బ్యాంకులు ఈ ఖాతాలను అందిస్తున్నాయి. అయితే ఈ ఖాతాల పరిమితుల గురించి తెలుసుకోవడం ముఖ్యం. చాలా బ్యాంకులు పరిమిత సంఖ్యలో ఉచిత లావాదేవీలను అనుమతిస్తాయి. సాధారణంగా నెలలో నాలుగు వరకు ఉండవచ్చు. ఈ పరిమితిని దాటిన తర్వాత బ్యాంక్ మీ జీరో బ్యాలెన్స్ ఖాతాను సాధారణ పొదుపు ఖాతాగా మార్చవచ్చు. దీనికి కనీస బ్యాలెన్స్‌ను నిర్వహించడం అవసరం అవతుంది.

### స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతా

ఏటీటం ద్వారా లేదా బ్యాంకు శాఖలో ఉచితంగా నగదు ఉపసంహరణలు చేయవచ్చు. నెఫ్ట్, ఆర్టీజీఎస్ వంటి ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాల ద్వారా డబ్బును స్వీకరించడానికి ఎలాంటి ఛార్జీలు వర్తించవు. ప్రాథమిక రూపే ఏటీటం -కమ్-డెబిట్ కార్డ్ ఉచితంగా అందిస్తారు. వార్షిక నిర్వహణ రుసుము ఉండదు. ఖాతాల్లో గరిష్టంగా అనుమతించదగిన బ్యాలెన్స్ రూ. 50,000 వరకు ఉంటుంది. నెలకు నాలుగు ఉపసంహరణలు మాత్రమే అనుమతి ఉంటుంది.

### ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఫ్యూచర్ ఫస్ట్ సేవింగ్స్ ఖాతా

భారతదేశంలోని ఎంపిక చేసిన ప్రముఖ సంస్థల నుంచి గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు అందుబాటులో ఉంది. ఉచిత నిధుల బదిలీలు, నెఫ్ట్, ఆర్టీజీఎస్, ఐఎంపీఎస్, ఏటీటం వినియోగం, నగదు డిపాజిట్లు/ఉపసంహరణలు వంటి సేవలు అందుబాటులో ఉన్నాయి. అన్ని బ్యాంకుల్లో అపరిమిత ఏటీఎం లావాదేవీలు చేయవచ్చు. ఆహారం, ప్రయాణం, షాపింగ్‌పై ప్రత్యేకమైన డీల్‌లను అందించే వీసా సిగ్నేచర్ డెబిట్ కార్డ్‌తో వస్తుంది. 35 లక్షల వ్యక్తిగత ప్రమాద కవర్ మరియు 1 కోటి రూపాయల విమాన ప్రమాద బీమాను అందిస్తుంది.

### హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు

బేసిక్ ఖాతా దర్వా సేఫ్ డిపాజిట్ లాకర్ సౌకర్యాన్ని పొందే అవకాశం. ఫ్రీ పాస్‌బుక్ సర్వీసుతో పాటు ఏటీఎంలలో ఉచిత నగదు డిపాజిట్లతో పాటు విత్‌డ్రా సేవలు రుపే డెబిట్ కార్డు సేవలు నెలకు 4 వరకు ఉచిత ఉపసంహరణలు, వీటిలో ఏటీఎం లావాదేవీలు, ఆర్టీజీఎస్, నెఫ్ట్, ఐఎంపీఎస్, బ్రాంచ్ ఉపసంహరణలు, నిధుల బదిలీలు, స్టాండింగ్ సూచనలు, ఈఎంఐలు, పీఓఎస్ చెల్లింపులు ఉన్నాయి.

### యాక్సిస్ బ్యాంక్ బేసిక్ సేవింగ్స్ ఖాతా

రూపే డెబిట్ కార్డ్ ఉచితంగా జారీ చేస్తారు. రోజువారీ ఏటీఎం విత్‌డ్రా పరిమితి రూ. 40,000, షాపింగ్ పరిమితి రూ. 1,00,000గా ఉంది. ఉచిత పాస్‌బుక్, నెలవారీ ఇ-స్టేట్‌మెంట్‌లు, ఎస్ఎంఎస్ అలెర్ట్స్ మీకు అనుకూలమైన సమయంలో ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ సేవలను ఆశ్వాదించవచ్చు. అలాగే నగదు డిపాజిట్లపై ఎటువంటి ఛార్జీలు ఉండవు.

## ఐటీ రిటర్న్స్ దాఖలు చేయలేదా?
# ఆ నష్టాలు తప్పవంతే..!




దేశాభివృద్ధికి ఆదాయపు పన్ను చెల్లింపులు చాలా కీలకం. ఇది ప్రభుత్వానికి ప్రాథమిక ఆదాయ వనరుగా ఉంటుంది. ఈ నిధులను జీతాలు, సంక్షేమ కార్యక్రమాలు, ప్రభుత్వ ప్రాజెక్టులు, రక్షణ, ఇతర ప్రయోజనాల కోసం చెల్లించడానికి ఉపయోగిస్తారు. ప్రతి పన్ను విధించదగిన సంస్థ ప్రభుత్వానికి తన బకాయిలను చెల్లిస్తుందని నిర్ధారించుకోవడానికి పన్ను చెల్లింపుదారులు పన్ను మొత్తంతో పాటు ఆదాయపు పన్ను రిటర్న్‌లను (ఐటీఆర్) దాఖలు చేయాలి. అయితే ఐటీఆర్ అంటే ఏమిటి? ఇచ్చిన వ్యవధిలోపు ఒక వ్యక్తి దానిని దాఖలు చేయకపోతే ఏమి అవుతుందో? ఓ సారి తెలుసుకుందాం. ఆదాయపు పన్ను రిటర్న్ లేదా ఐటీఆర్ అనేది ఒక నిర్దిష్ట ఆర్థిక సంవత్సరానికి మీ స్థూల పన్ను విధించదగిన ఆదాయాన్ని చూపించే ఫారమ్. పన్ను చెల్లింపుదారులు తమ ఆదాయం, తగ్గింపులు, మినహాయింపులు చెల్లించిన పన్నులను అధికారికంగా వెల్లడించడానికి ఈ ఫారమ్‌ను ఉపయోగిస్తారు. ఫలితంగా ఇది ఇచ్చిన ఆర్థిక సంవత్సరానికి మీ నికర ఆదాయ పన్ను బాధ్యతను నిర్ణయిస్తుంది. పన్ను ఆడిట్‌కు బాధ్యత వహించని వ్యక్తుల కోసం ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడానికి గడువు తేదీ తదుపరి ఆర్థిక సంవత్సరం జూలై 31గా ఉంటుంది. అయితే ఈ గడువు తేదీలోపు మీ ఐటీఆర్‌ను దాఖలు చేయకపోతే, సెక్షన్ 234 ఎఫ్ కింద మీకు రూ. 5,000 ఆలస్య రుసుము విధించే అవకాశం ఉంటుంది. అయితే మీ వార్షిక ఆదాయం రూ. 5 లక్షల కంటే తక్కువ ఉంటే ఆలస్య ఖర్చులు రూ. 1000 కి పరిమితం చేశారు. సెక్షన్ 234ఏ ప్రకారం, మీరు పన్నులు చెల్లించకపోతే మీరు బకాయి ఉన్న పన్ను మొత్తంపై ప్రతి నెలా 1 శాతం వడ్డీని చెల్లించాల్సి ఉంటుంది. ఈ వడ్డీని మీరు సంబంధిత ఆర్థిక సంవత్సరానికి రిటర్న్ దాఖలు చేసిన రోజు నుండి గడువు తేదీ వరకు లెక్కిస్తారు. రూ. 25,000 దాటిన ఆదాయపు పన్ను బకాయిదారులకు కనీసం 6 నెలలు నుండి 7 సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష, అలాగే జరిమానా విధించవచ్చు. రూ. 25,000 కంటే తక్కువ ఉంటే కనీసం మూడు నెలలు, గరిష్టంగా రెండు సంవత్సరాల వరకు కఠిన జైలు శిక్ష, అలాగే జరిమానా విధించవచ్చు. మీరు గడువు తేదీకి ముందు లేదా గడువు తేదీలోపు మీ ఆదాయపు పన్ను రిటర్న్‌ను దాఖలు చేస్తే మీరు నష్టాలను తదుపరి సంవత్సరాలకు బదిలీ చేయడానికి అనుమతి ఇస్తారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి కొత్త పన్ను విధానం కింద ప్రతిపాదిత ఆదాయపు పన్ను స్లాబ్‌లను సవరించారు. రూ. 0- రూ. 4 లక్షలు నిల్ టాక్స్, రూ. 4 లక్షలు నుంచి రూ. 8 లక్షలు 5 శాతం, రూ. 8 లక్షలు నుంచి రూ. 12 లక్షలు 10 శాతం, రూ. 12 లక్షలు నుంచి రూ. 16 లక్షలు 15 శాతం, రూ. 16 లక్షలు నుంచి రూ. 20 లక్షలు 20 శాతం, రూ. 20 లక్షలు నుంచి రూ. 24 లక్షలు 25 శాతం, రూ. 24 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ 30 శాతంగా ఉంది.

## ప్రపంచంలో రెండవ అతిపెద్ద బంగారు కేంద్రమైన
# దుబాయ్‌కి గోల్డ్ ఎక్కడి నుంచి వస్తుంది?



దుబాయ్ బంగారం కొనుగోలుకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ మీరు గోల్డ్ సౌక్, గోల్డ్ అండ్ డైమండ్ పార్క్, దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బంగారు ఆభరణాలు, బార్‌లను కొనుగోలు చేయవచ్చు. దుబాయ్‌లో బంగారం చౌకగా ఉండటానికి కారణం పన్ను రహిత కొనుగోళ్లు.. దుబాయ్ అద్భుతమైన బంగారు మార్కెట్లు దాని ప్రపంచ ఆర్థిక రంగానికి ప్రత్యేక గుర్తింపు ఉంది. దుబాయ్‌కి బంగారం విషయంలో అంతర్జాతీయంగా గుర్తింపు ఉంది. దుబాయ్ ఆధారిత యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ప్రపంచంలోనే అతిపెద్ద, అతి ముఖ్యమైన భౌతిక బంగారు వ్యాపార కేంద్రాలలో ఒకటిగా ఎదిగింది.

### బంగారు దిగుమతులకు ఆఫ్రికా గుండెకాయ:

దుబాయ్ బంగారు సరఫరాలో ఆఫ్రికా అత్యంత ముఖ్యమైన ప్రాంతం. 2023లో అనేక ఆఫ్రికన్ దేశాలు కి ప్రధాన బంగారు ఎగుమతిదారులుగా నిలుస్తున్నాయి. ముఖ్యంగా మాలి, ఘనా, గినియా, సూడాన్, దక్షిణాఫ్రికా. ఈ దేశాలు బంగారు నిల్వలతో సమృద్ధిగా ఉన్నాయి. మైనింగ్ వాటిలో చాలా వాటికి కీలకమైన ఆర్థిక స్తంభంగా ఉంది. మాలి, గానా వేగంగా విస్తరిస్తున్న మైనింగ్ రంగాలకు ప్రత్యేకంగా నిలిచాయి. ఈ దేశాలతో బలమైన వాణిజ్య సంబంధాలను ఏర్పర్చుకుంది. బంగారం దిగుమతిని లాజిస్టిక్‌గా సమర్థవంతంగా, వాణిజ్యపరంగా లాభదాయకంగా మార్చింది. గానా నైజీరియా డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో సౌత్‌ఆఫ్రికా ఈ దేశాల్లో భారీగా బంగారం తవ్వకాలు జరుగుతాయి. అనధికారిక మార్గాల ద్వారా కూడా బంగారం దుబాయ్‌కి చేరుతుంటుంది. ఇక రష్యా బంగారం ఉత్పత్తిలో ప్రపంచంలో ముందు వరుసలో ఉంది. దుబాయ్‌లోకి ప్రవేశించిన తర్వాత ఈ ఆఫ్రికన్ బంగారంలో ఎక్కువ భాగం భారతదేశం, చైనా వంటి ప్రధాన వినియోగదారు మార్కెట్లకు తిరిగి ఎగుమతి చేస్తుంది. ఆఫ్రికా ప్రాముఖ్యతకు కారణాలు స్పష్టంగా ఉన్నాయి. విస్తారమైన ఖనిజ వనరులు, విస్తరిస్తున్న మైనింగ్ మౌలిక సదుపాయాలు, దుబాయ్ ఆఫ్రికాలోని ఉత్పత్తిదారులకు, ఆసియాలోని వినియోగదారులకు మధ్య కీలకమైన రవాణా కేంద్రంగా పనిచేయడానికి అనుమతించే వ్యూహాత్మక వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. ఇంకా దుబాయ్ బంగారం కొనుగోలుకు ప్రసిద్ధి చెందింది. ఇక్కడ మీరు గోల్డ్ సౌక్, గోల్డ్ అండ్ డైమండ్ పార్క్, దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం నుండి బంగారు ఆభరణాలు, బార్‌లను కొనుగోలు చేయవచ్చు. దుబాయ్‌లో బంగారం చౌకగా ఉండటానికి కారణం పన్ను రహిత కొనుగోళ్లు. దిగుమతి సుంకాలు లేకపోవడం, బలమైన బంగారు వాణిజ్య కేంద్రం అని బ్యాంక్‌బజార్ నివేదిస్తుంది.

### టర్కీ, స్విట్జర్లాండ్: శుద్ధి, రవాణా కేంద్రాలు

దుబాయ్ బంగారు పర్యావరణ వ్యవస్థలో టర్కీ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అయితే ప్రధానంగా ఉత్పత్తిదారుగా కాదు. ఇది బంగారం శుద్ధి, ట్రాన్స్‌షిప్‌మెంట్ కేంద్రంగా పనిచేస్తుంది. మధ్య ఆసియా ఆఫ్రికా నుండి దుబాయ్‌కు మళ్లించే ముందు స్వీకరిస్తుంది. 2023లో టర్కీ యుఎఇకి గణనీయమైన బంగారు ఎగుమతిదారుగా ఉంది. ఇది ప్రపంచ బంగారు విలువ సరఫరాలో తూర్పు, పశ్చిమాల మధ్య లాజిస్టికల్, భౌగోళిక రాజకీయ వారధిగా దాని పాత్రను ప్రతిబింబిస్తుంది. టర్కీ బాగా స్థిరపడిన శుద్ధి రంగం, యూరప్, ఆసియా, మధ్యప్రాచ్యాలను కలిపే ప్రవేశ ద్వారంగా దాని భౌగోళిక స్థానం కారణంగా టర్కీతో దుబాయ్ సంబంధాలు బలపడ్డాయి. స్విట్జర్లాండ్ బంగారు ఉత్పత్తికి ప్రసిద్ధి చెందకపోయినా ప్రపంచ రిఫైలింగ్ రంగంలోఆధిపత్యం చెలాయిస్తుంది. ఇది ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన బంగారు శుద్ధి కర్మాగారాలకు నిలయంగా ఉంది. ప్రపంచవ్యాప్తంగా బంగారాన్ని దాని స్వచ్ఛమైన రూపాల్లోకి ప్రాసెస్ చేయడానికి బాధ్యత వహిస్తుంది. దుబాయ్‌కు రవాణా చేయబడిన స్విస్-శుద్ధి చేసిన బంగారంలో ఎక్కువ భాగం ఆభరణాల తయారీ, పెట్టుబడి-గ్రేడ్ బులియన్, పారిశ్రామిక అనువర్తనాలకు సిద్ధంగా ఉంటుంది. ఈ శుద్ధి ప్రక్రియ లోహానికి గణనీయమైన విలువను జోడిస్తుంది. దుబాయ్ హై-ఎండ్ వాణిజ్య, రిటైల్ మార్కెట్లలో స్విస్ బంగారాన్ని ప్రత్యేకంగా ఆకర్షణీయంగా చేస్తుంది. దుబాయ్, స్విట్జర్లాండ్ మధ్య సంబంధం విస్తృత బంగారు సరఫరాలో ఒక ముఖ్యమైన భాగం. ఇది అధిక-నాణ్యత, శుద్ధి చేసిన బంగారం ఎమిరేట్‌లోకి వస్తుంది.

### రష్యా ఆంక్షల మధ్య పెరుగుతున్న బంగారం సరఫరా:

ఇటీవలి సంవత్సరాలలో ఉక్రెయిన్ వివాదం తరువాత పాశ్చాత్య ఆంక్షలకు రష్యా దుబాయ్‌కు బంగారం ఎగుమతులను వేగంగా పెంచింది. యూరప్, ఉత్తర అమెరికాలోని సాంప్రదాయ మార్కెట్లకు లిమిటెడ్ యాక్సెస్‌తో రష్యా తూర్పు వైపు తిరిగింది. వాణిజ్య మార్గాల ద్వారా వెళ్ళే రష్యన్ బంగారం పెరుగుతున్న పరిమాణం భౌగోళిక రాజకీయ పునర్వ్యవస్థీకరణలు ప్రపంచ బంగారు వాణిజ్యాన్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో వివరిస్తుంది.

### వాణిజ్య ఒప్పందాలు, కొత్త కారిడార్లు:

వాణిజ్య ఒప్పందాలు కూడా పెద్ద పాత్ర పోషించాయి. భారతదేశంతో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం ఆధారిత బంగారంపై సుంకాలను తగ్గించడానికి అనుమతిస్తుంది. భారతదేశం ఇప్పుడు నుండి 160 టన్నుల వరకు బంగారాన్ని సరైన ధరలకు దిగుమతి చేసుకోవడానికి అనుమతి ఉంది. ఇంతలో బ్రిక్స్ దేశాల పెరుగుదల ముఖ్యంగా సౌదీ అరేబియా వంటి కొత్త దేశాలతో అంటే ప్రపంచ బంగారు వ్యాపారం సాంప్రదాయ పాశ్చాత్య కేంద్రాలను దాటవేసే కొత్త కారిడార్లను ఏర్పరుస్తుంది. స్విట్జర్లాండ్‌లో బంగారాన్ని శుద్ధి చేసి, దుబాయ్‌కి ఎగుమతి చేస్తారు. ఇది రిఫైనింగ్ హబ్‌గా పేరొందింది. ఇంగ్లాండ్ / యూకే లండన్ గోల్డ్ మార్కెట్ ద్వారా శుద్ధి చేసిన బంగారం పంపిణీ చేస్తారు. దుబాయ్‌కు ఇంత బంగారం ఎందుకు వస్తుంది? తక్కువ రెగ్యులేషన్ సులభమైన దిగుమతి విధానాలు నగదు లావాదేవీలకు అనుకూలత వెయ్యికంటే ఎక్కువ బంగారు వ్యాపార సంస్థలు ధరల లోటుపాట్లు లేకపోవడం

# మీరు రైలు లేదా కోచ్‌ను బుక్ చేసుకోవాలనుకుంటున్నారా? ఇలా చేయండి



రైలు బోగిని ఎప్పుడు పడితే అప్పుడు బుక్ చేసుకోవడానికి కుదరదు. మీ ప్రయాణ తేదీకి 6 నెలలు ముందే రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. కొన్నిసార్లు నెలరోజుల ముందు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అయితే రైలు బోగి బుక్ చేసుకునే సమయంలో.. చాలా మంది వివాహాలు, ఇతర టూర్లకు వెళ్లే ముందు అందరికి కలిసి ఒకే వాహనం మాట్లాడుకుని వెళ్తారు. అందరు ఒకే గ్రూపుగా ప్రయాణం చేయడం వల్ల ఒకే వాహనం అద్దెకు తీసుకుని వెళ్తుంటారు. ఇక రైలు ప్రయాణం విషయానికొస్తే కొందరు గ్రూప్‌గా వెళ్లినా విడివిడిగా రైలు టికెట్ బుకింగ్ చేసుకుని వెళ్తారు. ఇలా విడివిడిగా టికెట్స్ బుకింగ్ చేసుకోవడం వల్ల అందరికి ఒకే బోగిలో సీటు వచ్చే అవకాశం ఉండదు. ఒక్కోచోట సీటు రిజర్వ్ అవుతాయి. కానీ గ్రూప్‌గా కలిసి టికెట్లు బుక్ చేసుకుని అందరికి ఒకే బోగిలో సీటు దొరిగే అవకాశాలు ఉంటాయి. లేదా రైలు బోగిని మొత్తం బుక్ చేసుకుంటే మరి మంచిది. మరి చాలా మంది ఉంటే ఒకేసారి బోగిని బుక్ చేసుకోవడం తెలియకపోవచ్చు. గ్రూప్ టికెట్ బుకింగ్ ఎలా బుక్ చేసుకోవాలో, దాని నియమ నిబంధనలు ఏంటో తెలుసుకుందాం..

### గ్రూప్ టికెట్ బుకింగ్ ఇలా?

ముందుగా మీరు వెబ్ సైట్‌కి వెళ్లాలి. అక్కడ మీ యూజర్ నేమ్, పాస్ వర్డ్‌తో లాగిన్ కావాల్సి ఉంటుంది. అందులో మీరు మొత్తం రైలును బుక్ చేసుకోవాలనుకుంటున్నారో లేదా కోచ్ ను బుక్ చేసుకోవాలనుకుంటున్నారో అనే ఆప్షన్ కనిపిస్తుంది. అక్కడ మీ అవసరాన్ని బట్టి ఎంచుకోండి. అలాగే ప్రయాణ తేదీ? ఏ స్టేషన్‌లో ఎక్కాలని అనుకుంటున్నారు? ఏ స్టేషన్‌లో దిగాలనుకుంటున్నారో ఆప్షన్ ఎంచుకోవాల్సి ఉంటుంది. అలాగే ప్రయాణికుల సంఖ్యను నమోదు చేయాల్సి ఉంటుంది. ఏసీ కోచ్ కావాలా నాన్ ఏసీ కోచ్ కావాలో కూడా ఎంపిక చేసుకోవాలి. తర్వాత రిఫరెన్స్ నెంబర్ కనిపిస్తుంది. దాని సాయంతో ఆరు రోజుల్లోపు రిజిస్ట్రేషన్ మొత్తాన్ని చెల్లించాలి. చెల్లింపు పూర్తయ్యాక మీ బుకింగ్ నిర్ధారిస్తూ ఒక ఎఫ్‌టీఆర్ నెంబర్ వస్తుంది. అప్పుడు మీ బుకింగ్ కన్ఫర్మ్ అయినట్లు మెసేజ్ వస్తుంది.

### ఎంత చెల్లించాలి?

ఏడు రోజుల టూర్ కోసం మీరు ఒక కోచ్‌ను బుక్ చేసుకుంటే రిజిస్ట్రేషన్‌కు 50,000 ఖర్చు పెట్టాలి. అలాగే 18 కోచులు ఉన్న మొత్తం రైలునో బుకింగ్ బుక్ చేసుకోవాలంటే వారం రోజులకు దాదాపు రూ.9 లక్షల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రైలు కోచ్‌లు 18కి మించి ఉంటే ఒక్కొక్క కోచ్ కు 50 వేల రూపాయలు అదనంగా చెల్లించాల్సి ఉంటుంది. 18 కంటే తక్కువ కోచ్ లు ఉన్న రైలు బోగిని ఎంచుకుంటే కూడా దానికి రూ.9 లక్షల వరకు కట్టాల్సి ఉంటుంది. ప్రస్తుతం గ్రూప్ టికెట్ బుకింగ్‌లో భాగంగా 50 నుండి 100 మంది వరకే %×=ఙుజ% అనుమతి ఇస్తుంది. దీనికి తగిన పత్రాలు సమర్పించాల్సి ఉంటుందని గుర్తించుకోండి. అయితే ఇంకో విషయం ఏంటంటే రైలు బోగిని ఎప్పుడు పడితే అప్పుడు బుక్ చేసుకోవడానికి కుదరదు. మీ ప్రయాణ తేదీకి 6 నెలలు ముందే రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. కొన్నిసార్లు నెలరోజుల ముందు కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. అయితే రైలు బోగి బుక్ చేసుకునే సమయంలో ఛార్జీలు కూడా మారవచ్చని గమనించండి.

# పొదుపుతో ఉన్నత భవిష్యత్‌కు మలుపు.. విద్యార్థి దశ నుంచి పాటించాల్సిందే..!

పెరుగుతున్న ఖర్చులు, అవసరాల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ పొదుపు బాట పట్టాలని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మెరుగైన ఆర్థిక భవిష్యత్ కోసం కచ్చితంగా ప్రతి ఒక్కరూ వీలైనంత మేరకు పొదుపు చేయాలన సూచిస్తున్నారు. అలాగే విద్యార్థి దశ నుంచే పొదుపు మార్గంలో పయనించాలని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థి దశ నుంచే సొమ్ము ఎలా పొదుపు చేయాలో? ఓ సారి తెలుసుకుందాం. విద్యార్థులకు ఆర్థిక నిర్వహణ అనేది చాలా కష్టతరమైన విషయం. పరిమిత ఆదాయం, స్థిరమైన ఖర్చులు, ఖర్చు చేయాలనే కోరిక వంటి వాటితో పొదుపు చాలా కష్టం అవుతుంది. అయితే ఆన్‌లైన్ సాధనాలు, కొన్ని తెలివైన ఎంపికల సహాయంతో పొదుపు అలవాట్లను పెంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. విద్యార్థులు తమ ఆన్‌లైన్ పొదుపు ప్రయాణాన్ని ప్రారంభించడానికి తెలిపే చిట్కాలను తెలుసుకుందాం.

### ఇంట్లోనే తినడం

క్రమం తప్పకుండా బయట తినడం వల్ల మీరు అనుకున్న దానికంటే వేగంగా మీ బడ్జెట్ ఖర్చవుతుంది. ఇంట్లో తయారు చేసిన భోజనం ఆరోగ్యకరమైనది మాత్రమే కాదు. చాలా చౌకైనది కూడా. కాబట్టి ఈ విషయాన్ని భోజనాన్ని ప్లాన్ చేసుకోవడానికి, స్మార్ట్‌గా షాపింగ్ చేయడానికి ఉచిత రెసిపీ వెబ్‌సైట్‌లు లేదా యాప్‌లను ఉపయోగించండి. మీరు హాస్టల్ లేదా పీజీలో నివసిస్తున్నప్పటికీ మీరే భోజనం వండుకుంటే మీ నెలవారీ ఖర్చులో పెద్ద తేడాను గమనించవచ్చు.

### బడ్జెట్

మీరు పొదుపు చేసే ముందు, మీ డబ్బు ఎక్కడికి పోతుందో తెలుసుకోవాలి. మీ ఆదాయం (భత్యం, పార్ట్-టైమ్ ఉద్యోగం, మొదలైనవి), ఖర్చులను (అద్దె, ఆహారం, ప్రయాణం, వినోదం) జాబితా చేయాలి. మీ ఖర్చులను ట్రాక్ చేయడానికి గూగుల్ షీట్‌లు లేదా ఇతర యాప్‌ల వంటి సాధనాలను ఉపయోగించాలి. మీ అలవాట్లను తెలుసుకున్న తర్వాత అధిక ఖర్చును నివారించడానికి నెలవారీ పరిమితులను సెట్ చేసుకోవాలి.

### పొదుపు ఖాతా


విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పొదుపు ఖాతాను ఎంచుకోండి. చాలా బ్యాంకులు హిడెన్ చార్జెస్ లేకుండా ఆన్‌లైన్ జీరో-బ్యాలెన్స్ ఖాతాలను అందిస్తున్నాయి. కొన్ని మీ బ్యాలెన్స్‌పై వడ్డీని కూడా ఇస్తాయి. ప్రత్యేక ఖాతాను కలిగి ఉండటం వల్ల మీరు ఖర్చు చేయకుండా పొదుపు చేయడానికి ప్రోత్సహిస్తారు. అత్యవసర పరిస్థితులకు లేదా భవిష్యత్తు అవసరాలకు ఆర్థిక పరిపుష్టిని నిర్మించడంలో సహాయపడుతుంది.

### బడ్జెటింగ్ యాప్‌లు

సాంకేతికత మీరు ట్రాక్‌లో ఉండటానికి సహాయపడుతుంది. బడ్జెటింగ్ యాప్‌లు మీ ఖర్చులను వర్గీకరించడానికి, ఖర్చులను ట్రాక్ చేయడానికి, మీరు ఎక్కడ తగ్గించుకోవచ్చో చూపించడానికి సహాయపడతాయి. కొన్ని యాప్‌లు పొదుపు లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, అలాగే మీ బడ్జెట్‌ను అదుపులో ఉంచడానికి రిమైండర్‌లను పంపడానికి కూడా మిమ్మల్ని అనుమతిస్తాయి.

### పొదుపులను ఆటోమేట్ చేయడం

పొదుపు ఆటోమెటిక్‌గా జరిగినప్పుడు సులభం అవుతుంది. ప్రతి వారం లేదా నెలకు మీ ప్రధాన ఖాతా నుంచి మీ పొదుపు ఖాతాకు ఆటో-బదిలీని సెటప్ చేయాలి. ఒకేసారి రూ. 100 అయినప్పటికీ



అది కాలక్రమేణా పెరుగుతుంది. దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేకుండా స్థిరంగా ఉండడానికి ఆటోమేషన్ మీకు సహాయపడుతుంది.

### తగ్గింపుల ప్రయోజనాలు

విద్యార్థిగా ఉండడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అనేక వెబ్‌సైట్‌లు, యాప్‌లు స్ట్రీమింగ్ సేవలు, సాఫ్ట్‌వేర్, దుస్తులు, ఆహార డెలివరీ మరియు మరిన్నింటిపై విద్యార్థుల డిస్కౌంట్‌లను అందిస్తాయి. మీరు చెల్లించే ముందు బ్రాండ్‌కు విద్యార్థి ఆఫర్ ఉందో లేదో ఎల్లప్పుడూ తనిఖీ చేయడం ఉత్తమం.

# సామాన్య ప్రజలపై కక్షగట్టిన ప్రభుత్వాలు



అబద్ధాలతో అమాయక ప్రజలను నమ్మించి ఎన్నికలలో గెలిచాక ఊసరవెల్లులు కూడా సిగ్గుపడేటట్టు ఈ నాయకులు ఎందుకు తయారవుతున్నారు? వారిలో కనీస మానవ విలువలు లేకనా, లేక ప్రజల బుద్ధి మందగిస్తున్నదా? దీనికి ఏది కారణమైనా, బలయ్యేది మాత్రం నిస్సహాయులైన సామాన్య ప్రజలే! ప్రస్తుతం మన దేశ పరిస్థితి గమనిస్తే ఈ నరబలి ఏ స్థాయిలో జరుగుతుందో తెలుస్తుంది. గుజరాత్‌ను అప్రతిహతంగా మూడు సార్లు గెలిచి పాలించిన ప్రస్తుత ప్రధానమంత్రి పాలన ఆ రాష్ట్రంలో ఎలా జరిగిందో ఇతర రాష్ట్రాల ప్రజలకు తెలిసే అవకాశం లేదు. ఎందుకంటే ఇప్పుడు దేశంలో చేస్తున్నట్టే ప్రజాధనం కోట్లల్లో ఖర్చుపెట్టి మోదీ మానియా సృష్టించి తప్పుడు ప్రచారాలు చేసి ఉంటారాయన. సాంకేతికత అభివృద్ధిని స్వార్థ ప్రయోజనాలకు ఎలా ఉపయోగించుకోవచ్చో పాశ్చాత్య రాజకీయ నాయకులు మన ప్రధానమంత్రి దగ్గర నేర్చుకోవాలి.

అసలు ఇది మౌఖికంగా మొదలుపెట్టినది ఆయన కంటే సీనియర్‌ని, యాభై ఏండ్ల రాజకీయ అనుభవం ఉన్నవాడినని ప్రచారం చేసుకునే నారా చంద్రబాబు నాయుడు. పదే పదే చెయ్యని పనులు తానే చేశానని చెప్పడంతో దేశంలో, రాష్ట్రంలో నిరక్షరాస్య, అమాయక పల్లెటూరి ప్రజలు, ఆయన వలన లబ్ధి పొందిన ఇతర అక్రమ వ్యాపారాలు చేసేవాళ్లూ నమ్మే పరిస్థితి వస్తుంది. నిన్న మొన్న కడపలో బాబు చేసిన ప్రసంగం విన్నాం. తను 1999 నుంచీ 2004 వరకు వేసిన పునాదుల మీద కేసీఆర్ నడిచి తెలంగాణ రాష్ట్రంలో సంపద సృష్టించగలిగారని పాపం ఆ అమాయక ప్రజలకు చెప్పారు. మానవ చరిత్రలో ఇప్పటిదాకా అత్యంత ధనవంతుడు హైదరాబాద్ రాష్ట్ర అధిపతి నిజాం అన్న సంగతి పాపం ఆంధ్ర ప్రాంతం వారికి ఏమి తెలుస్తుంది? అయితే ఇప్పుడున్న భారతదేశ రాజకీయ నాయకులలో బాబు గారు అత్యంత ధనవంతుడన్న విషయం అందరికీ తెలిసిందే! మరి 1978లో రాజకీయాలలో అడుగుపెట్టినప్పుడు ఈయన ఉమ్మడి ఆస్తి రెండెకరాలు మాత్రమే ఉన్నవాడు.

బాబు సంపద తాను అధికారంలో ఉన్న పద్నాలుగేండ్లలోనే సంపాదించారన్నది తేటతెల్లం, ఎలా సంపాదించాడో అన్నదానికి మనకు రుజువులు దొరకకపోయినా! ప్రస్తుతం మోదీ, అదానీ, అంబానీ సాలెగూడు ప్రజలను కీటకాలని చేసి మింగేస్తుందన్న విషయాలు ఒక్కొక్కటీ బయట పడుతున్నాయి. 2014 ఎన్నికలకు ఆయన ఇస్తానన్న రూ.15 లక్షల ధనం 11 ఏండ్లయినా ప్రజలకు పైసా కూడా అందలేదు. కానీ, ఈ 11 ఏండ్లలో మోదీ వేల కోట్లు ప్రజా ధనం వెచ్చించి 154 విదేశీయాత్రలు చేశారన్నది మాత్రం సత్యం. పాపం 10 లక్షల డ్రెస్సు, 2 లక్షల నల్ల కళ్లజోడు, ఒక లక్ష రూపాయల బూట్లు ధరించి ఆ యాత్రలు చేసినా ఫలితం దక్కలేదు. పాకిస్థాన్ ఉగ్రవాదులు భారతీయులని నిర్దాక్షిణ్యంగా చంపినా, ఈ విశ్వ గురువు అనుకుంటున్న వారికి ఏ ఒక్క దేశమూ అండగా నిలవలేదు, రష్యాతో సహా. మరి ఈ పదకొండేండ్లు ఇటు ప్రజలకు ఏమి చెయ్యక, అటు విదేశాలలో పేరు ప్రఖ్యాతులు, ప్రతిష్టలు సంపాదించక ఈయన ఏమి ఉద్ధరించినట్టు? ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను పడగొట్టడం, గెలిచిన విపక్ష నాయకులను భయపెట్టో, డబ్బిచ్చో కొనేయడం తప్ప ఈయన ఏమి సాధించినట్టు. అత్యంత వైవిధ్యం కలిగిన దేశంలో మత విద్వేషాలను రగిలించి, ప్రజలను విడదీయటం, విపక్షాల మీద అధికారం ఉపయోగించి కక్ష తీర్చుకోవటం తప్ప ఈయన ఆత్మకథలో ఇంకేముంటుంది?

ఇక యాభై ఏండ్ల రాజకీయ అనుభవజ్ఞుడు, తెలంగాణలో సర్‌ప్లస్ ధనం దోచుకొని, ఉద్యోగాలు, వ్యాపారాలు, తన వర్గం వారికి దోచిపెట్టి, భూములు ఆక్రమించి, ఏ సంక్షేమమూ తెలంగాణ వారికి రాకుండా జాగ్రత్త వహించి, 58 ఏండ్ల వలస పాలనలో జరిగిన 35 వేల రైతు ఆత్మహత్యలలో సింహభాగం ఆయన పాలనలో జరగగా నేతన్నల కడుపులు మాడ్చి, వేలమంది యువకులను నక్సలైట్ల నెపంతో చంపించి, కేవలం ఆంధ్ర వ్యాపారస్థులను అపర కుబేరులని చేసినది ఈయన ప్రజా పాలనే. రెండు కండ్ల సిద్ధాంతం వల్లిస్తూ, తెలంగాణ అన్న పదాన్ని అసెంబ్లీలో వాడొద్దని నిషేధించిన నియంత ఈయన. పోనీ తెలివి ఉందా అంటే మోసపూరిత విధానాలే కానీ ప్రగతికి కావలసిన మేధ లేదు. మూడేండ్లలో కట్టబడిన తెలంగాణ సచివాలయం లాంటి భవనం తన అమరావతిలో ఒక్కటీ కట్టలేకపోయారు. పదేండ్లలో వెనుకబడిన తెలంగాణ అని ముద్రవేసిన ఈ రాష్ట్రం ఒక మేధావంతుడి చేతిలో అన్నిరంగాలలో దేశానికే ఆదర్శంగా నిలిచింది.

ఇక మన రాష్ట్ర ప్రస్తుత ముఖ్యమంత్రి మోసపూరిత విధానాలలో చంద్రబాబు గురుకులంలోనూ, కక్ష సాధింపు విధానాలలో గుజరాతీ గురుకులంలోనూ ఉన్నతస్థాయి శిక్షణ పొందిన నాయకుడు. సామాన్య ప్రజలను పీడించటానికి బహుశా ఏ నియంతకూ ఈయనకు వచ్చినన్ని ఆలోచనలు వచ్చి ఉండవు. చెరువుల పరిరక్షణ పేరిట బీదవారి ఇండ్లు కూల్చడం, ట్రాఫిక్ నియంత్రణ కోసమని చిరు వ్యాపారులను తరిమెయ్యడం, స్వపక్ష నాయకులను కాపాడుతూ, విపక్ష నాయకుల నిర్మాణాలు కూల్చేయటం, పచ్చని పొలాలలో ఫార్మా కంపెనీ పేరిట విధ్వంసం, ప్రమాదకర కెమికల్ ఫ్యాక్టరీల కోసం బక్క రైతుల భూములు లాక్కోవటం, బడుగు రైతుల భూములలో గోశాలలు వంటివి సామాన్యులకు ప్రత్యక్షంగా నష్టం కలిగిస్తే, కాళేశ్వరం వంటి ప్రాజెక్టును బద్నాం చేసి, ఇతర ప్రాజెక్టులు పూర్తిచెయ్యకుండా, తెలంగాణను అత్యంత నష్టపరిచే బనకచర్ల వంటి ప్రాజెక్టుల మీద, నీటి చౌర్యం మీద నోరు మెదపకపోవటం తెలంగాణ వ్యతిరేక విధానాలకు అద్దం పడుతున్నాయి. ఓ వైపు అడుక్కు తినాల్సిన పరిస్థితి అంటూనే ప్రపంచ అందాల పోటీలు, రాష్ట్రంలో కరెంటు ఇవ్వకుండా ఎక్కడో ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లో రెండు విద్యుత్తు ప్లాంట్లు పెడతామనడం ఏ రకమైన తెలివో ప్రజలే తేల్చుకోవాలి

# మళ్లీ చేయి చాపుడేనా?



ఈయేడు కాలం జర జల్దే జేసేటట్టున్నది. ఆయిటి పూనంగ మల్ల రైతులు పత్తిత్తనాలకు, మక్కిత్తనాలకు దుకాణాలల్లకు ఉరుకాలె. కాలానికి ఎనుకకు పోకుండా ముందుబడి ఇత్తనాలు తేవాలంటే జేబుల గవ్వక్కలు ఉండాలే! కానీ, మల్లొచ్చే పంటకు పెట్టుబడి ఎట్ల తేవాల్నో తెలియక తెలంగాణ రైతన్న తండ్లాడుతుండు. కష్ట సమయంలో రైతు పెట్టుబడిసాయం కోసం ప్రభుత్వం మీద ఆశ పెట్టుకుందామన్న ఆడున్నది కేసీఆర్ ప్రభుత్వం కాదాయె. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని నాళ్లు, కరోనా కష్టకాలంలోనూ రైతుబంధు వేసిన్రు. ఆశలు చూపి అందలమెక్కిన రేవంత్‌రెడ్డి పాలనలో రైతన్నలకు దిక్కుమొక్కు లేకుండాపోయింది. గత రెండుసార్లు ఇచ్చామా అంటే ఇచ్చామన్నట్టు రైతు బంధు సాయం చేశారు. ఈసారి మొత్తానికే మంగళం పాడేందుకు సిద్ధమయ్యారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పుల విషపు కోరల్లో చిక్కుకొని ఉరికొయ్యలకు వేలాడిన తెలంగాణ రైతన్నలు ఎందరో. ఆరుగాలం కష్టపడి పండించిన పంట అప్పులోనికి సరిపోలేదనే ఆవేదనతో పురుగు మందు డబ్బాలకు బలైన రైతుల దుస్థితిని ఉద్యమ నాయకుడు కేసీఆర్ కండ్లారా చూశారు. అందుకే స్వరాష్ట్రాన్ని సాధించాక రైతుబంధు పథకాన్ని ప్రారంభించారు.

మొత్తంగా 11 విడతల్లో లక్షల మంది రైతుల ఖాతాల్లో మొత్తం రూ.72,910 కోట్లు జమచేశారు. నాడు బీజేపీ, కాంగ్రెస్ నేతలు ఈ పథకంపై అవాకులు, చెవాకులు పేలారు. బడా రైతులకు ఎక్కువగా సాయం అందుతున్నదని విమర్శలు చేసినా.. 90 శాతం (42 లక్షలు) ఉన్న రెండెకరాల్లోపు సన్నకారు రైతులకు జరుగుతున్న మేలు వైపే కేసీఆర్ మొగ్గుచూపారు. కేసీఆర్ రైతు బంధు పథకం రైతుల విషయంలో ముమ్మాటికీ గేమ్ ఛేంజరే. రైతు బంధు పథకం అమలు ద్వారా తెలంగాణల రైతులకు అప్పుల బాధలు తప్పాయని అనేక సర్వేలు, నివేదికలు చెప్పినయి. ఇంకా చెప్పాలంటే ప్రపంచ దేశాల్లో రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన 20 వినూత్న పథకాల్లో మన రైతుబంధు పథకం కూడా ఒకటని ఐక్యరాజ్య సమితి గుర్తించడం గర్వకారణం. పరాయి పాలనలో తెలంగాణ ఎవుసం ఆకలి చావులు, అప్పులు, ఆత్మహత్యలకు నిలయంగా చేసింద్రనే గదా నాడు కేసీఆర్ పోరాడారు. రాష్ట్రాన్ని సాధించి ఎవుసాన్ని బాగుచేసిన్రు. అప్పులు తెచ్చుకునే కాడి నుంచి అప్పులు ఇచ్చే కాడికి రైతన్నలను చేర్చిన్రు. అట్లాంటి మన తెలంగాణ ఎవుసాన్ని మార్పు పేరుతో కాంగ్రెస్ ఏమార్చింది. 2023లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎకరానికి రూ.15 వేలు రైతు భరోసా ఇస్తానని నమ్మబలికి మోసం చేసింది. ఆఖరుకు మాటమార్చి ఇస్తామన్న రూ.12 వేలకు ఎగనామం పెట్టి నయవంచన చేస్తున్నది. గత అర్థ శతాబ్దానికి పైగా తెలంగాణ వెనుకబాటుకు కారణమైన కాంగ్రెస్ మళ్లా ఇప్పుడు సంక్షోభం వైపునకు నడిపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థ పాలనతో రాష్ట్ర రైతాంగం మళ్లీ అప్పుల మొఖాన చూడాల్సిన పరిస్థితి వచ్చింది. లక్షల రైతు కుటుంబాలకు ధీమాగా మారిన పెట్టుబడి సాయాన్ని స్వార్థ రాజకీయాలకు బలిచేయడం సరికాదు. ఈ సీజన్‌లోనైనా అదును దాటకముందే పెట్టుబడిసాయం అందించాలె.

# సంపన్న దేశం- నిరుపేద ప్రజలు




భారత్ ఈ ఏడాది ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని ఐఎంఎఫ్ అంచనా వేస్తున్నది. ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్న జపాన్‌ను భారత్ దాటేస్తుందని ఓ నివేదికలో వెల్లడించింది. ఇదిలా ఉండగా నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యన్ ఈ సరికే దాటేసిందని గతవారం ఓ ప్రకటన ఇచ్చేశారు. దీనిపై ఆర్థిక నిపుణులలో ఏకాభిప్రాయం లేదన్నది వేరే సంగతి. మోదీ అనుకూల జాతీయ మీడియాకు ఈ శషభిషలు ఏమీ ఉండవు కదా! దేశం ఓ గొప్ప ఆర్థిక మైలురాయి దాటేసిందని, ఏకంగా జపాన్‌నే 'ఓడించిందని' టాంటాం వేస్తున్నది. మోదీ 'విజన్-47' అప్పుడే ప్రభావం చూపుతున్నదని చర్చలతో, విశ్లేషణలతో ఆకాశానికెత్తుతున్నది. ఇదంతా పదకొండేండ్ల బీజేపీ పాలన వల్లే సాధ్యమైందంటూ ఊదరగొడుతున్నది. నాలుగో సంఖ్య చెప్తున్నది ఎంత? దాస్తున్నది ఎంత? సగటు భారతీయునికి దీనివల్ల దక్కేదేమిటి? 'మాది ఇంత గొప్ప ఆర్థిక వ్యవస్థ' అని జబ్బలు చరుచుకోవడం వరకు సరే. తలసరి ఆదాయం, మానవాభివృద్ధి సూచీ వంటి అంశాల్లోకి తొంగిచూస్తే కనిపించే వాస్తవాలు వేరేగా ఉన్నాయి. మన తలసరి జీడీపీ 2,500 డాలర్ల కంటే తక్కువగానే ఉన్నది. అగ్రస్థాయి ఆర్థిక వ్యవస్థల్లో ఇదే కనిష్ఠం కావడం గమనార్హం. అదే శిశు మరణాల రేటులో మాత్రం (24.5 శాతం) ఐదు అగ్రస్థాయి దేశాల్లో శిఖరాగ్రంలో ఉన్నాం.

ఈ మధ్యకాలంలో మోదీనామిక్స్ అనే పదబంధాన్ని కొందరు ఉపయోగిస్తున్నారు. మోదీ హయాంలో అమలైన ఆర్థిక విధానాల సారాంశంగా వారు దీన్ని ఎంచుకొని ఉండవచ్చు. ఇంతకూ ఆ విధానాల రూపురేఖలు ఏమిటనేది పరిశీలిస్తే నిరాశాజనకమైన దృశ్యమే ఆవిష్కృతమవుతుంది. ప్రపంచ కుబేరుల సంఖ్యలో అమెరికా, చైనా తర్వాత భారత్ మూడవ స్థానాన్ని ఆక్రమిస్తున్నది. మరి అంతరాల మాటేమిటి? కుబేరుల సంఖ్యను బట్టి దేశ ప్రజల స్థితిగతులను అంచనా వేయలేం. జీడీపీ తలసరిలో మన ర్యాంకు 144. కొనుగోలు శక్తి అంతరాల్లో 127. మనం ఓడించామని ప్రచారం చేస్తున్న జపాన్‌లో తలసరి జీడీపీని మనం ఇప్పట్లో అందుకునే అవకాశమే లేదు. ప్రపంచ దేశాలతో పోలిస్తే మన సంపద భారీగా కనిపించవచ్చు. కానీ, తలాపిడికెడు అంటే మాత్రం ఎక్కడా నిలవలేం. సంపన్నులు మరింత సంపన్నులవుతుంటే, పేదలు మరింత పేదలవుతున్నారు. భారతదేశంలో దుర్భర పేదరికం దశాబ్ద కాలంలో 27.1 శాతం నుంచి 5.3 శాతానికి తగ్గిందని తాజాగా ప్రపంచ బ్యాంకు ప్రకటించడాన్ని కూడా కేంద్రప్రభుత్వం గొప్పగా చెప్పుకొంటున్నది. కానీ, రోజుకు 3 డాలర్ల కనీస ఆదాయం ఆధారంగా ఈ అంచనా వేస్తారనే సంగతి దాచేస్తున్నారు.డాలర్ రూ.80కి అటిటుగా అనుకున్నా రోజుకు 250 రూపాయలతో గౌరవప్రదమైన జీవితం సాధ్యమేనా అనేది ప్రశ్న. శిఖరాగ్రంలో ఉన్న ఒక శాతం సంపన్నుల దగ్గర 40 శాతానికిపైగా దేశ సంపద మూలుగుతున్నది. 10 శాతం దగ్గర అయితే 77 శాతం సంపద ఉన్నది. అట్టడుగుస్థాయిలోని 50 శాతం జనాభా దగ్గర 11 శాతం సంపద మాత్రమే ఉన్నది. సంపద పంపిణీలో దారుణమైన వ్యత్యాసాలు ఇంకా కొనసాగుతుండటం సంబురాలు చేసుకునే విషయమైతే కాదు.

## ఖాళీ కడుపుతో కలబంద జ్యూస్ తాగితే ఎన్ని లాభాలో తెలిస్తే..



జ్యూస్ తాగలేను అనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనెలాంటివి కలుపుకొని తాగవచ్చు. బీపీ, షుగర్ వంటివి తగ్గడానికి అలోవెరా ఉపయోగపడుతుంది. రోజుకు రెండు స్పూన్ల కలబంద జ్యూస్ తాగాలి. స్నానానికి ముందు చర్మానికి కలబందను సబ్బు రాసుకున్నట్టుగా రాసుకోవాలి. ఆ తర్వాత స్నానం చేస్తే చర్మం క్లీన్ అయిపోతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా రక్షణ కల్పిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంతలో కలబంద దోహదం చేస్తుంది. కలబంద ఎన్నో సుగుణాలు ఉన్న ఔషధ మొక్క. కలబందలోని విటమిన్ %డీ, జ, జు%, ఫోలిక్ యాసిడ్ వంటి అనేక పోషకాలు ప్రమాదకర వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. ఉదయం ఖాళీ కడుపుతో కలబంద జ్యూస్ తాగితే మెరుగైన ఫలితాలు ఉంటాయి. కలబంద రసం మీ పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బరువు తగ్గాలనుకునే వారికి కూడా ఇది బాగా పని చేస్తుంది. శరీరంపై ఏర్పడే గాయాలు మాన్పించే గుణాలు కలబందలో ఉన్నాయి. ఇది చర్మానికి ఎంతో మేలు చేస్తుంది. కలబంద గుజ్జు, కొబ్బరి నూనెను కలిపి జుట్టుకు పట్టిస్తే ఎంతో మృధువుగా తయారవుతుంది. తలలో చుండ్రు వదిలిపోతుంది. కలబందలోని పోషకాలు, ఎంజైములు, అమైనో యాసిడ్స్, ఖనిజాలు అధిక బరువును తగ్గిస్తాయి. ప్రతిరోజూ గ్లాస్ నీటిలో 20 శాతం అలోవెరా గుజ్జును కలిపి తాగాలి. ఇది ఎంతో మేలు చేస్తుంది. కడుపులోని కొవ్వు, చెడుపదర్థాలు, పేగులకు అంటుకుపోయే ఆయిల్ వంటివన్నీ క్లీన్ అయిపోతాయి. శరీరంలోని టాక్సిన్స్‌ను బయటికి పంపించడంలో అలోవెరా జ్యూస్ సాయం చేస్తుంది. జ్యూస్ తాగలేను అనుకునేవారు అందులో కాస్త నిమ్మరసం, తేనెలాంటివి కలుపుకొని తాగవచ్చు. బీపీ, షుగర్ వంటివి తగ్గడానికి అలోవెరా ఉపయోగపడుతుంది. రోజుకు రెండు స్పూన్ల కలబంద జ్యూస్ తాగాలి. స్నానానికి ముందు చర్మానికి కలబందను సబ్బు రాసుకున్నట్టుగా రాసుకోవాలి. ఆ తర్వాత స్నానం చేస్తే చర్మం క్లీన్ అయిపోతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుంచి కూడా రక్షణ కల్పిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంతలో కలబంద దోహదం చేస్తుంది.

## లేట్ నైట్ తినే అలవాటా.. వెంటనే మార్చుకోండి..

## లేదంటే ఈ 5 వ్యాధులు జీవితాంతం వెంటాడతాయి..



గత కొన్నేళ్ళ క్రితం వరకూ తినడం, నిద్రపోవడం పని చేయడం ఇలా ప్రతి విషయంలోనూ కొన్ని నియమాలున్నాయి. రాత్రి త్వరగా తిని.. త్వరగా నిద్రపోవడం.. తెల్లవారుజామునే నిద్ర లేవడం చేసేవారు. అయితే మారిన కాలంతో పాటు జీవన శైలిలో కూడా అనేక మార్పులు వచ్చాయి. ఇప్పుడు తినడానికి, నిద్రపోవడానికి.. నిద్ర లేవడానికి కూడా సమయం సందర్భం లేదు. ఎప్పుడు బడితే అప్పుడు చేస్తున్నారు. అయితే ఆలస్యంగా తినడం అలవాటు మీకుందా.. ఈ అలవాటు ఎంత ప్రమాదమో ఈ రోజు తెలుసుకుందాం.. నేటి మనిషి జీవితం ఉరుకుల పగురులతో సాగుతోంది. కాలంతో పోటీ పడుతూ మనషి జీవిస్తున్న తరుణంలో జీవన శైలిలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. దినచర్యలో కూడా మార్పులు జరుగుతున్నాయి. ఆలస్యంగా నిద్రపోవడం, ఆలస్యంగా తినడం చాలా మందికి అలవాటుగా మారింది. దీనికి కారణం పని భారం లేదా అధిక చదువుల ఒత్తిడి అని అని కూడా చెప్పవచ్చు. మనం ఎటువంటి టైమ్ టేబుల్ లేకుండా వివిధ కారణాల వల్ల తినే అలవాటులో విపరీతమైన మార్పులు వచ్చాయి. భోజనం చేయడానికి సమయం లేకపోతే..రాత్రి భోజనం ఆలస్యంగా తింటున్నారని నిపుణులు అంటున్నారు. అయితే ఇలా ఆలస్యంగా తినడం వలన ఆరోగ్యానికి స్లో పాయిజన్ గా ఆ ఆహారం మారుతుందని మీకు తెలుసా?

**ఆలస్యంగా తినడం వల్ల నిద్ర నాణ్యతపై ప్రతికూల ప్రభావం**

రాత్రి 8 గంటల తర్వాత తినడం వల్ల శరీరం జీర్ణక్రియ, హార్మోన్ల సమతుల్యత , నిద్ర నాణ్యతపై చెడు ప్రభావం చూపుతుందని నిపుణుల చెబుతున్నారు. సమయానికి ఆహారం తినకపోవడం వలన అనేక వ్యాధులకు కారణమవుతుంది. ఆలస్యంగా తినడం వల్ల కలిగే నష్టాలు.. దానిని నివారించే మార్గాలను తెలుసుకుందాం.

**ఆలస్యంగా తినడం వల్ల కలిగే నష్టాలు ఏమిటి?**

జీర్ణవ్యవస్థపై ప్రభావాలు: రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీరంలో జీర్ణ ప్రక్రియ మందగిస్తుంది. భోజనం చేసిన వెంటనే నిద్రపోయినప్పుడు.. ఆహారం సరిగ్గా జీర్ణం కాదు, దీనివల్ల గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు వస్తాయి. బరువు పెరగడం ఖాయం: రాత్రి ఆలస్యంగా భోజనం చేసినప్పుడు శరీరం ఆ ఆహారాన్ని జీర్ణం చేయడనికి బదులుగా కొవ్వుగా నిల్వ చేయడం ప్రారంభిస్తుంది. ఇది వేగంగా బరువు పెరగడానికి దారితీస్తుంది. ముఖ్యంగా బొడ్డు, నడుము దగ్గర కొవ్వు పెరుగుతుంది.

**ఈ పరిహారాలు చేసి చూడండి.. లక్ష్మీదేవి అనుగ్రహం మీ సొంతం**

నిద్ర లేమి సమస్య: రాత్రి సమయంలో అధిక మొత్తంలో ఆహారం తినడం వల్ల శరీరంలో జీర్ణక్రియ ప్రక్రియ కొనసాగుతుంది. ఇది గాఢ నిద్రను నిరోధిస్తుంది. తరచుగా మేల్కొనడం, విశ్రాంతి లేకపోవడం లేదా నిద్రలేమి వంటి సమస్యలు కూడా సంభవించవచ్చు. మధుమేహం, గుండె జబ్బుల ప్రమాదం: ఆలస్యంగా తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి అసమతుల్యత చెందుతుందని , ఇన్సులిన్ ప్రభావం తగ్గుతుందని, టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బుల ప్రమాదాన్ని పెంచుతుందని పరిశోధనలు చెబుతున్నాయి. యాసిడ్ రిఫ్లక్స్, గుండెల్లో మంట: రాత్రి ఆలస్యంగా భోజనం చేసిన వెంటనే నిద్రపోవడం వలన కడుపులో ఆమ్లం పెరుగుతుంది. ఇది గుండెల్లో మంట, యాసిడ్ రిఫ్లక్స్‌కు దారితీస్తుంది. మంచి ఆరోగ్యం కోసం ఏమి చేయాలంటే రాత్రి 7 నుంచి 8 గంటల మధ్య భోజనం చేయండి. తిన్న తర్వాత కనీసం 2 గంటల వరకూ నిద్రపోవద్దు. అంటే తిన్న ఆహారానికి.. నిద్రకు మధ్య రెండు గంటల గ్యాప్ ఉండేలా చూసుకోండి. రాత్రి సమయంలో కిచిడి, గంజి లేదా కూరగాయల సూప్ వంటి తేలికైన , సులభంగా జీర్ణమయ్యే ఆహారాన్ని తినండి. రాత్రి కెఫిన్ , చక్కెర కలిగిన ఆహారాలకు దూరంగా ఉండండి. దినచర్యలో యోగా, నడక, వ్యాయామం చేర్చుకోండి. రాత్రి భోజనం తర్వాత 10-15 నిమిషాలు నడవడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది

## ఆరోగ్యంతో పాటు ఐశ్వర్యం..

## ఈ మొక్క ఇంట్లో పెంచితే పైసలు మస్తుగా వస్తాయి..!



వాస్తు నిపుణులు చెప్పినట్లు మందార పువ్వుకు దైవశక్తిని ఆకర్షించే శక్తి ఉంటుంది. ఈ మొక్కను పెంచడం వల్ల ఇంట్లో ఉండే దోషాలు పోతాయని నమ్మకం. ముఖ్యంగా ఈ మొక్కను తూర్పు లేదా ఉత్తర దిశలో పెంచితే మంచిదని చెబుతారు. ఈ రెండు దిశలు అదృష్టాన్ని ఆకర్షిస్తాయని వాస్తులో భావిస్తారు. మందార పూలు సాధారణంగా పల్లెటూళ్లలో ఎక్కువగా కనిపిస్తాయి. ఇప్పటికీ చాలా పల్లెటూరి ఇళ్లలో ఇవి నెమ్మదిగా పెరుగుతూ.. ఇంటిని శుభంగా ఉంచే మంచి చిహ్నంగా ఉన్నాయి. ఈ మొక్కను ఇంట్లో పెంచడం వల్ల లక్ష్మీ కటాక్షం లభిస్తుందని నమ్ముతారు. అయితే మొక్క ఎండిపోకుండా తరచుగా నీరు పోస్తూ జాగ్రత్తగా పెంచాలి. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారు.. అప్పుల్లో కూరుకుపోయిన వారు ఈ మందార మొక్కను ఇంట్లో పెంచితే దోషాలు తగ్గుతాయని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా శుక్రవారం రోజున మీ ఇంట్లో డబ్బు నిల్వ చేసే చోట మందార పూలను ఉంచి.. గణపతిని దుర్గాదేవిని ధ్యానిస్తే మంచి ఫలితాలు వస్తాయని నమ్మకం. ఈ పనిని 7 రోజులపాటు రోజూ చేస్తే డబ్బు సమస్యలు దూరమవుతాయట. కుటుంబ సంబంధాల్లో గొడవలు, తారసాలు జరుగుతున్నప్పుడు బంధాన్ని బలోపేతం చేసుకోవడానికి మందార పువ్వుతో ఒక పరిష్కారం ఉంది. మీరు నిద్రపోయేటప్పుడు తల కింద పెట్టుకునే దిండు కింద ఈ పువ్వును ఉంచి నిద్రపోండి. ఇది మనసును ప్రశాంతంగా ఉంచి సంబంధాలను మెరుగుపరుస్తుందని నమ్మకం. ఇంట్లో శాంతి కోరే వారు రాత్రివేళ రాగి గిన్నెలో నీటితో కలిపి మందార పూలను ఉంచి.. సూర్యోదయం సమయంలో సూర్యుడికి పూజ చేసి ఆ నీటిని ఇంటి చుట్టూ చల్లుకోవచ్చు. ఇది శుభాన్ని పెంచి, చెడు శక్తులను తొలగించడానికి సహాయపడుతుంది. ఈ విధంగా వాస్తు ప్రకారం మందార మొక్క ఇంట్లో ఉండటం వల్ల ఆధ్యాత్మిక శక్తిని కలగజేయడమే కాకుండా.. డబ్బుకు సంబంధించిన ఇబ్బందులను తగ్గించే అవకాశం కూడా ఉందని నిపుణులు చెబుతున్నారు. మన ఇంట్లో పచ్చదనం, అందం, మంచి వాతావరణాన్ని తీసుకురావడంలో ఈ మొక్క ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

# వర్షా కాలంలో నోరూరుంచే మొక్క రెసిపీస్.. ఇలా ట్రై చేయండి!







వర్షాకాలం మొదలైదంటే చాలు వాతావరణంలో మార్పులతో పాటు మన ఆలోచనల్లో కూడా మార్పులు వస్తాయి. వర్షాలు పడిన వెంటనే వేడి వేడిగా, కారంకారంగా ఏదైనా తినాలి అని మనసు లాగేస్తుంది. ముఖ్యంగా వేడిగా బజ్జీలు కనిస్తే మనసు అస్సలు ఆగదు. చటుక్కున నోట్లో వేసుకోవాలనిపిస్తుంది. కానీ అలాంటి ఆయిలీ ఫుడ్ తినడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు రావచ్చు. కాబట్టి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా, వర్షం కాలంలో నోటి రుచిగా ఉండే మొక్కజొన్నలు, వాటి నుండి రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలను ఎలా తయారు చేసుకోవచ్చో తెలుసుకుందా పదండి. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు.

ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది. ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది.

మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది.

మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది.

ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు. ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు.

తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకోండి. తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకోండి.

### నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం.. చరిత్ర, ప్రాముఖ్యత,

# ఈ ఏడాది రక్తదాతల దినోత్సవం థీమ్ ఏమిటంటే..



రక్తదానం చేయండి.. ప్రాణదాత కండి ఈ నినాదం గురించి అందరికీ తెలిసిందే. రక్తదానాన్ని గొప్ప దానంగా భావిస్తారు. ఒక యూనిట్ రక్తంముగ్గురు జీవితాలను కాపాడుతుంది. ఇలా రక్తం దానం చేయడం వలన ప్రాణం కాపాడడమే కాదు.. ఆరోగ్యానికి కూడా లాభం. అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో రక్తం అందుబాటులో లేకపోతే.. అది రోగి జీవితానికి ప్రాణాంతకం కావచ్చు. ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రస్తుతం అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్ప దానంగా పరిగణించబడుతుంది. శరీరంలో తగినంత రక్తం లేకపోవడం ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు.. సరైన సమయంలో రక్తం బాధితునికి అందుబాటులో లేకపోతే.. అప్పుడు రోగి జీవితం ప్రమాదంలో పడవచ్చు. అయితే రక్తదానం ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటారు. ఈ రోజు ప్రధాన లక్ష్యం.. ప్రజలలో రక్తదానం గురించి అవగాహన కల్పించడం. కనుక ఈ రోజు ప్రపంచ రక్తదాతల దినోత్సవానికి సంబంధించిన కొన్ని విషయాల గురించి తెలుసుకుందాం. ప్రపంచ రక్తదాతల దినోత్సవం చరిత్ర ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని తొలిసారిగా 2004లో జరుపుకున్నారు. 2005లో 58వ ప్రపంచ ఆరోగ్య సభ దీనిని వార్షిక ప్రపంచ కార్యక్రమంగా ప్రకటించింది. అప్పటి నుంచి రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటున్నారు. జూన్ 14 జీవశాస్త్రవేత్త, వైద్యుడు అయిన కార్ల్ ల్యాండ్‌స్టైనర్ పుట్టినరోజు కూడా. ఆయనను ఆధునిక రక్త మార్పిడి స్థాపకుడు అని పిలుస్తారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025 థీమ్ ప్రతి సంవత్సరం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఒక ప్రత్యేక ఇతివృత్తంతో జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అంటే 2025 సంవత్సరానికి ఇతివృత్తం "రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి: కలిసి మనం అందరం ప్రాణాలను కాపాడుకుందాం". ఈ సంవత్సరం ఇతివృత్తం రక్తదానం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.

**జగన్నాథునికి వేప పొడిని నైవేద్యంగా ఎందుకు సమర్పిస్తారో తెలుసా..**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం ప్రాముఖ్యత రక్తదానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. జూన్ 14 రక్తదాతలను గౌరవించడానికి అంకితం చేయబడింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం రక్తదానం గురించి అవగాహన పెంచి, రక్తదానం చేయమని ప్రజలను ప్రోత్సహిస్తుంది. రక్తదానం చేయడం వల్ల పేద ధనిక అనే తేడాలేకుండా ప్రమాదంలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చు. ఇక రక్త దానం చేయడం వలన అనేక ఆరోగ్య లాభాలు కూడా ఉన్నాయి. రక్తదానం ద్వారా శరీరంలో కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయి. ఇది హృదయ ఆరోగ్యానికి మంచిది. రక్త దానం చేయడం కూడా ఒక సామాజిక బాధ్యత. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు లేదా రక్తహీనతతో బాధపడుతున్నవారికి మీరు ఇచ్చే రక్తం ఒక వరం.

# అరటి పండు నల్లగా మారితే పారేస్తున్నారా?

# ఆగండి ప్రయోజనాలు తెలిస్తే షాక్ అవుతారు!

సాధారణంగా అరటిపండు అనగానే పచ్చిగా లేదా కొద్దిగా పండిన వాటిని తినడానికే చాలామంది ఇష్టపడతారు. కానీ, బాగా పండి, తొక్క నల్లగా మారిన అరటిపండ్లను పారేయడం చాలామంది చేస్తుంటారు. నిజానికి, నల్ల మచ్చలు ఏర్పడిన లేదా పూర్తిగా పండిన అరటిపండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మీకు తెలుసా? పోషకాలు నిండిన ఈ పండ్లు సులభంగా జీర్ణమవుతాయి. వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పుడు ఒక లుక్కేద్దాం. పండిపోయిన అరటిపండ్లు తినడం సాధారణంగా మంచిదే, కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే, కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. పండిపోయిన అరటిపండ్లు పోషకాలు నిండినవే, చాలా సందర్భాలలో తినడానికి సురక్షితమైనవే. మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి, ముఖ్యంగా మధుమేహం ఉన్నట్లయితే, ఎంత మోతాదులో తీసుకోవాలో చూసుకోవడం మంచిది. ఇలా మెత్తబడిన అరటిపండ్ల ప్రయోజనాలు, తినడం వల్ల కలిగే అనర్థాల గురించి తెలుసుకుందాం..

**సులభంగా జీర్ణం:** అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. దీనివల్ల జీర్ణం చేసుకోవడం చాలా సులభం. బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇది మంచిది.

**యాంటీఆక్సిడెంట్లు అధికం:** బాగా పండిన అరటిపండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

**గుండె ఆరోగ్యానికి మంచిది:** వీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.

**మానసిక ప్రశాంతత:** పండిన అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఎక్కువగా ఉంటుంది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది, తద్వారా ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.

**కండరాల నొప్పుల నుండి ఉపశమనం :** పొటాషియం అధికంగా ఉండటం వల్ల కండరాల నొప్పులు, తిమ్మిర్లను తగ్గించడంలో సహాయపడుతుంది.

**రొట్టెలు, స్మూతీలకు ఉత్తమం:** బాగా పండిన అరటిపండ్లు తీపిగా, మెత్తగా మారతాయి. ఇవి అరటిపండు బ్రెడ్, మఫిన్‌లు, స్మూతీలు వంటి వాటికి చాలా బాగుంటాయి. వాటి సహజ తీపి వల్ల అదనపు చక్కెర వేయాల్సిన అవసరం కూడా ఉండదు.



### ఎప్పుడు తినకూడదు/జాగ్రత్తలు:

**చక్కెర స్థాయిలు:** అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలనుకునే వారు బాగా పండిన అరటిపండ్లను పరిమితంగా తీసుకోవాలి లేదా వాటికి బదులుగా కొద్దిగా పచ్చిగా ఉన్న అరటిపండ్లను ఎంచుకోవడం మంచిది.

**బరువు తగ్గాలనుకునే వారికి:** బాగా పండిన అరటిపండ్లలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారు వీటిని ఎక్కువగా తీసుకోకపోవడం మంచిది.

**వాసన/శిలీంధ్రం:** పండు పూర్తిగా నల్లగా మారి, పులిసిన వాసన వస్తే, జిగురుగా మారితే లేదా దానిపై శిలీంధ్రం (ఫంగస్/బూజు) కనిపిస్తే వాటిని తినకూడదు.

**లోపల నల్లగా ఉంటే :** తొక్క నల్లగా ఉన్నప్పటికీ, లోపలి గుజ్జు పూర్తిగా నల్లగా, మెత్తగా మారితే వాటిని పడేయడం మంచిది.

### పసుపు పొడిని ఇలా స్టోర్ చేయండి..

# మస్త్ రోజులు నిల్వ ఉంటది..!



వంటగదిలో మనం ప్రతిరోజూ ఉపయోగించే ముఖ్యమైన మసాలా దినుసుల్లో పసుపు పొడి ఒకటి. పసుపు రుచి, రంగుతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. అయితే పసుపు పొడిని ఎక్కువ రోజులు సురక్షితంగా నిల్వ చేయడం కొంచెం కష్టమైన పని. ఎందుకంటే సరిగ్గా నిల్వ చేయకపోతే దానిలో చిన్న పురుగులు, దోమలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పసుపు పొడిని తేమ లేని శుభ్రమైన పరిస్థితుల్లో నిల్వ చేయడం చాలా ముఖ్యం. పసుపు కేవలం వంటకాలకే పరిమితం కాదు. ఇది అనేక ఆరోగ్య లక్షణాలను కలిగి ఉంది. భారతీయ సంప్రదాయంలో పసుపు పవిత్రతకు చిహ్నంగా భావించబడుతుంది. ఇందులో ఉండే కర్క్యుమిన్ అనే సహజ పదార్థం శరీరానికి శక్తిని ఇస్తుంది.. దెబ్బలు, వాపులను తగ్గిస్తుంది. పసుపులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు శరీరాన్ని టాక్సిన్ ల నుండి కాపాడతాయి. ఈ ప్రయోజనాలను పూర్తిగా పొందాలంటే పసుపు పొడిని సరిగ్గా నిల్వ చేయడం తప్పనిసరి. పసుపు పొడిని సురక్షితంగా నిల్వ చేసే మార్గాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలు.. పసుపు పొడిని గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలలో ఉంచాలి. ముఖ్యంగా గాజు సీసాలు ఉత్తమమైనవి. తేమ లేని ప్రదేశం.. పసుపు పొడి ఉంచే ప్రదేశం పూర్తిగా తేమ లేకుండా.. చలికాలంలో తడి పడే చోటు కాకుండా ఉండాలి. పొడి స్పూన్ వాడకం.. పసుపు పొడిని తీసేందుకు తడి లేని స్పూన్ ఉపయోగించాలి. తడి స్పూన్ వాడితే తేమ చేరి పురుగులు వచ్చే అవకాశం ఉంటుంది. చిన్న భాగాలుగా నిల్వ.. ఒకేసారి ఎక్కువ పసుపు పొడిని ఒకే డబ్బాలో ఉంచకుండా చిన్న చిన్న భాగాలుగా విడదీసి వాడటానికి వేర్వేరు డబ్బాలలో నిల్వ చేయడం మంచిది. కొత్తగా తీసిన పసుపు కొమ్ముల్లో మట్టితో కలిసిన చెదలు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని కొన్న వెంటనే శుభ్రంగా కడగాలి. ముందుగా ఒక బౌల్ నిండా నీటిలో వేసి బాగా కదిలిస్తూ చక్కగా కడగాలి మట్టి పూర్తిగా తొలగేలా చూడాలి. అనంతరం ఆ పసుపు తడి లేకుండా ఉండేలా స్పాంజ్ గానీ.. శుభ్రమైన కాటన్ గానీ ఉపయోగించి తుడవాలి. తడి పూర్తిగా పోయేంత వరకు వర్షంలో లేదా తేమ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉంచకూడదు. పసుపు పూర్తిగా ఆరిన తర్వాత వాటిని కాగితం టవల్ తో చుట్టాలి. తర్వాత గాలి చొరబడని ఎయిర్ టైట్ డబ్బాలో వేసి ఫ్రిజ్ లోని కూరగాయల విభాగంలో నిల్వ చేయాలి. అవసరమైతే ఆ తరువాత వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి జిప్ లాక్ కవర్ లో పెట్టి ఫ్రీజర్ లో కూడా భద్రపరచవచ్చు. ఇలా చేస్తే పసుపు ఎక్కువ రోజులు నాణ్యతతో ఉండే అవకాశం ఉంటుంది. పసుపు పొడి లాంటి మసాలా పదార్థాలను ఎప్పటికీ నేరుగా ఎండ తగిలే ప్రదేశాల్లో ఉంచకూడదు. ఎక్కువ వెలుతురు లేదా వేడి ఉన్న ప్రదేశాల్లో ఉంచితే పసుపు తన అసలైన లక్షణాలను కోల్పోతుంది. రంగు మారిపోవచ్చు, దుర్వాసన రావచ్చు. అందుకే పసుపు పొడిని చల్లగా నీడ ఉన్న ప్రదేశంలో ఉంచడం ఉత్తమం. ఈ సూచనలు పాటిస్తే మీరు ఇంట్లో ఉన్న పసుపు పొడిని.. అలాగే తాజా పసుపును నాణ్యత కోల్పోకుండా ఎక్కువ రోజుల పాటు తాజాగా ఉంచుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాలు పొందడానికి ఇలా నిల్వ చేయడమే ఉత్తమమైన మార్గం.

### డయాబెటిస్‌తో బాధపడుతున్నారా..

# ఈ 6 పానీయాలను అస్సలు తాగకండి..



ఈ మధ్య కాలంలో చాలా మంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు అందరూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అయితే, ఈ సమస్య ఉన్నవారు కొన్ని పానీయాలను తీసుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో జీవనశైలి మారిపోవడం వల్ల చాలా మంది ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందులో ముఖ్యమైనది డయాబెటిస్. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు చాలా మంది ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. మధుమేహం ఒకసారి వస్తే, అది శరీరాన్ని నెమ్మదిగా ప్రభావితం చేస్తుంది. కాబట్టి, ఇలాంటి వారు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. అంతేకాకుండా, కొన్ని పానీయాలు నివారించాలి. ఎందుకంటే ఇవి ఆరోగ్యంగా కనిపించవచ్చు కానీ డయాబెటిస్ ఉన్నవారికి ప్రమాదకరం. కాబట్టి, ఈ 6 పానీయాలను అస్సులు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**తీపిగా ఉన్న టీ :** రోజూ తాగే టీలో ఎక్కువ చక్కెర కలిపితే అది మధుమేహ ప్రమాదాన్ని పెంచుతుంది. పైగా టీలో ఉండే కెఫిన్ కూడా రక్తంలో చక్కెర స్థాయిని పెంచే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, హెర్బల్ టీను మాత్రమే తాగడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆల్కహాల్ :** మధుమేహం ఉన్నవారు కొన్నిసార్లు మద్యం అప్పుడప్పుడు తాగితే ఏం అవుతుందులే అని అనుకుంటారు. కానీ మద్యంలో చక్కెరలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. తరచుగా తాగితే కాలేయం బలహీనమవుతుంది. ఇది రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీసి డయాబెటిస్ రిస్క్‌ను పెంచుతుంది. కాబట్టి, ఆల్కహాల్ పూర్తిగా మానేయడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

**ఎనర్జీ డ్రింక్స్ :** ఎనర్జీ డ్రింక్స్ లో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, మధుమేహం ఉన్నవారు వీటిని తీసుకోవడం మంచిది కాదు. సహజ శక్తి కావాలంటే మంచి ఆహారం తీసుకోవడం ఉత్తమం.

**సోడాజి :** డయాబెటిస్ ఉన్న వారికి సోడా ప్రమాదకరం. ఎందుకంటే ఇందులో చక్కెర ఎక్కువగా ఉండేలా తయారు చేస్తారు. రోజూ సోడా తాగితే డయాబెటిస్ పెరిగే ప్రమాదం రెట్టింపు అవుతుంది. దానికంటే కొబ్బరినీరు, తాజా నిమ్మరసం తాగడం మంచిది.

**తీపిగా ఉన్న కాఫీ :** విప్డ్ క్రీమ్, స్వీట్ సిరప్ వేసిన కాఫీలు బయట స్టోర్లలో అందుబాటులో ఉంటున్నాయి. ఇవి రుచిగా ఉంటాయి కానీ ఎక్కువగా తాగితే మధుమేహం, మెటబాలిక్ సిండ్రోమ్ వంటి సమస్యలు వస్తాయి. మంచి అలవాటు కోసం, తక్కువ చక్కెర కాఫీని తీసుకోండి.

**పండ్ల రసాలు :** తాజా పండ్ల రసాలు ఆరోగ్యంగా అనిపించవచ్చు కానీ.. వీటిలో ఫైబర్ తక్కువగా, చక్కెర ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. కాబట్టి పండ్ల రసం కంటే నేరుగా తినడం మంచిది. డయాబెటిస్ ఉన్నవారు ఏదైనా తాగే ముందు ఆలోచించాలి. ఆరోగ్యంగా అనిపించిన, తీపిగా ఉండే పదార్థాలను జాగ్రత్తగా తీసుకోవాలి. సరైన జీవనశైలి, సరైన ఆహారం మధుమేహాన్ని పూర్తిగా నియంత్రించవచ్చు.

## ఇలా చేస్తే ఆరోగ్య సమస్యల నుంచి బయటపడొచ్చు!



ఎనిమిది గంటలైనా కుర్చీలో కూర్చుని కంప్యూటర్‌పై పనిచేస్తూ ఉంటారు. ఇలా ఎక్కువ సేపు కూర్చోవటం వల్ల రకరకాల ఆరోగ్య సమస్యలు వస్తూ ఉంటాయి. ఈ సమస్యలు రాకుండా ఆఫీసులో కూర్చుని చేసే 'యోగా' ఇప్పుడిప్పుడే ప్రాచుర్యంలోకి వస్తోంది. అలాంటి యోగాసనాలేమిటో ఏమిటో చూద్దాం...

**విశ్రాంతి కోసం :** ఎక్కువ సేపు కుర్చీలో కూర్చుని పనిచేస్తే ఒక విధమైన అలసట వస్తుంది. ఇది తొలగిపోవటానికి కుర్చీలో కూర్చునే విశ్రాంతి తీసుకొనే ఆసనం ఒకటుంది. కుర్చీలో నడుమును నిటారుగా ఉంచి...అరిచేతులను తొడలపై ఉంచాలి. మూడు నిమిషాలు కళ్లు మూసుకొని దీర్ఘశ్వాసలు తీసుకోవాలి. ఇలా రోజుకు కనీసం రెండు సార్లు చేస్తే అలసట తొలగిపోతుంది.

**నడుము నొప్పి పోవాలంటే :** నడుము నెప్పి పోవాలంటే ముందు ఉన్న డెస్క్‌పై చేతులు ఉంచాలి. తల పైకెత్తి నడుమును ముందుకు వంచాలి. పది సెకన్ల తర్వాత నడమును లోపలికి వంచి తలను డెస్క్ వైపు వచ్చేలా వంచాలి. ఇలా పది సార్లు చేస్తే నడుము నెప్పికి కొంత ఉపశమనం లభిస్తుంది.

**అరచేయి.. మోచేతి నొప్పులు పోవాలంటే :** పిడికిలి బిగించి చేతిని ముందుకు చాపాలి. పిడికిలిని గుండ్రంగా ఎడమవైపునకు.. ఆ తర్వాత కుడివైపునకు తిప్పాలి. ఇలా పది సార్లు చేసిన తర్వాత రెండు చేతులను ముందుకు చాపి అరిచేతి భాగం ముందకు వచ్చేలా వేళ్లను లాక్ చేయాలి. ఇలా చేతులను ముందుకు.. వెనక్కు కదపాలి. ఇలా పది సార్లు చేయాలి. ఈ రెండు ఎక్సర్‌సైజ్‌ల వల్ల చేతుల నెప్పులు తగ్గుతాయి.ద

**తొడ కండరాల కోసం :** ఎక్కువ సేపు కుర్చీలో కదలకుండా కూర్చుంటే తొడ కండరాలు బిగిసుకుపోతాయి. ఈ ఇబ్బందిని తొలగించటానికి కుర్చీలో నిటారుగా కూర్చుని.. ఎడమ కాలి మడమను కుడి కాలి తొడపై పెట్టాలి. ఆ తర్వాత కళ్లు మూసుకొని 7 నుంచి 10 సార్లు దీర్ఘశ్వాసను తీసుకోవాలి. ఇలా చేస్తే తొడ కండరాలపై ఒత్తిడి తొలగిపోతుంది.

# తక్కువ వడ్డీకి HDFC బ్యాంక్ నుంచి రూ.60 లక్షల హోమ్ లోన్ కావాలంటే ఎంత జీతం ఉండాలి? పూర్తి వివరాలు ఇవే..




HDFC బ్యాంక్ గృహ రుణాలపై దృష్టి సారిస్తూ, 60 లక్షల ఇంటి రుణానికి సంబంధించిన కీలక వివరాలను ఈ కథనం అందిస్తుంది. ప్రస్తుతం 7.90 శాతం వడ్డీ రేట్లతో, 30 ఏళ్ల కాలపరిమితికి, 60 లక్షల రుణానికి నెలవారీ %జువీ×% సుమారు రూ.44,000 ఉంటుంది. ప్రస్తుత కాలంలో ఇల్లు కొనాలని ఎవరు చూస్తున్నా.. హోమ్ లోన్ గురించి తప్పక ఆలోచిస్తారు. దేశంలోని చాలా మంది ప్రజలు తమ కలల ఇంటిని పొందడానికి గృహ రుణాలపై ఆధారపడతారు. అన్ని ఇతర రుణాలతో పోలిస్తే హోమ్ లోన్లు లాంగ్ డ్యూరేషన్‌తో ఉంటాయి. అందువల్ల వడ్డీ రేటు అత్యల్పంగా ఉంటుంది. దేశంలో అతిపెద్ద ప్రైవేట్ బ్యాంకు అయిన %ఎణఖీజ% బ్యాంక్ ప్రస్తుతం 7.90 శాతం వడ్డీ రేటుతో ప్రారంభమయ్యే గృహ రుణాలను అందిస్తోంది. ఈ సంవత్సరం ఆర్‌బిఐ రెపో రేటును బాగానే తగ్గించింది, దీని కారణంగా మార్కెట్లో గృహ రుణాలు సహా ఇతర రుణాల వడ్డీ రేట్లు కూడా తగ్గాయి. ఆర్‌బిఐ నిర్ణయం తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ గృహ రుణాల వడ్డీ రేట్లను తగ్గించడం ద్వారా వినియోగదారులకు ప్రయోజనం కలిగించింది. రూ.60 లక్షల గృహ రుణం పొందడానికి అవసరమైన జీతం గురించి మాట్లాడుకుంటే, మీరు 30 సంవత్సరాల కాలానికి రూ.60 లక్షల గృహ రుణం తీసుకోవాలనుకుంటే, మీ నెలవారీ జీతం 7.90 శాతం వడ్డీ రేటుతో కనీసం రూ.88,000 ఉండాలి. మీ పేరు మీద ఇప్పటికే ఏదైనా ఇతర రుణం ఉంటే, అది రుణ పరిమితి, అర్హతపై ఎఫెక్ట్ చూపిస్తుంది. 60 లక్షల రుణంపై ఈఎంఐ ఎంత ఉంటుందనే దాని గురించి మనం మాట్లాడుకుంటే, %ఎణఖీజ% బ్యాంక్ 7.90 శాతం వడ్డీ రేటు, 30 సంవత్సరాల కాలపరిమితితో రూ.60 లక్షల గృహ రుణంపై ప్రతి నెలా దాదాపు రూ.44,000 ఈఎంఐ చెల్లించాల్సి ఉంటుంది. రుణ ఆమోదం, వడ్డీ రేట్లను నిర్ణయించడంలో క్రెడిట్ స్కోరు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మీ క్రెడిట్ స్కోరు పేలవంగా ఉంటే, బ్యాంకు మీ రుణ దరఖాస్తును తిరస్కరించవచ్చు. మీకు మంచి క్రెడిట్ స్కోరు ఉంటే, మీరు బ్యాంకుతో తక్కువ వడ్డీ రేటు కోసం కూడా చర్చలు జరపవచ్చు.

# ఆసియా నుంచి ఒకే ఒక్కడు..! అనంత్ అంబానీని వరించిన ప్రతిష్టాత్మక అవార్డు!



అనంత్ అంబానీకి వన్యప్రాణుల సంరక్షణ కృషికి 'గ్లోబల్ హ్యూమానిటేరియన్ అవార్డు' లభించింది. ఆయన స్థాపించిన వంతారా కృత్రిమ అడవి గాయపడిన, అంతరించిపోతున్న జంతువులకు ఆశ్రయం, చికిత్స అందిస్తూ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ఈ గౌరవం అందుకున్న అతి పిన్న వయస్కుడిగా, మొదటి ఆసియన్‌గా చరిత్ర సృష్టించారు. వన్యప్రాణులను రక్షించడం, సంరక్షించడం కోసం అనంత్ అంబానీ వంతారా అనే ఒక కృత్రిమ అడవిని ప్రారంభించిన విషయం తెలిసిందే. వన్యప్రాణుల సంరక్షణ, జంతు సంక్షేమ రంగంలో ఆయన చేసిన అద్భుతమైన కృషికి అమెరికాలో జరిగిన అంతర్జాతీయ అవార్డుల ప్రదానోత్సవంలో 'గ్లోబల్ హ్యూమానిటేరియన్ అవార్డు'తో సత్కరించారు. వంతారా ద్వారా జంతువుల రక్షణ, చికిత్స, పునరావాసం, సంరక్షణలో ఆయన నాయకత్వం వహించినందుకు ఈ అవార్డు ఆయనకు లభించింది. దీనితో అనంత్ అంబానీ ఈ గౌరవాన్ని అందుకున్న అతి పిన్న వయస్కుడు, మొదటి ఆసియన్ అయ్యారు. గతంలో ఈ అవార్డును హాలీవుడ్ ప్రముఖులు, అమెరికా అధ్యక్షులు జాన్ ఎఫ్ కెన్నెడీ, బిల్ క్లింటన్ సహా అనేక మంది ప్రపంచ నాయకులకు ప్రదానం చేశారు.

### వంతారాకు ప్రపంచ గుర్తింపు

ఈ అవార్డుతో వంతారా కృషి మరోసారి ప్రపంచవ్యాప్తంగా వెలుగులోకి వచ్చింది. వంతారా నేడు ప్రపంచంలోని అత్యంత ప్రత్యేకమైన, అతిపెద్ద వన్యప్రాణుల సంరక్షణ ప్రాజెక్టులలో ఒకటి. వంతారాలో గాయపడిన, అనారోగ్యకరమైన, బాధలో ఉన్న జంతువులకు కొత్త జీవితాన్ని ఇవ్వడానికి, అలాగే అంతరించిపోతున్న జాతులను రక్షించడానికి, వాటిని సురక్షితమైన వాతావరణానికి తిరిగి ఇవ్వడానికి నిరంతర కృషి జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అనంత్ అంబానీ మాట్లాడుతూ.. ఈ గౌరవం సర్వ భూత హిత మార్గంలో మరింత బలంగా ముందుకు సాగడానికి నన్ను ప్రేరేపిస్తుంది, అంటే అన్ని జీవుల సంక్షేమం. జంతువులు మనకు జీవితంలో సమతుల్యత, సున్నితత్వాన్ని నేర్పుతాయి. వంతారా ద్వారా ప్రతి జీవికి గౌరవం, సంరక్షణ, మెరుగైన జీవితాన్ని అందించడమే మా లక్ష్యం. మనకు పరిరక్షణ భవిష్యత్తుకు సంబంధించిన విషయం కాదు, నేటి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహకులు 'గ్లోబల్ హ్యూమన్ సొసైటీ', అనంత్ అంబానీ, వంతారాను ప్రశంసించారు. వంటారా కేవలం ఒక రెస్క్యూ సెంటర్ మాత్రమే కాదని, జంతువుల చికిత్స, సంరక్షణను మిళితం చేసే ఒక ప్రత్యేకమైన నమూనా అని పేర్కొన్నారు. జంతువులకు పెద్ద ఎత్తున ఎలా సహాయం చేయవచ్చో వంతారా చేసి చూపించిందని అన్నారు.

# తిరుపతి వెళ్లే వారికి గుడ్‌న్యూస్..! మూడు స్పెషల్ ట్రైన్స్ నడపనున్న దక్షిణ మధ్య రైల్వే! టైమ్ టేబుల్ ఇదే..



దక్షిణ మధ్య రైల్వే రద్దీ రూట్లలో ప్రత్యేక రైళ్లను ప్రకటించి ప్రయాణికులకు శుభవార్త అందించింది. ముఖ్యంగా హైదరాబాద్ - తిరుపతి మార్గంలో ప్రయాణించే వారికి ఇది ఎంతో ఉపయోగకరం. 07000 తిరుపతి - చర్లపల్లి, 07031 చర్లపల్లి - తిరుపతి, 07032 పంఢర్‌పూర్ - తిరుపతి రైళ్లకు సంబంధించిన తేదీలు, సమయాలు ఇవే. రైల్వే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే శుభవార్త అందించింది. బాగా రద్దీగా ఉండే రూట్లలో స్పెషల్ ట్రైన్స్ నడపనున్నట్లు వెల్లడించింది. ముఖ్యంగా హైదరాబాద్ %-% తిరుపతి మధ్య ప్రయాణించే వారికి చాలా ఉపయోగపడనుంది. మరి ఆ ట్రైన్ వివరాలు ఇలా ఉన్నాయి. 07000 నంబర్ గల తిరుపతి నుంచి చర్లపల్లి మధ్య (మంగళవారం) 16.30 గంటలు తిరుపతి నుంచి బయలుదేరి 08.15 గంటలకు చర్లపల్లి చేరుకోనుంది. 16.12.2025 నుండి 30.12.2025 వరకు అందుబాటులో ఉండనుంది. 07031 చర్లపల్లి తిరుపతి (శుక్రవారం) 15.35 గంటలకు బయలుదేరి 06.40 గంటలకు చేరుకోనుంది. 19.12.2025 నుండి 02.01.2026 మధ్య నడవనుంది. 07032 పంఢర్‌పూర్ టూ తిరుపతి (ఆదివారం) 20.00 గంటలకు బయలుదేరి 22.30 గంటలకు చేరుకోనుంది. 21.12.2025 నుండి 04.01.2026 వరకు నడవనుంది.

### ఏ ట్రైన్ ఏఏ స్టేషన్స్‌లో ఆడుతుంది?

రైలు నంబర్ 07000 తిరుపతి చర్లపల్లి ప్రత్యేక రైళ్లు రేణిగుంట, రాజంపేట, కడప, యర్రగుంట్ల, ప్రొద్దుటూరులో ఆగుతుంది. అలాగే జమ్మలమడుగు, నంద్యాల, దిగువమెట, గిద్దలూరు, కుంబం, మార్కాపూర్ రోడ్డు, దొనకొండ, వినుకొండ, రొంపిచెర్ల, నెమలిపురి, పిడుగురాళ్ల, నడికుడే, మిర్యాలగూడ, నల్గొండ స్టేషన్లలో హాల్టింగ్ ఉంది.రైలు నంబర్ 07031 చర్లపల్లి తిరుపతి ప్రత్యేక రైళ్లు మల్కాజిగిరి, కాచిగూడ, ఉమ్దానగర్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి రోడ్, గద్వాల్, కర్నూలు సిటీ, ధోనే, గూటి, తాడిపత్రి, యర్రగుంట్ల, కడప, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది. రైలు నంబర్ 07032 పంఢర్‌పూర్ తిరుపతి ప్రత్యేక రైళ్లు కుర్దువాడి, లాతూర్, లాతూర్ రోడ్, ఉద్గీర్, భాల్కి, బీదర్, జహీరాబాద్, వికారాబాద్, శంకరపల్లి, లింగంపల్లి, బేగంపేట, సికింద్రాబాద్, చర్లపల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికుడే, సత్తెనపల్లె, గుంటూరు, తెనాలి, బాపట్ల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, శ్రీ కాళహస్తి, రేణిగుంట స్టేషన్లలో ఆగుతుంది.

# ఆ కరెన్సీ ఇకపై చెల్లదా? దేశ ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ RBI ఎలాంటి క్లారిటీ ఇచ్చిందంటే..?



రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నాణేల చెల్లుబాటుపై వస్తున్న పుకార్లను ఖండించింది. 50 పైసల నుండి 20 రూపాయల వరకు అన్ని నాణేలు, వాటి పాత, కొత్త డిజైన్లు చెల్లుబాటు అవుతాయని %=దీ×% స్పష్టం చేసింది. ప్రజలు సోషల్ మీడియాలో వ్యాపించే తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దని, లావాదేవీలలో అన్ని నాణేలను స్వీకరించాలని కేంద్ర బ్యాంకు హెచ్చరించింది. 2016 నుంచి కరెన్సీ ముద్రణ, ఉపసంహరణ, రద్దు వంటి వాటి గురించి ఎప్పుడూ చర్చ ఉండనే ఉంటుంది. అయితే తాజాగా నాణేల ముద్రణ నిలుపుదల గురించి తీవ్ర చర్చ అయితే జరుగుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (%=దీ×%) మరోసారి ప్రజలకు హెచ్చరిక జారీ చేసింది. ఆర్‌బిఐ అధికారిక వాట్సాప్ నంబర్‌కు పంపిన కొత్త సందేశంలో నాణేల గురించి వ్యాపించే ఎలాంటి తప్పుడు సమాచారం లేదా పుకార్లను ప్రజలు నమ్మవద్దని కేంద్ర బ్యాంకు స్పష్టంగా పేర్కొంది. గత కొన్ని సంవత్సరాలుగా దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో వివిధ పుకార్లు వ్యాపించాయి. ప్రత్యేకంగా రూపొందించిన రెండు రూపాయల నాణెం ఇప్పుడు చెలామణిలో లేదని కొందరు వాదిస్తున్నారు, మరికొందరు చిన్న ఒక రూపాయి నాణెం నకిలీదని వాదిస్తున్నారు, మరికొందరు 50 పైసల నాణెం నిలిపివేయబడిందని నమ్ముతారు. ఈ అపోహలన్నింటినీ %=దీ×% పూర్తిగా తోసిపుచ్చింది. వివిధ విలువల నాణేల డిజైన్లు భిన్నంగా ఉంటాయని, అన్ని డిజైన్లు చెల్లుబాటు అవుతాయని కేంద్ర బ్యాంకు తెలిపింది. డిజైన్‌లో మార్పు చేసినంత మాత్రాన నాణెం చెల్లదు. 50 పైసలు, 1 రూపాయి, 2 రూపాయలు, 5 రూపాయలు, 10 రూపాయలు, 20 రూపాయల విలువల నాణేలన్నీ ప్రస్తుతం చట్టబద్ధమైనవని, లావాదేవీలలో ఆమోదించబడాలని రిజర్వ్ బ్యాంక్ తెలిపింది. నాణేలు చాలా కాలం పాటు చెలామణిలో ఉన్నందున, పాత డిజైన్లు కూడా పూర్తిగా చెల్లుబాటు అవుతాయని ఆర్‌బిఐ స్పష్టం చేసింది. సోషల్ మీడియాలో లేదా స్థానిక స్థాయిలో ధృవీకరణ లేకుండా వ్యాప్తి చెందుతున్న ఏవైనా వాదనలను నమ్మవద్దని బ్యాంక్ ప్రజలను కోరింది. నిజమైన, నకిలీ కరెన్సీ, కొత్త నియమాలు, పద్ధతుల గురించి ప్రజలకు కచ్చితమైన సమాచారం లభించేలా సెంట్రల్ బ్యాంక్ కాలానుగుణంగా వాస్తవ తనిఖీ, అవగాహన సందేశాలను విడుదల చేస్తుంది. ఈ కొత్త సందేశంతో అన్ని నాణేలు చెల్లుబాటు అయ్యేవని, ఎటువంటి పుకార్ల ద్వారా తప్పుదారి పట్టించవద్దని మరోసారి ప్రజలకు హామీ ఇచ్చింది.

# నెలకు రూ.2 కడితే.. రూ.2 లక్షల బీమా బెనిఫిట్.. కేంద్రం నుంచి అద్భుతమైన స్కీమ్!




పేద ప్రజల భద్రతా దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం రోజురోజుకూ సరికొత్త నిర్ణయాలు తీసుకుంటుంది. ఇందులో భాగంగానే వారికి లబ్ధి చేకూర్చే విధంగా పలు పథకాలు అందిస్తోంది. అలాంటి ఒక పథకమే ఈ ప్రధాన మంత్రి సురక్షా బీమా యోజన. ఈ పథకం కింద ఏడాదికి రూ.20 కడితే చాలు.. ఏకంగా రూ.2లక్షల బీమా కవరేజ్‌ను పొందవచ్చు. అంటే నెలకు కేవలం రూ.1.67 పైసలు అంటే దాదాపు రెండు రూపాయలు. కాబట్టి ఈ పథకానికి ఎవరు అర్హులు, దీన్ని ఎలా పొందాలో ఇక్కడ తెలుసుకుందాం. ఈ మధ్య కాలంలో బయటకు వెళ్లి వ్యక్తి ఇంటికి తిరిగి వస్తాడో లేదో తెలియని పరిస్థితి నెలకొంది. ఒక వేళ ఏదైనా జరగరానిది జరిగి కుటుంబ పెద్ద ప్రమాదానికి గురైతే.. ఆకుటుంబ రోడ్డున పడుతుంది. అటువంటి పరిస్థితిలో మనకు ఒక జీవిత భీమా ఉంటే..అది మన కుటుంబ ఆర్థిక భద్రతకు ముఖ్యమైన వనరుగా మారుతుంది. అయితే, ప్రతి ఒక్కరూ భీమా కొనుగోలు చేయడానికి అధిక ప్రీమియంలు చెల్లించలేరు.దీన్ని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్య భద్రత కోసం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన అనే సరికొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద నెలకు రూ.2 కేంద్రానికి చెల్లిస్తే చాలు.. మీరు ఏదైనా జరిగినప్పుడు ప్రభుత్వం మీ కుటుంబానికి రూ.2లక్షలు అందిస్తుంది.

### ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన అంటే ఏమిటి?

ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన అనేది కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రమాద బీమా పథకం, ఇది సంవత్సరానికి కేవలం ?20 లేదా నెలకు ?2 ప్రీమియం చెల్లించడం ద్వారా ?2 లక్షల వరకు బీమా రక్షణను అందిస్తుంది. ఈ ప్రీమియం అవసరమైన సమయాల్లో కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది.

### పథకాన్ని ఎవరు పొందవచ్చు?


18 నుండి 70 సంవత్సరాల మధ్య వయస్సు గల ఏ భారతీయ పౌరుడైనా %ూమీాద్% బీమా పథకాన్ని కొనుగోలు చేయవచ్చు. ఇందుకోసం దరఖాస్తుదారుడు యాక్టివ్ సేవింగ్స్ బ్యాంక్ ఖాతాను కలిగి ఉండాలి. మీకు ఈ పథకాన్ని కొనుగోలు చేస్తే ప్రతి నెల మీ అకౌంట్ నుంచి రూ.2 ఆటో డెబిట్ అవుతాయి.ఒక వేళ మీ బ్యాంక్ అకౌంట్ క్లోజ్ అయితే పథకం స్వయంచాలకంగా ముగుస్తుంది.

### ఈ పథకం ప్రయోజనాలు

బీమా పథకం కింద, ఒక లబ్ధిదారుడు ప్రమాదవశాత్తు మరణించినప్పుడు.. బీమా చేయబడిన వ్యక్తి కుటుంబానికి కేంద్రం నుంచి ?2,00,000 వరకు ఆర్థిక సహాయం లభిస్తుంది. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం నామినీకి లేదా బీమా చేయబడిన వ్యక్తికి క్లెయిమ్ చేయబడుతుంది. మరణించడమే కాకుండా బీమా పొందుతున్న వ్యక్తి ప్రమాదంలో శాశ్వత వైకల్యం (రెండు చేతులు, కాళ్ళు లేదా కళ్ళు కోల్పోవడం వంటివి) కోల్పోయినా కూడా ?2,00,000 ఆర్థిక సహాయం అందుతుంది.ఒక వేళ పాక్షిక శాశ్వత వైకల్యం (ఒక చేయి/కాలు/కన్ను కోల్పోతే ?1,00,000 ఆర్థిక సహాయం అందించబడుతుంది.

### రెన్యువల్ చేయడం మర్చిపోవద్దు

ఇతర బీమా పథకాల మాదిరిగానే, బీమా పథకంలో ?20 ప్రీమియం ఒక సంవత్సరం పాటు చెబాటులో ఉంటుంది. ఈ ప్రీమియం ప్రతి సంవత్సరం జూన్ 1వ తేదీ నాటికి మీ ఖాతా నుండి డెబిట్ చేయబడుతుంది. కాబట్టి మీరు అప్రమత్తంగా ఉండి ప్రతి ఏడాది దీన్ని రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. లేదంటే ఈ పథకం రద్దు చేయబడుతుంది.




# ఆయుష్మాన్ కార్డును ఏడాదిలో ఎన్ని సార్లు ఉపయోగించుకోవచ్చు? పూర్తి వివరాలు ఇవే..

ఆయుష్మాన్ భారత్ యోజన, %ూవీ-జీూ% గా పిలువబడే ఈ పథకం, సామాన్యులకు రూ.5 లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమాను అందిస్తుంది. కుటుంబానికి వర్తించే ఈ పరిమితితో, ఆసుపత్రిలో చేరాల్సిన తీవ్రమైన వ్యాధులకు ఎన్నిసార్లయినా చికిత్స పొందవచ్చు. అయితే %ూాణ%, చిన్న వ్యాధులకు ఇది వర్తించదు. భారత్‌లోని సామాన్యులకు ఆరోగ్య సంరక్షణ అందుబాటులోకి తీసుకురావడానికి ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. ఆయుష్మాన్ భారత్ యోజన వీటిలో అత్యంత ముఖ్యమైనది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకాలలో ఒకటిగా ఉంది. ఆయుష్మాన్ కార్డ్ పొందడం వల్ల ఏడాది పొడవునా ఉచిత చికిత్స లభిస్తుంది. అయితే ఈ పథకంలో ఎన్ని సార్లు వైద్యం చేయించుకోవచ్చు? నియమాలు ఏం చెబుతున్నాయి? అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. ప్రభుత్వం ప్రారంభించిన ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (%ూవీ-జీూ%) ప్రాథమిక లక్ష్యం ఆర్థికంగా బలహీన వర్గాలకు భద్రతా వలయాన్ని అందించడం. చికిత్స ఫ్రీక్వెన్సీకి సంబంధించి, సమాధానం కొంచెం క్లిష్టంగా ఉంటుంది. అర్థం చేసుకోవడం ముఖ్యం. సాంకేతికంగా మీరు సంవత్సరానికి ఎన్నిసార్లు అయినా ఆసుపత్రిని సందర్శించవచ్చు. దీనికి ఎటువంటి నిర్ణీత పరిమితి లేదు. మీరు అపరిమిత సంఖ్యలో ఆసుపత్రిలో చేరవచ్చు, కానీ ఈ ప్రయోజనం వార్షిక పరిమితి రూ.5 లక్షల వరకు మాత్రమే వర్తిస్తుంది. ఈ పథకం 'ఫ్యామిలీ ఫ్లోటర్' ప్రాతిపదికన పనిచేస్తుంది. అంటే రూ.5 లక్షల కవర్ ఒక్కొక్కరికి కాదు, మొత్తం కుటుంబానికి ఉంటుంది. ఉదాహరణకు మీ కుటుంబంలో ఆరుగురు సభ్యులు ఉంటే ఈ రూ.5 లక్షల మొత్తాన్ని ఒక అనారోగ్య సభ్యుని చికిత్స కోసం ఖర్చు చేయవచ్చు లేదా అవసరమైతే సభ్యులందరికీ విభజించవచ్చు. మీ కార్డు వాలెట్ బ్యాలెన్స్ (రూ.5 లక్షల పరిమితి) అయిపోయిన తర్వాత, మిగిలిన ఖర్చులను మీరే భరించాలి. కాబట్టి చికిత్స పొందుతున్నప్పుడు బ్యాలెన్స్‌ను గుర్తుంచుకోవడం మంచిది. చిన్న చిన్న వ్యాధులకు కాకుండా ఆసుపత్రిలో చేరాల్సిన తీవ్రమైన పరిస్థితులకు ఈ కార్డు ఉపయోగిస్తే మంచిది. ఔట్ పేషెంట్ (%ూాణ%) సంప్రదింపులు, ఎక్స్-రేలు, రక్త పరీక్షలు లేదా చిన్న మందులకు ఈ కార్డ్ ఉపయోగపడదు. గుండె కవాట మార్పిడి, ప్రోస్టేట్ క్యాన్సర్, మూత్రపిండ మార్పిడి, కరోనరీ యాంజియోప్లాస్టీ లేదా న్యూరో సర్జరీ వంటి తీవ్రమైన కేసు అయితే, ఈ కార్డు ఒక వరం లాంటిది. అటువంటి పరిస్థితులలో రోగి జేబులో నుండి భారీ ఆసుపత్రి బిల్లు చెల్లించాల్సిన అవసరం లేదు. మొత్తం ప్రక్రియ నగదు రహితంగా ఉంటుంది.

# ఈ డేట్ వెనుక అసలు కారణమిదే..



గత వారం రావాల్సిన 'అఖండ 2' విడుదల ఆగిపోవడంతో నందమూరి అభిమానులు ఎంత నిరాశకు గురయ్యారో అందరికీ తెలిసిందే. సరిగ్గా ప్రీమియర్స్ పడాల్సిన టైమ్ లో బ్రేక్ పడటంతో ఆ హైప్ మొత్తం ఒక్కసారిగా చల్లబడినట్లయింది. అయితే ఇప్పుడు సమస్యలు ఓ కొలిక్కి రావడంతో మేకర్స్ మాత్రం ఎక్కువ గ్యాప్ తీసుకోకుండా, వారం తిరక్కముందే డిసెంబర్ సినిమాను ప్రేక్షకుక ముందుకు తీసుకురావాలని నిర్ణయించుకోవడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. ఇది నిజంగా డ్యామేజ్ కంట్రోల్ కు సరైన నిర్ణయం అని చెప్పవచ్చు. నిజానికి లీగల్ ఇష్యూస్ క్లియర్ అయ్యాక, సినిమాను క్రిస్మస్ రేసులో నిలపాలని నిర్మాతలు భావించారట. కానీ అప్పటికి ఇంకా చాలా రోజులు సమయం ఉండటంతో, సినిమాపై ఉన్న క్రేజ్ తగ్గే ప్రమాదం ఉందని డిస్ట్రిబ్యూటర్లు భయపడ్డారు. 'ఆలస్యం అమృతం విషం' అన్నట్లు, ఇప్పటికే పీక్స్ లో ఉన్న అంచనాలను మరో 20 రోజులు మెయింటైన్ చేయడం కష్టమని భావించారు. అందుకే వేడిగా ఉన్నప్పుడే పని కానిచ్చేయాలని ఫిక్స్ అయ్యారు. 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్ ఫైనల్ గా డిసెంబర్ 12న రిలీజ్ చేయాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. దీనికి తోడు అభిమానుల నుంచి వచ్చిన ఒత్తిడి కూడా ఈ నిర్ణయంలో కీలక పాత్ర పోషించింది. డిసెంబర్ 12నే సినిమా కావాలని సోషల్ మీడియాలో వారు చేసిన హడావిడి, ట్రెండింగ్ చూసి నిర్మాతలు వెనక్కి తగ్గక తప్పలేదు. ఫ్యాన్స్ ఎమోషన్ ను, వారి అగ్రెషన్ ను గౌరవించి రిస్క్ అయినా సరే ఏర్పాట్లు చకచకా పూర్తి చేస్తున్నారు. వారం రోజులు ఆలస్యమైనా, ఇది ఇంకా మంచిదే అని విశ్లేషకులు అంటున్నారు. ఎందుకంటే ప్రేక్షకుల దృష్టి ఇంకా ఈ సినిమా మీదే ఉంది. ప్రమోషన్స్ ఊపు ఇంకా తగ్గలేదు. ఇప్పుడు మళ్ళీ కొత్తగా పబ్లిసిటీ మొదలుపెట్టాల్సిన అవసరం లేదు. ఉన్న బజ్ ను అలాగే కంటిన్యూ చేస్తూ థియేటర్లలోకి దిగితే ఓపెనింగ్స్ కు ఢోకా ఉండదు. అయితే వారం రోజులు ఆగడం వల్ల వడ్డీల రూపంలో నిర్మాతలకు డిస్ట్రిబ్యూటర్లకు కొంత నష్టం వాటిల్లడం సహజం. యష్ కు పోటీ తప్పేలా లేదే! ఆ నష్టాన్ని కవర్ చేయాలంటే సినిమాకు ఓపెనింగ్స్ భారీగా రావాలి. ఫ్యాన్స్ పంతం నెగ్గింది కాబట్టి, వారు బాధ్యతగా థియేటర్లకు క్యూ కడతారనడంలో సందేహం లేదు. చివరగా డేట్, టైమ్ అన్నీ బాగానే సెట్ అయ్యాయి కానీ.. అసలు విషయం కంటెంట్ లోనే ఉంది. ఇన్ని మలుపులు తిరిగాక వస్తున్న ఈ సినిమాకు 'పాజిటివ్ టాక్' రావడం చాలా ముఖ్యం. టాక్ గనక ఏమాత్రం తేడా కొట్టినా ఈ కష్టమంతా వృథా అవుతుంది. అదే బొమ్మ అదిరిపోయిందని టాక్ వస్తే మాత్రం, ఈ వారం రోజుల లేట్ ని ఎవరూ గుర్తుపెట్టుకోరు. బాక్సాఫీస్ దగ్గర వసూళ్ల జాతర జరగడం ఖాయం.

# యష్ కు పోటీ తప్పేలా లేదే!



సినీ ఇండస్ట్రీలో రిలీజ్ డేట్ల సమస్య రోజురోజుకీ పెద్దదై పోతుంది. ఇండియన్ సినిమా స్థాయి ప్రపంచవ్యాప్తంగా పెరిగిన నేపథ్యంలో దర్శకనిర్మాతలు ప్రతీ సినిమాను చాలా భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. దీంతో ఖర్చు ఎక్కువైపోతుంది. ఖర్చు ఎక్కువవడంతో సోలో రిలీజ్ దక్కితే తప్పించి సినిమాలకు మంచి ఓపెనింగ్స్ దక్కడం లేదు. ఈ నేపథ్యంలోనే పెద్ద సినిమాలన్నీ ఎప్పుడూ సోలో రిలీజుల కోసం ప్రయత్నిస్తూ ఉంటాయి. వేరే సినిమాలతో క్లాష్ పెట్టుకుని తమ సినిమాకు వచ్చే ఓపెనింగ్స్ ను తగ్గించుకోవాలని ఏ నిర్మాతా అనుకోరు. అందుకే వీలైనంత వరకు అందరూ పోటీకి చాలా దూరంగానే ఉంటారు. ఇక అసలు విషయానికొస్తే వచ్చే ఏడాది మార్చిలో రెండు భారీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద క్లాష్ కు సిద్ధమవుతున్నాయి. ఫోటోగ్రాఫర్లపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా.. ప్రియురాలి వీడియో వైరల్ వారం లోపే రూ.150 కోట్లు కలెక్ట్ చేసిన దురంధర్ అవే యష్ టాక్సిక్, రణ్‌వీర్ సింగ్ దురంధర్2. రీసెంట్ గా రిలీజైన దురంధర్ ఎలాంటి అంచనాల్లేకుండానే వచ్చి వారంలోపే రూ.150 కోట్లు కలెక్ట్ చేయడంతో ఈ సినిమా సీక్వెల్ కు మంచి డిమాండ్ ఏర్పడింది. పైగా సినిమా క్లైమాక్స్ లో దురంధర్2 నెక్ట్స్ ఇయర్ మార్చి 19న రిలీజ్ కానుందని అఫీషియల్ గా వేశారు. రిలీజ్ కు మరో 100 రోజులే ఉండటంతో నిర్మాతలు కూడా దానికి తగ్గట్టు అన్నివిధాలుగా ఏర్పాట్లు కూడా చేస్తున్నట్టు తెలుస్తోంది. 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్ టాక్సిక్ తో దురంధర్2 క్లాష్ అయితే అదే రోజున యష్ హీరోగా గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న టాక్సిక్ మూవీని కొన్ని నెలల కిందటే అనౌన్స్ చేశారు. అయితే మార్చి 19 నుంచి టాక్సిక్ వాయిదా పడుతుందని వార్తలైతే వస్తున్నాయి కానీ మేకర్స్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లో చెప్పిన డేట్ కే వస్తామని చాలా కాన్ఫిడెంట్ గా చెప్తున్నారు. అయితే దురంధర్2 ఆ రోజే కావాలని తమ సినిమాను రిలీజ్ చేయడానికి రీజన్ లేకపోలేదు. వాస్తవానికి ఆ రోజున సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న లవ్ అండ్ వార్ రిలీజవాలి కానీ అది వాయిదా పడటంతో ఆ డేట్ ను వాడుకోవాలని రణ్‌వీర్ సింగ్ భావిస్తున్నారట. మరి ఇలాంటి పరిస్థితుల్లో మేకర్స్ పోటీకి వెళ్తారా లేక ఎవరో ఒకరు కాంప్రమైజ్ అవుతారా అన్నది చూడాలి.

# 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్

కలర్ ఫోటో డైరెక్టర్ .. అదేనండీ దర్శకుడు సందీప్ రాజ్ గురించి అందరికీ తెలిసిందే. ఫస్ట్ మూవీతోనే ఆయన నేషనల్ అవార్డు గెలుచుకున్నారు. ఒక్కసారిగా అందరి దృష్టిని ఆకర్షించారు. మొదట్లో షార్ట్ ఫిల్మ్స్ తీసిన సందీప్ రాజ్.. ఆ తర్వాత కలర్ ఫోటోను రూపిందించారు. ఆ సినిమా ఓటీటీలో విడుదలై సూపర్ హిట్ గా నిలిచింది. కరోనా లాక్ డౌన్ కావడంతో ఓటీటీకే పరిమితమైన ఆ మూవీతో సందీప్ రాజ్ టాలీవుడ్ లో మంచి గుర్తింపును సొంతం చేసుకున్నారు. ఆ తర్వాత గుడ్ లక్ సఖి, ముఖచిత్రం వంటి చిత్రాలకు రైటర్ గా వర్క్ చేశారు. సీతారామంతోపాటు వివిధ సినిమాల్లో నటుడిగా కనిపించారు. ఇప్పుడు మోగ్లీ మూవీని రూపొందిస్తున్న విషయం తెలిసిందే. ఫోటోగ్రాఫర్లపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా.. ప్రియురాలి వీడియో వైరల్ అయితే దాదాపు ఐదేళ్ల గ్యాప్ తర్వాత దర్శకుడిగా రెండో సినిమా చేస్తున్నారు సందీప్ రాజ్. యాంకర్ సుమ తనయుడు రోషన్ కనకాల హీరోగా నటిస్తున్న ఆ సినిమా షూటింగ్ ఇప్పటికే కంప్లీట్ అయింది. డిసెంబర్ 12వ తేదీన విడుదల చేయనున్నట్లు ఇప్పటికే మేకర్స్ అనౌన్స్ చేశారు. ప్రమోషన్స్ చేపట్టి మూవీపై ఆసక్తి రేపారు. కానీ ఇప్పుడు మోగ్లీ రిలీజ్ విషయంలో పలు ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే డిసెంబర్ 12న అఖండ 2: తాండవం సినిమా రానున్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో మోగ్లీని వాయిదా వేయాలనే యోచనలో మేకర్స్ ఉన్నట్లు సమాచారం. దీంతో డైరెక్టర్ సందీప్ రాజ్ తాజాగా సోషల్ మీడియాలో ఎమోషనల్ పోస్ట్ పెట్టారు. యష్ కు పోటీ తప్పేలా లేదే! "కలర్ ఫోటో, మోగ్లీ సినిమాలకు బహుశా నా బదులుగా మరొక దర్శకుడు తీసుంటే బాగుణ్ణు అని ఇప్పుడు అనిపిస్తుంది. రెండు సినిమాలు తమ వృత్తి కోసం ఏదైనా చేయగల కొంతమంది ఉత్సాహవంతులైన వ్యక్తులచే రూపొందాయి. రెండు చిత్రాల మధ్య కామెన్ పాయింట్స్ ఇవే" అంటూ సందీప్ రాజ్.. సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. "1. ప్రతిదీ బాగానే జరుగుతున్నట్లు అనిపించినప్పుడు, వాటి రిలీజ్ ల విషయంలో ఊహించని ఆటంకాలు ఎదురయ్యాయి. 2. రెండోది నేను.. అయితే నేనే దురదృష్టవంతుడినేమో. నేను కూడా అదే బ్యాడ్ లక్ అనే ఫీల్ అవ్వడం ప్రారంభించాను. దర్శకత్వం: సందీప్ రాజ్ అనే టైటిల్ ను వెండి తెరపై చూడాలనే నా కల రోజురోజుకూ కష్టం అవుతోంది" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. "బహుశా సిల్వర్ స్క్రీన్ నన్ను ద్వేషిస్తుందని అనుకుంటున్నాను. రోషన్, సరోజ్, సాక్షి, హర్ష, మారుతి, భైరవ సహా మరెందరో డెడికేషన్ ఉన్న వ్యక్తుల హార్డ్ వర్క్ తో మోగ్లీ మూవీని నిర్మించారు. కనీసం వారి కోసమైనా మోగ్లీ మూవీకి అన్ని మంచి జరగాలని నేను నిజంగా ఆశిస్తున్నాను" అంటూ సందీప్ రాసుకొచ్చారు. ప్రస్తుతం ఆయన పోస్ట్ నెట్టింట వైరల్ గా మారడంతో.. అనేక మంది నెటిజన్లు



# కరగాల్సిందే, కొత్తగా మెరవాల్సిందే..

టాలీవుడ్ లో రాజమౌళితో సినిమా చేయాలని కోరుకోని హీరో ఉండరు. ఆయనతో సినిమా అంటే గ్లోబల్ ఇమేజ్ గ్యారెంటీ. కానీ ఆ క్రేజ్ వెనుక హీరోలు పడే కష్టం అంతా ఇంతా కాదు. అవుట్ పుట్ కోసం నటీనటులను పిండేస్తారని, పర్ఫెక్షన్ కోసం చుక్కలు చూపిస్తారని రాజమౌళికి ఇండస్ట్రీలో ఒక పేరుంది. గతంలో ప్రభాస్, ఎన్టీఆర్, చరణ్ వంటి హీరోలు కూడా జక్కన్న పెట్టే పని గురించి సరదాగా భయపడుతూనే చెప్పారు. ఇప్పుడు ఆ వంతు సూపర్ స్టార్ మహేష్ బాబుకి వచ్చింది. వారణాసి సినిమాపై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఫోటోగ్రాఫర్లపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా.. ప్రియురాలి వీడియో వైరల్ ప్రస్తుతం వస్తున్న వార్తలు చూస్తుంటే మహేష్ బాబు వారణాసి సినిమా కోసం తన కెరీర్ లోనే ఎప్పుడూ పడనంత కష్టపడుతున్నట్లు అర్థమవుతోంది. దానికి కారణం సినిమాలో ఉన్న పాత్రలే. బయట ప్రచారం జరుగుతున్నట్లుగా ఈ సినిమాలో మహేష్ బాబు ఏకంగా 5 విభిన్న అవతారాల్లో కనిపించబోతున్నారట. రాముడు, రుద్ర పాత్రలతో పాటు మరో మూడు గెటప్స్ కూడా ఉన్నాయని ఇన్ సైడ్ టాక్. అసలు ఇన్నేళ్ల కెరీర్ లో మహేష్ బాబు ఎప్పుడూ ద్విపాత్రాభినయం కూడా చేయలేదు. అలాంటిది ఇప్పుడు ఏకంగా 5 పాత్రలు అంటే మాటలు కాదు. ఒక్కో పాత్రకు ఒక్కో బాడీ లాంగ్వేజ్, వాయిస్ మాడ్యులేషన్ చూపించాలి. ఒక్క పాత్ర ఉంటేనే వంద టేకులు తీసుకునే రాజమౌళి, ఇప్పుడు 5 పాత్రలంటే మహేష్ ను ఇంకెంత కష్టపెడతారో అని ఫ్యాన్స్ సరదాగా చర్చించుకుంటున్నారు. 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్ ముఖ్యంగా ఈ 5 గెటప్స్ కోసం మహేష్ ఫిజికల్ గా కూడా చాలా మారాల్సి వస్తోంది. ఇప్పటికే రుద్ర లుక్



కోసం జుట్టు పెంచి, కండలు పెంచి కొత్తగా తయారయ్యారు. రాముడి ఎపిసోడ్ షూటింగ్ కూడా పూర్తయ్యిందని అంటున్నారు. మిగిలిన పాత్రల కోసం ఇంకెన్ని మేకోవర్లు చేయాలో, ఇంకెంత కసరత్తు చేయాలో ఆ జక్కన్నకే తెలియాలి. మహేష్ బాబుకి ఇది నిజంగా ఒక బిగ్గెస్ట్ ఛాలెంజ్ అనే చెప్పాలి. అయితే ఆ మాత్రం కష్టం లేకపోతే కిక్ ఉండదు కదా. దాదాపు వెయ్యి కోట్ల బడ్జెట్ తో రూపొందుతున్న గ్లోబల్ ప్రాజెక్ట్ ఇది. ప్రపంచం మొత్తం ఈ సినిమా వైపు చూస్తోంది. అందుకే రాజమౌళి ఎక్కడా రాజీ పడటం లేదు, మహేష్ కూడా దర్శకుడు చెప్పింది తూచా తప్పకుండా పాటిస్తున్నారు. ఆ ఐదు గెటప్స్ లో వేరియేషన్స్ చూపించడానికి నిద్రాహారాలు మాని పని చేస్తున్నారు. ఏదేమైనా జక్కన్న చేతిలో పడ్డాక ఎంతటి స్టార్ హీరో అయినా కరగాల్సిందే, కొత్తగా మెరవాల్సిందే. ఆ పని రాక్షసుడు పెడుతున్న ఈ కష్టం రేపు స్క్రీన్ మీద అద్భుతంగా మారుతుందని ఫ్యాన్స్ నమ్ముతున్నారు. ఈ 5 అవతారాల వెనుక ఉన్న అసలు మ్యాజిక్ ఏంటో తెలియాలంటే మాత్రం కొన్నాళ్లు ఆగాల్సిందే.

# కోర్టు క్లియరెన్స్.. డేట్ కూడా ఫిక్స్ అయినట్లే..

కానీ ఇప్పుడు ఆ టెన్షన్ మొత్తానికి తెరపడింది. బాలయ్య ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకునే గుడ్ న్యూస్ వచ్చేసింది.



నందమూరి బాలకృష్ణ అభిమానులు గత కొన్ని రోజులుగా చాలా కన్ఫ్యూజన్ లో ఉన్నారు. తమ అభిమాన హీరో సినిమా ఎప్పుడెప్పుడు వస్తుందా అని ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుంటే, సరిగ్గా విడుదల సమయంలో కోర్టు కేసులు, వాయిదా వార్తలు వారిని తీవ్ర నిరాశకు గురిచేశాయి. డిసెంబర్ 5న రావాల్సిన సినిమా ఆగిపోవడంతో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఆవేదన అంతా ఇంతా కాదు. కానీ ఇప్పుడు ఆ టెన్షన్ మొత్తానికి తెరపడింది. బాలయ్య ఫ్యాన్స్ ఊపిరి పీల్చుకునే గుడ్ న్యూస్ వచ్చేసింది. ఫోటోగ్రాఫర్లపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా.. ప్రియురాలి వీడియో వైరల్ ఎరోస్ సంస్థతో ఉన్న ఆర్థిక వివాదాల కారణంగా సినిమా విడుదలపై సందిగ్ధత నెలకొన్న విషయం తెలిసిందే. అయితే నిన్నటి నుంచి జరుగుతున్న చర్చలు సఫలమయ్యాయి. నిర్మాతలు, ఎరోస్ సంస్థ మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీలన్నీ క్లియర్ అయ్యాయి. ఈ విషయాన్ని మద్రాస్ హైకోర్టు పరిగణలోకి తీసుకుని సినిమా విడుదలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. దీంతో సినిమాకు ఉన్న అన్ని అడ్డంకులు పూర్తిగా తొలగిపోయాయి. ఇక అసలు విషయానికి వస్తే.. సినిమా కొత్త విడుదల తేదీని లాక్ చేసినట్లు తెలుస్తోంది. డిసెంబర్ 12న 'అఖండ 2' ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకు వచ్చే ఆలోచనలో ఉన్నారు. దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఈరోజు రాత్రి కల్లా వచ్చే అవకాశం ఉంది. డిసెంబర్ 5 మిస్ అయినా, వారం తిరిగేలోపే 12న వస్తుండటంతో ఫ్యాన్స్ పండగ చేసుకుంటున్నారు. 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్ మరో ఇంట్రెస్టింగ్ అప్డేట్ ఏంటంటే.. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో భారీ ఎత్తున పెయిడ్ ప్రీమియర్స్ వేయడానికి ప్లాన్ చేస్తున్నారు. దీని కోసం రెండు రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి తీసుకుని, డిసెంబర్ 11 రాత్రి నుంచే షోలు మొదలుపెట్టే ఆలోచనలో ఉన్నారు. అంటే రిలీజ్ డేట్ కంటే ముందే బాలయ్య జాతర మొదలవ్వబోతోందన్నమాట. అయితే సడన్ గా డేట్ ఫిక్స్ అవ్వడం వల్ల ఓవర్సీస్ మార్కెట్ లో అనుకున్నంత భారీ రిలీజ్ దొరక్కపోవచ్చు. అక్కడ థియేటర్ల అడ్జస్ట్మెంట్ కష్టమవ్వచ్చు. కానీ ఒక్కసారి సినిమాకు పాజిటివ్ టాక్ వస్తే మాత్రం లెక్కలన్నీ మారిపోతాయి. మార్కెట్ లో మాత్రం బాలయ్య బోయపాటి కాంబినేషన్ కు ఉన్న క్రేజ్ వల్ల ఓపెనింగ్స్ అదిరిపోవడం ఖాయం. ఆ మాస్ హిస్టీరియా ముందు ఏదీ నిలబడదు. తమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్, బోయపాటి టేకింగ్, బాలయ్య యాక్షన్.. ఈ మూడు గనక మొదటి పార్ట్ లాగే కుదిరితే బాక్సాఫీస్ దగ్గర రాంపేజ్ మామూలుగా ఉండదు. ఇప్పుడు కావాల్సిందల్లా ఒక్కటే.. పాజిటివ్ టాక్. అది గనక వస్తే ఆకాశమే హద్దుగా వసూళ్లు ఉంటాయి. మరి సినిమాకు టాక్ ఎలా ఉంటుందో చూడాలి.

# రణవీర్ 'ధురంధర్'.. ఆ డిస్కషన్ ఏంటి?

బాలీవుడ్ స్టార్ హీరో రణవీర్ సింగ్.. రీసెంట్ గా ధురంధర్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. మాస్ యాక్షన్ డ్రామాగా రూపొందిన ఆ సినిమాకు ఆదిత్య ధర్ దర్శకత్వం వహించగా.. డిసెంబర్ 5వ తేదీన వరల్డ్ వైడ్ గా విడుదలైంది. చాలా ఏళ్ల తర్వాత బీ టౌన్ లో ఎక్కువ నిడివితో వచ్చిన మూవీగా నిలిచింది. రిలీజ్ కు ముందే సినిమాపై ఆడియన్స్ లో మంచి బజ్ క్రియేట్ అవ్వగా.. మిక్స్ డ్ రెస్పాన్స్ అందుకుంది. కొందరు సినీ ప్రియులు బాగుందని చెబుతుండగా.. మరికొందరు ఓకే యావరేజ్ అంటూ రివ్యూస్ ఇస్తున్నారు. కానీ టాక్ తో సంబంధం లేకుండా భారీ వసూళ్లు వస్తున్నాయి. మూడు రోజుల్లోనే రూ.100 కోట్లు సాధించింది ధురంధర్. ఫోటోగ్రాఫర్లపై మండిపడ్డ హార్దిక్ పాండ్యా.. ప్రియురాలి వీడియో వైరల్ అయితే ఇప్పుడు సినిమా సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. ఎందుకంటే క్రిటిక్స్ కు, సపోర్టర్స్ మధ్య మాటల యుద్ధం జరుగుతోంది. నిజానికి ధురంధర్ మూవీని కొందరు విమర్శకులు ప్రోపగాండా మూవీ అని చెప్పగా.. మరికొందరు సినీ క్రిటిక్స్ మాత్రం సినిమా బాగుందని, చిత్రాన్ని బాగా తీశారంటూ ఇప్పటికే కొనియాడారు. ఇంకొందరు.. బాలీవుడ్ లో ఓపెన్ కల్చర్ ఎక్కువైందని అభిప్రాయపడ్డారు. దీంతో నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తూ కామెంట్లు పెడుతున్నారు. విమర్శకులను ట్రోల్ చేస్తున్నారు. విమర్శకులు తమ అభిప్రాయాలను వెనక్కి తీసుకోవాలంటూ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సినిమాను బోల్డ్ ప్రెజెంటేషన్ అంటూ ఓపెన్ గా ధురంధర్ మూవీ సమర్థిస్తున్నారు. 'మోగ్లీ మూవీ.. నేనే దురదృష్టవంతుడిని'.. కలర్ ఫోటో డైరెక్టర్ ఎమోషనల్ ఇంతలో ఓ క్రిటిక్.. సినిమాపై వేరే విధంగా రివ్యూ ఇచ్చారు. దీంతో యాక్టర్ పరేష్ రావల్.. ఆమెను ప్రాముఖ్యత లేని వ్యక్తి అంటూ కామెంట్ చేశారు. దీంతో పరేష్ - క్రిటిక్ సంభాషణ వైరల్ గా మారడంతో నెట్టింట భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు పరేష్ కు మద్దతు ఇస్తుండగా.. మరికొందరు తప్పుపడుతున్నారు. పరేష్ ది తప్పుడు ప్రవర్తన అంటూ పలువురు క్రిటిక్స్ మండిపడుతున్నారు. ఆయన ఇప్పటికే నటించిన కొన్ని సినిమాలు ఎగ్జాంపుల్ గా చూపిస్తున్నారు. దీంతో ధురంధర్ చుట్టూ మాటల యుద్ధం నడుస్తోంది. మొత్తానికి సోషల్ మీడియాలో ధురంధర్ కేవలం సినిమాగా మాత్రమే కాకుండా ఒక నేషనల్ డిబేట్ గా మారిందని చెప్పాలి. సినిమా వసూళ్ళ పరంగా కాకుండా డిస్కషన్ల పరంగా వార్తల్లో నిలుస్తోంది!



printed , published and owned by DR.B.ANILKUMAR ,@ 407 THARNAKA , HYDERABAD , Telangana state.published at DAIWIK PUBLICATIONS pvt.ltd.printed at SNEHITHA PRINTERS H.NO : 2-6 , Warangal Dist.Telangana state ,EDITOR DR.B.ANILKUMAR ,RNI NO TELTEL/2021/ 81079 , cell : 7702866885 ,vijethatelugudaily@gmail.com